www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

సంపుటి 09, సంచిక: 76 | శుక్రవారం | 13-02-2026 | మహబూబ్‌నగర్

Published from: **Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar** పేజీలు: 12+8 | వెల రూ. 5.00






జంతర్‌మంతర్ వద్ద కార్మికసంఘాల బహిరంగ సభలో అమర్‌జీత్ కౌర్..

## సార్వత్రిక సమ్మెలో 30 కోట్ల మంది

## అన్ని సమ్మెలను మించి

# గ్రాండ్ సక్సెస్




హైదరాబాద్‌లో కార్మిక సంఘాల భారీ ప్రదర్శన

### ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ నిరంకుశ కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలపై వెల్లువెత్తిన నిరసనలు

● దేశంలో 600కు పైగా జిల్లాల్లో సమ్మె ● సంఘటిత, అసంఘటిత, ప్రభుత్వరంగాల కార్మికులు భాగస్వామ్యం ● పారిశ్రామిక, గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలూ మద్దతు ● అనేక రాష్ట్రాల్లో బంద్‌ను తలపించిన పరిస్థితి ● రోడ్డెక్కని బస్సులు, రవాణాపై తీవ్ర ప్రభావం ● బ్యాంకింగ్, ఎల్ఐసి, టెలికాం సేవలకు అంతరాయం ● పలుచోట్ల రైల్ రోకో, గనులు, పోర్టులపై ప్రభావం ● ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ బహిరంగసభ ● పార్లమెంట్ ప్రాంగణంలో ఎంపిల సంఘీభావం

02



తిరుచ్చిలో రైల్ రోకో..




బెంగళూరు టౌన్‌హాల్ ఎదుట కార్మిక సంఘాల నిరసన

**దేశవ్యాప్తంగా కార్మికలోకం కదం తొక్కింది. వారికి దేశానికి అన్నం పెట్టే రైతన్న భుజం కలిపాడు. కేంద్ర విధానాలతో బతుకే భారంగా అన్ని వర్గాల ప్రజలు అడుగులు వేసారు. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన నిరంకుశ లేబర్ కోడ్‌లు, విత్తన, విద్యుత్ సవరణ చట్టం రద్దుచేయాలని, మహాత్మాగాంధీ నరేగా పునరుద్ధరించాలని, రైతుల నడ్డివిరిచే అమెరికా ఒప్పందం వద్దని, ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయాలని, బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డిఐల నిర్ణయం ఉపసహరించాలనే డిమాండ్లపై నినాదాలను హోరెత్తించారు. రాష్ట్రాలలో జాతీయ సార్వత్రిక సమ్మె దిగ్విజయమైంది. ఒకవైపు సమ్మె జరుగుతున్న రోజే.. కావాలని కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లోని పారిశ్రామిక సంబంధాల కోడ్‌ను సవరిస్తూ లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టింది. తలిచిందొకటి, జరిగిందొకటి లాగా.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రాతినిధ్యం వహిస్తున్న వివిధ పార్టీలకు చెందిన విపక్ష పార్టీల ఎంపిలు నాలుగు కోడ్‌లను రద్దు చేయాల్సిందేనంటూ పట్టుబట్టారు. కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టులా వారు కార్మికులకు అండగా తమ గొంతును పార్లమెంటులో ప్రతిధ్వనించారు.**

సమ్మె వార్తలు లోపలి పేజీల్లో...



గుజరాత్‌లో..




సమ్మెకు మద్దతుగా పార్లమెంట్ ప్రాంగణంలో ఎంపిల సంఘీభావం



సిమ్లాలో ఆపిల్ రైతుల ప్రదర్శన..




నాగ్‌పూర్‌లో..




డిఫెన్స్ ఉద్యోగుల సంఘీభావం




ప.బెంగాల్‌లో హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ ఎదుట...

## రైలు మార్గాలు మంజూరు చేయండి

### కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి



ప్రజాపక్షం/హైదరాబాద్

మూసీ పునరుజ్జీవం, రైలు మార్గాల మంజూరు, విమానాశ్రయాల పనులు వేగవంతమే చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుసగా భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు, భూబదలాయింపులు, నిధుల మంజూరును కోరుతూనేరాష్ట్ర ప్రభుత్వపరంగా ఇవ్వనున్న మద్దతు, భూ కేటాయింపులను కేంద్ర మంత్రులకు సిఎం వారికి వివరించారు. కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాలలో కాంగ్రెస్ ఎంపిలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీ కృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ కె.ఎస్.శ్రీనివాసరాజు, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

**మూసీ కోసం 100 ఎకరాలు బదలాయించండి**

ఈసీ, మూసీ నదుల సంగమ స్థలంలో ప్రపంచ స్థాయి విద్యా సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ కేంద్రంగా నిర్మించనున్నామని, ఫిబ్రవరి నెలాఖరులో చేసే గాంధీ సరోవర్ ప్రాజెక్టు

తరువాయి 2లో

## ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త ఆరోగ్య పథకం

ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగులకు 15 రోజుల్లో నూతన ఆరోగ్య పథకాన్ని ప్రారంభించాలని ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశం నిర్ణయించింది. సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధ్యక్షతన ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ గురువారం సమావేశం జరిగింది. ఇందులో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సి.వీ ఆనంద్, మహేశ్ దత్ ఎక్కా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు లతోపాటు పలు ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ కె.రామకృష్ణరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతిపాదించిన నూతన హెల్త్ స్కీమ్ ఒక ముందడుగు అని అన్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన హెల్త్ స్కీమ్ కు ఉద్యోగుల తరపున మూల వేతనం నుంచి 1.5 శాతాన్ని, ప్రభుత్వం తరపున 1.5 శాతం కేటాయించాలన్న ప్రతిపాదనను సమావేశంలో ఆమోదించారని తద్వారా ప్రతి ఏటా రూ. 528 కోట్లు జమ అవుతాయని తెలిపారు.

## ఫలితాలు నేడే

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం జరిగిన 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమల్లో ఉండనుంది. ఫలితాలపై రాజకీయ పార్టీలు ప్రజలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.




దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా హైదరాబాద్‌లో జరిగిన ప్రదర్శనలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి. నర్సింహ, ఇతర వామపక్ష నేతలు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో జరిగిన కార్మికుల ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



03



## కిమ్ కూతురికే రాజకీయ వారసత్వం

**సియోల్ :** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తన కుమార్తె కిమ్ జుఏను తదుపరి రాజకీయ వారసురాలిగా ఎంపిక చేశారని దక్షిణకొరియా గూఢచారివర్గాలు గురువారం ఆ దేశ చట్టసభ సభ్యులకు తెలియజేశాయి. ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే పార్టీ కాంగ్రెస్ ఈనెలాఖరులోనే నిర్వహించనున్నారు. ఈ పార్టీ కాంగ్రెస్‌లో ఆమె ఎలాంటి పాత్ర నిర్వహిస్తారు? కార్యాచరణ ప్రకటనలు ఏమిటి? అనే విషయాలపై కూడా గట్టి నిఘా వేసినట్లు దక్షిణ కొరియా జాతీయ ఇంటెలిజెన్స్ సర్వీస్ చట్టసభ సభ్యులకు తెలియజేసింది. చాలాసార్లు కిమ్ వెంట అనేక కార్యక్రమాల్లో ఆయన కుమార్తె ఇప్పటికే బహిరంగంగా కనిపించారు.

ఇటీవలి నెలల్లో ఆ ఫొటోలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా వైరల్ అయ్యాయి కూడా. ఐతే ఆమె పూర్తి వివరాలు, సమాచారం ప్రపంచానికి తెలిసింది చాలా తక్కువే. ఇటీవల బీజింగ్ పర్యటన సందర్భంగా ఆమె తండ్రివెంట వెళ్ళిన ఫొటోలు పలుచోట్ల కనిపించాయి. గతంలో ఆమె కొరియన్ పీపుల్స్ ఆర్మీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో కూడా పాల్గొన్నారు. తండ్రివెంట ఉంటూ ఆమె దేశ కార్యకలాపాలలో శిక్షణ పొందుతున్నారు.

# అర్జెంటీనాలో సమ్మె–పనిహక్కులపై ఉక్కుపాదం

### పార్లమెంటు ఎదుట వేలాదిమంది నిరసన ప్రదర్శన

### కార్మికులు – భద్రతాసిబ్బంది మధ్య ఘర్షణ, అరెస్టులు



**బ్యూనోస్‌ఐర్స్ :** అర్జెంటీనాలో కార్మికులు వేలాదిమంది దేశ రాజధాని బ్యూనోస్ ఐర్స్‌లో నిరసన ప్రదర్శన చేశారు. కార్మికహక్కులను కాపాడుకోవడంకోసమే తాము వీధుల్లోకి వచ్చినట్లు జనరల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ లేబర్, కార్మిక సంఘాల కూటమి ఒక ప్రకటనలో తెలియజేసింది. సమ్మె చేసే హక్కును కాలరాసి, ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసే కార్మిక సంస్కరణల బిల్లును వ్యతిరేకిస్తూ వివిధ కార్మిక సంఘాలు, ప్రజలు వేలాదిమంది నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు కార్మిక సంఘాలను నియంత్రించి వారికి ఇచ్చే వేతనాలను తమకు అనుకూలంగా సవరించుకోవడానికి వీలు కలుగుతుంది. కార్మికులు ఈ బిల్లును వ్యతిరేకించడంతో ఘర్షణలు చెలరేగాయి. అనేకమందిని పోలీసులు అరెస్టు చేశారు. కార్మికులు పార్లమెంటు కాంగ్రెస్ భవనం ఎదుట ప్రదర్శన చేస్తున్నాగానీ పాలకులు లెక్కచేయకుండా కార్మిక సంస్కరణ బిల్లుపై చర్చను ముందుకు తీసుకువెళ్ళారు. కార్మికులు పార్లమెంటు భవనం వద్దకు చేరుకోగానే పోలీసులు వారిని చెల్లాచెదురు చేసేందుకు శక్తిమంతమైన నీటిగొట్టాలను ప్రయోగించారు. వారిపై టియర్‌గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించారు. దీంతో కార్మికులు పోలీసులను ప్రతిఘటించారు. తమ హక్కులను కాలరాసేందుకు, కార్మిక సంఘాలను బలహీనపరచేందుకే ఈ సంస్కరణల బిల్లు తీసుకువచ్చారని కార్మికులు నినాదాలు చేశారు. కార్మిక సంఘాలకు ఉన్న హక్కులను హరించి, కార్మికులను సులభంగా పని నుండి తొలగించడం, రక్షణలేకుండా నియామకాలు చేసుకోవడానికి వీలుగా లేబర్ మార్కెట్‌ను పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఈ కార్మిక సంస్కరణల బిల్లును పార్లమెంటులో అధ్యక్షురాలు జేవియర్ మిలే ప్రవేశపెట్టారు. స్వేచ్ఛామార్కెట్ వ్యవస్థను అమలు చేయాలంటే ఈ సంస్కరణలు అనివార్యంగా చేపట్టాల్సిందేనని మిలే పార్లమెంటు సెనేట్‌లో చర్చ సందర్భంగా వాదించారు. వామపక్షాలు, సోషలిస్టులకు చెందిన కార్మిక సంఘాలు ఈ నిరసన ప్రదర్శనలో కీలకపాత్ర వహిస్తున్నాయి. 2023 ఎన్నికల్లో అధ్యక్షురాలుగా గెలిచిన జేవియర్ మిలే పాలనలో ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థ పురోగతి మందగించింది.

# యావత్ ప్రపంచం దృష్టి బంగ్లాదేశ్‌పైనే

### ముగిసిన పోలింగ్ – నేడు ఫలితాలు

**ఢాకా:** బంగ్లాదేశ్‌ను మలుపుతిప్పే 13వ సార్వత్రిక ఎన్నికలలో గురువారం ప్రజలు జోరుగా పోలింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. దేశంలో అక్కడక్కడ హింసాత్మక ఘటనలు, అక్రమాలు జరిగాయని రాజకీయపార్టీలు ఆరోపించాయి. ఉదయం 7.30గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4.30 గంటలకు ముగిసింది. పోలి ంగ్ ముగిసిన తర్వాత లెక్కింపు ప్రక్రియ మొదలైంది. ఈ కార్యక్రమాన్ని మీడియా లైవ్ టెలికాస్ట్ చేస్తోంది. యూరప్ సహా 45 దేశాల ప్రతినిధులు ఈ ఎన్నికల్లో అంతర్జాతీయ పోలింగ్ పరిశీలకులుగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 9,00,000 మంది భద్రతా సిబ్బందిని విధుల్లో ఉంచారు. భద్రత పర్యవేక్షణ నిమిత్తం దళాలు మొదటిసారి బోడీ కెమెరాలను, డ్రోన్లను ఉపయోగించారు. కాగా ఖుల్నా, మానిక్‌గంజ్, కిషోర్‌గంజ్, బ్రాహ్మణ్‌బారియా ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణల్లో నలుగురు మరణించారు. 18 నెలలుగా ప్రధానమంత్రి లేకుండా తాత్కాలిక ప్రభుత్వ పాలనలో ఉన్న బంగ్లాదేశ్‌లో కౌటింగ్ సక్రమంగా జరిగితే మరో ఇరవైనాలుగు గంటల్లో కొత్త నాయకత్వం ఎవరిదో వెల్లడవుతుంది. కొత్త ప్రభుత్వం కోసం దేశంలో ఆర్థిక–సాంఘిక సవాళ్ళు, సమస్యలు కాచుకుని ఉన్నాయి. అవామీ లీగ్ పార్టీ ఉనికీ, ఊసులేని ఈ ఎన్నికల్లో, ఇటీవలి కాలంవరకూ నిషేధానికి గురైన జమాత్–ఏ–ఇస్లామీ పార్టీ ఇప్పుడు 11 పార్టీల కూటమికి నాయకత్వం వహిస్తూ, బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీకి పెద్ద సవాలుగా, ప్రధాన ప్రత్యర్థిగా నిలిచింది. యువకులే కేంద్రంగా కొత్తగా ఆవిర్భవించిన నేషనల్ సిటిజన్ పార్టీ కూడా తృతీయశక్తిగా ముందుకు వచ్చింది. మొత్తం 51 పార్టీల అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేశారు. దేశంలో 44 శాతం ఓటర్లు అందరూ 37 ఏళ్ళు లోపు వయసుగలవారే. బిఎన్‌పి నేత తారిఖ్ రెహ్మాన్ ఢాకాలోని గుల్షన్ మోడల్ స్కూలు సెంటర్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. జమాత్–ఏ–ఇస్లామ్ నాయకుడు షఫికుర్ రహమాన్ మోనిపూర్ ఉచ్చావిద్యాలయ్‌లో ఓటు వేశారు.

మధ్యాహ్నంనాటికి 40.9 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల సంఘం కార్యదర్శి అక్తర్ అహ్మద్ చెప్పారు. రాజ్యాంగంలో మార్పులకు ఉద్దేశించిన "జులై ఛార్టర్"పై ప్రజాభిప్రాయ సేకరణ కూడా నిర్వహించారు. పార్లమెంటు "జతియా సంసద్"లో ఉన్న 350 స్థానాలకుగాను నిర్ణీత ప్రకారం 300 నియోజకవర్గాలలో పోలింగ్ జరగాల్సి ఉండగా, షెర్పూర్–3 మినహా 299 నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది.. 12.77 కోట్ల మంది అర్హులైన ఓటర్ల కోసం ఓటర్లకోసం ఎన్నికల సంఘం 42,779 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఢాకా–19 నియోజకవర్గంలోని మహిళా పోలింగ్ కేంద్రంలో అధికారి అనుద్దేశపూర్వకంగా తప్పుచేయడంతో ఆయనను విధులనుండి తప్పించారు. ఒక ఓటరు గురించి వెరిఫికేషన్ చేస్తూ మరో ఓటరు వచ్చి ఓటు వేసి వెళ్ళినట్టుగా ఆయన గుర్తుపెట్టారు. దీంతో ఆ తర్వాత వచ్చిన మహిళ ఓటుహక్కు ఉపయోగించుకోలేకపోయారు. ఈ తప్పు గ్రహించిన ఉన్నతాధికారులు పోలింగ్ అధికారని విధుల నుండి తొలగించారు.

**బంగ్లాదేశ్‌కు సరికొత్త పుట్టినరోజు : యూనుస్**

చరిత్రాత్మకమైన ఈ పోలింగ్ దినం బంగ్లాదేశ్‌కు ఒక సరికొత్త పుట్టినరోజు అని తాత్కాలిక ప్రభుత్వ అధినేత, ప్రధాన సలహాదారు మహ్మద్ యూనుస్ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలు ఎప్పుడూ జరిగే ఒక రాజకీయ ప్రక్రియ మాత్రమే కాదని, బంగ్లాదేశ్ ప్రజలందరూ ఉమ్మడిగా తమ భవిష్యత్తును, విధిరాతను నిర్దేశించుకోవడానికి ఉద్దేశించిన పోలింగ్ ప్రక్రియ అన్నారు. జులై ఛార్టర్‌పై వేసే ఓటు కేవలం ఒక ముద్ర మాత్రమే కాదని, దేశ భవితను ఆ ముద్ర నిర్దేశిస్తుందని అన్నారు. కాబోయే ప్రధానమంత్రిగా దేశంలో బాగా ప్రచారం పొంది; EHNన బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీ (బిఎన్‌పి) ఛైర్మన్ తారిఖ్ రెహ్మాన్ మాట్లాడుతూ, ఓటింగ్ తర్వాత విజయం తమనే వరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్నికలు నీతిగా,నిజాయతీగా జరిగితే తామే సంపూర్ణ విజయం సాధిస్తామని జమాత్–ఏ–ఇస్లామ్ అమీర్ షఫికుర్ రహమాన్ అన్నారు. ఇస్లామీ ఆందోళన్ బంగ్లాదేశ్ (ఐఎబి) పార్టీ నాయకుడు ఫైజుల్ కరీమ్ మాట్లాడుతూ, న్యాయంగా, నిజాయతీగా ఎన్నికలు జరిగితే దేశంలో ప్రజలు ఇస్లామ్, షరియాహ్‌కు మద్దతు ఇస్తారన్నారు.



## బిఎన్‌పి ఆధిక్యత

### రెండుచోట్ల తారిఖ్ రెహ్మాన్ గెలుపు



**ఢాకా:** బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల తొలి ఫలితాల్లో బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీ (బిఎన్‌పి) ఆధిక్యంలో ఉంది. ముందుగా ఊహించిన విధంగానే జమాత్–ఏ–ఇస్లామ్ పార్టీ కూటమి ప్రతిపక్షంఒలో ఉండే అవకాశం ఉందని ఆ దేశ పత్రికలు అప్పుడే ఊహాగానాలు చేస్తున్నాయి. గురువారం రాత్రి 11 గంటలవరకూ వెలువడిన సమాచారం ప్రకారం బిఎన్‌పి ఛైర్మన్ తారిఖ్ రెహ్మాన్ పోటీ చేసిన రెండు నియోజకవర్గాలలో విజయం సాధించారు. ఐతే ఈ ఫలితాలను ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఢాకా–17, బోగ్రా నియోజకవర్గాల నుండి ఆయన పోటీ చేశారు. మొత్తం 299 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. ఒక నియోజకవర్గంలో ఎన్నిక అభ్యర్థి (జమాత్–ఏ–ఇస్లామ్)మరణం కారణంగా వాయిదా పడింది. 11 నియోజకవర్గాలలో లెక్కింపు పూర్తికాగా, 10 స్థానాలను బిఎన్‌పి గెలుచుకున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మరో 20 నియోజకవర్గాలలో కౌంటింగ్‌లో ముందుకు దూసుకుపోతోంది. ఇక జమాత్–ఏ–ఇస్లామ్ పార్టీ నాయకత్వంలోని 11 పార్టీల కూటమి ఒక స్థానం గెలుచుకుంది. ఇస్లాం ఆందోళన్ బంగ్లాదేశ్, ఇతరులకు కూడా ఒక్కసీటు కూడా దక్కలేదు. ఇంకా 288 స్థానాల్లో ఫలితాలను అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. 42, 659 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగ్గా, మధ్యాహ్నం రెండు గంటల నాటికి 36,031 నియోజకవర్గాలలో 47.91 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇంకా 6,620 కేంద్రాల నుండి డేటా అందవలసి ఉన్నందువల్ల ఎంత శాతం పోలింగ్ జరిగిందనే వివరాలు పూర్తిగా తెలియరాలేదు.

# సార్వత్రిక సమ్మె సక్సెస్



తమిళనాడులో




త్రిపురలో

**న్యూఢిల్లీ :** భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం, ఎంజిన రేగా రద్దు, తదితర కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన జాతీయ సార్వత్రిక సమ్మెకు అపూర్వ స్పందన లభించింది. ఈ సమ్మెలో మునుపెన్నడూ లేని విధంగా 30 కోట్ల మందికి పైగా వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నట్లు అంచనా. దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, తదితర అన్ని రంగాలతో పాటు పారిశ్రామిక ప్రాంతాలు, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మునుపటి సమ్మెలను తలదన్నేలా పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వాములయ్యారు. కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర రంగాల ఫెడరేషన్లు, అసోసియేషన్‌ల సంయుక్త వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక కలిసి దేశంలోని 600 కంటే ఎక్కువ జిల్లాల్లో సమ్మె జరిగింది. పెద్ద ఎత్తున జనసమీకరణతో అత్యంత విజయవంతమైంది. ఈ మేరకు కేంద్ర కార్మిక సంఘాలు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి.

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో అమర్జీత్ కౌర్ (ఎఐటియుసి), అశోక్ సింగ్ ఐఎన్‌టియుసి, హర్భజన్ సింగ్ సంధు (హెచ్‌ఎంసి), సుదీప్ దత్తా (సిఐటియు),ఆర్.కె. శర్మ (ఎఐయుటియుసి), జి. దేవ రాజన్(టియుసిసి) లతాబెన్ (సేవా), రాజీవ్ దిమ్రీ(ఎఐసిసిటియు), శతృజీత్ సింగ్ (యుటియుసి), సంతోష్ కుమార్ (ఎంఇసి)తదితర సెంట్రల్ కేంద్ర ట్రేడ్ యూనియన్ నాయకులు, కిసాన్ నాయకులు ప్రసంగించారు. పార్లమెంటు వెలుపల వామపక్ష, విపక్ష ఎంపిలు సమ్మెకు సంఘీభావంగా ప్రదర్శన జరిపారు.

అనేక చోట్ల 'సేవ్ ఎడ్యుకేషన్', 'ఉపాధి హామీ ఇవ్వండి', 'ఖాళీ పోస్టులను భర్తీ చేయండి' తదితర నినాదాలు చేస్తూ విద్యార్థులు, యువత సమ్మెలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాస్తా రోకో, రైల్ రోకో కార్యక్రమాలలో ఐసిడిఎస్, ఆశా, మధ్యాహ్న భోజనం, బీడీ రంగం, గృహ కార్మికులతో పాటు నిర్మాణ రంగం, హాకర్లు, విక్రేతలు, లోడింగ్ అన్‌లోడింగ్ హమాలీలు, ఇంటి పనివారల్లు, మత్స్యకారులు వంటి ఇతర అసంఘటిత రంగాల మహిళలు ముందు వరుసలో నిలిచారు. అనేక రాష్ట్రాల్లో పలు చోట్ల ఈ–రిక్షా డ్రైవర్లు, ఆటో , టాక్సీ యూనియన్లు పాల్గొన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, వ్యవసాయ కార్మికులు భారీగా గుమిగూడారు.

**అన్ని రాష్ట్రాలలో సక్సెస్**

దేశవ్యాప్తంగా సమ్మె సక్సెస్ అయింది. పుదుచ్చేరి, అస్సాం, ఒడిశా, జార్ఖండ్, తమిళనాడు, పంజాబ్, కేరళ, పశ్చిమ బెంగాల్, గోవా మొదలైన దేశంలోని అనేక రాష్ట్రాల్లో బంద్ పరిస్థితిని తలపించింది. రాజస్థాన్, హర్యానా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మేఘాలయ, మణిపూర్, త్రిపుర వంటి రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలలో పాక్షిక బంద్ జరిగినట్లు కార్మిక సంఘాలు తెలియజేశాయి. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, గుజరాత్‌లోని పారిశ్రామివాడల్లో సమ్మె జరిగింది. అనేక రాష్ట్రాలలో బస్సులు రోడ్డెక్కలేదు. కేరళ, తమిళనాడులో రాష్ట్ర రవాణ సంస్థ కార్మికులు ముందే సమ్మెకు మద్దతుగా విధులకు దూరంగా ఉన్నారు. కర్నాటకలో అన్ని కార్మిక సంఘాలు బెంగళూరు టౌన్ హాల్ వద్ద నిరసన తెలియజేస్తుండగా, పోలీసులు ఈడ్చుకెళ్ళారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఆపిల్ పండ్ల రైతులు సమ్మె చేశారు. తమిళనాడులో పలు చోట్ల రైళ్ళను అడ్డుకున్నారు. జార్ఖండ్‌లోని అనేక ప్రాంతాలలో సమ్మె సక్సెస్ అయింది. ఒడిస్సాలో అన్ని సంఘాలు 12 గంటల బంద్ నిర్వహించాయి. తెలంగాణలో ఆటో కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటోలను నడపుకుంటా సంపూర్ణంగా సమ్మెలో పాల్గొన్నారు. అలాగే కార్మిక సంఘాలు హైదరాబాద్‌లో భారీ ప్రదర్శనను నిర్వహించాయి. తమిళనాడులో అనేక పోర్టుల్లో పనులు నిలిచిపోయాయి.

**గనులు, పారిశ్రామిక వాడల్లో**

గనులు,తయారీ, సర్వీసు రంగంలో సమ్మె భారీ ప్రభావం చూపింది. బొగ్గు, ఎన్‌ఎండిసి, ఐరన్, రాగి, బాక్సైట్, అల్యూమినియం, బంగారు గనులు వంటి ఇతర బొగ్గు ఏతర ఖనిజాల కార్మికులు, వారి యూనియన్లు, స్టీల్, బ్యాంకులు, ఎల్‌ఐసి, జిఐసి,పెట్రోలియం, విద్యుత్, పోస్టల్, గ్రామీణ డాక్ సేవకులు, టెలికాం, అణుశక్తి, సిమెంట్, పోర్ట్ అండ్ డాక్, టీ తోటలు, జూట్ మిల్లులు, ప్రజా రవాణా, ప్రైవేట్ రంగంలోని వివిధ రకాల రవాణా, వివిధ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు.

పోస్టల్, ఆదాయపు పన్ను, ఆడిట్ వంటి ప్రధాన విభాగాల్లోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. దేశంలోని చాలా పారిశ్రామిక ప్రాంతాలలోని కార్మికులు,ఉద్యోగులు, అనేక ఎంఎన్‌సిలతో సహా, పెద్ద ఎత్తున సమ్మెలో చేరి ప్రదర్శనలు నిర్వహించారు. రక్షణ రంగ ఉద్యోగులు సమ్మెకు మద్దతుగా ఒక గంట పనిని నిలిపివేసి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. రైల్వే యూనియన్లు సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించాయి. సామాన్య ప్రజలు ఈ చర్యలకు మద్దతు ఇచ్చారు. సమ్మె, బంద్ పిలుపుకు స్పందనగా అనేక చోట్ల మార్కెట్లు మూతపడ్డాయి.

# మంజూరు చేయండి (మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సిఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. కేంద్ర మంత్రితో సౌత్ బ్లాక్‌లోని ఆయ న కార్యాలయంలో సిఎం భేటీ అయ్యారు. సుస్థిర పట్టణాభివృద్ధి లక్ష్యాలతో పర్యావరణ హితంగా, స్వచ్ఛమైన నీటితో నది ప్రవహించేలా మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపడుతున్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 100 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. ఈసీ, మూసీ నదుల సంగమ స్థలంలో 1948 లో జాతిపిత మహాత్మా గాంధీ చితాభస్మాన్ని నిమజ్జనం చేసిన బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు సిఎం తెలియజేశారు.

**కేంద్ర నిధులతో కృష్ణా–వికారాబాద్ రైలు మార్గం నిర్మించండి : రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

కృష్ణా–వికారాబాద్ రైలు మార్గాన్ని పూర్తిగా కేంద్ర నిధులతో చేపట్టాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ వ్యయాన్ని మొత్తాన్ని తామే భరిస్తామని ఇప్పటికే తెలియజేసిన విషయాన్ని కేంద్ర మంత్రికి సిఎం గుర్తు చేశారు. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో సిఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ మార్గంలోని లైమ్ స్టోన్ నిక్షేపాలను గుర్తించామని, సిమెంట్, జౌళి పరిశ్రమల కేంద్రంగా దానిని అభివృద్ధి చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు సిఎం కేంద్ర మంత్రికి తెలియజేశా రు. కొడంగల్, టేడంగల్, దౌల్తాబాద్లను పారిశ్రామిక జోన్లు గా అభివృద్ధి చేస్తున్నట్లు సిఎం వివరించారు.

**హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టులకు 500 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తాం**

హైదరాబాద్–చెన్నై(778కి.మీ.), హైదరాబాద్–బెంగళూర్ (586 కి.మీ.), హైదరాబాద్–పుణే (556 కి.మీ.) హైస్పీడ్ రైలు కారిడార్లకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపంలో 500 ఎకరాల స్థలం కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు తెలియజేశారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న శంషాబాద్ నుంచే హైస్పీడ్ రైలు మార్గాలని ప్రారంభించాలని సిఎం సూచించారు. హైదరాబాద్‌చెన్నై హైస్పీడ్ కారిడార్ అమరావతి మీదుగా వెళుతుందని, అక్కడి నుంచి బందరు పోర్టుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. దాంతో డ్రైపోర్ట్ నుంచి బందరు పోర్టుకు సరకు రవాణా వేగవంతం అవుతుందని వివరించారు. హైదరాబాద్‌బెంగళూరు, హైదరాబాద్ పుణే హైస్పీడ్ కారిడార్లు శంషాబాద్ నుంచే మొదలు పెడితే అది ట్రై జంక్షన్ అవుతుందని సిఎం రైల్వే మంత్రికి వివరించారు. ఈ మూడు కారిడార్లకు భూ సేకరణ వెంటనే చేపట్టి పనులు ప్రారంభించాలని రైల్వే శాఖ మంత్రికి సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలత వ్యక్తం చేశారు. పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.





**అంతర్జాతీయ ప్రమాణాలతో మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించాలి : పౌరవిమానయాన శాఖమంత్రి రామ్మోహన్ నాయుడుకు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌కు సమీపంలో నిర్మించనున్న మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని పౌర విమానయాన శాఖమంత్రి కె. రామ్మోహన్ నాయుడు కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో సిఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మామూనూరు ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. మామూనూరు ఎయిర్‌పోర్ట్‌లో కార్గో సేవలతో పాటు మెయింటెనెన్స్, ఓవర్ హాల్ రిపేర్ (ఎంఓఆర్) సదుపాయాలు ఉండేలా చూడాలని సిఎం విజ్ఞప్తి చేశారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ ఉమ్మడి వరంగల్‌తో పాటు ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు కేంద్రంగా ఉంటుందని సిఎం వివరించారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి అనుమతులు వెంటనే మంజూరు చేయాలని సిఎం విజ్ఞప్తి చేశారు. ఆ విమానాశ్రయ ఏర్పాటుకు అదనంగా అవసరమైన 249.82ఎకరాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సిఎం వెల్లడించారు. మామూనూరు ఎయిర్‌పోర్ట్ పనుల ప్రారంభానికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను అక్కడకు పంపిస్తానని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సిఎం రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చారు.

**బిఎం బకాయిలు విడుదల చేయండి – కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని కోరిన సిఎం రేవంత్ రెడ్డి :** భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సిఐ) 2014–15 వానాకాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి బకాయి పడిన రూ.1,468. 94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోరారు. నాడు అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని గుర్తు చేశారు. వానాకాలం పంటకు (2025–26 సీజన్‌కు) సంబంధించి తాము అదనంగా సేకరించిన 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎఫ్‌సిఐ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని న్యూఢిల్లీని ఆయన నివాసంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కలిశారు. వానాకాలం పంటకు సంబంధించి 53.73 లక్షల మెట్రిక్ టన్నులకు (ఎల్‌ఎంటి) అనుమతించారని కానీ భారీగా పంట ఉత్పత్తి కావడంతో అదనంగా 18 ఎల్‌ఎంటిలు తాము సేకరించినందున ఆ మొత్తాన్ని 10 శాతం నూకతో ఎఫ్‌సిఐ సేకరించాలన్నారు. 2024–25 యాసంగి పంటకు సంబంధించి 5 శాతం నూకతో అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్ రైస్ మిల్లింగ్‌కు అనుమతించాలన్నారు. 2024–25 వానాకాలం పంటకు సంబంధించి కస్టమ్స్ మిల్లింగ్ రైస్‌కు ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ వరకు గడువు నిర్దేశించారని, దీనిని మరో రెండు నెలలు పాటు పొడిగించాలన్నారు. నాడు సేకరణ నిమిత్తం తాము తీసుకున్న రుణానికి వడ్డీ రూ.2 వేల కోట్లకుపైగా పెరిగిందని, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021, మే నుంచి 2022, మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సిఎంతో పాటు ఎంపిలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించాలి : హైకోర్టు

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో రోడ్లపై ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఫుట్‌పాత్‌లు ప్రజలకు ప్రాథమిక మౌలిక సదుపాయమని, ఫుట్‌పాత్‌లు లేక ప్రజలు రోడ్లపై నడవలేకపోతున్నారని, రోడ్లపై నడవాల్సివస్తోందని, దీంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. పన్నులు చెల్లించే ప్రజలకు ఫుట్‌పాత్‌ల వినియోగం లేని దుస్థితి ఉందని వ్యాఖ్యానించింది. కోర్టు ఆదేశాలు లేదా మీడియా కథనాల సమయంలో మాత్రమే అధికారు లు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి, తర్వాత నిర్లక్ష్యం వహిస్తున్నారని అభిప్రాయపడింది. బాగ్‌లింగంపల్లి ప్రాంతంలో అక్రమ నిర్మాణాల తొలగింపుపై జీహెచ్ఎంసీ జారీచేసిన నోటీసులను సవాలుచేస్తూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ శ్రవణ్ కుమార్ విచారించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాది స్తూ, పిటిషనర్ చట్ట ప్రకారం స్థలాన్ని కొని అధికారిక అనుమతులతో వ్యాపారం చేస్తున్నారని చెప్పారు.జీహెచ్‌ఎంసీ తరఫు న్యాయవాది ఆక్రమణలు గుర్తించిన తర్వాతే నోటీసులు జారీ చేశామన్నారు. ఫుట్‌పాత్ ఆక్రమించుకున్నారని చెప్పారు. హైకోర్టు, అధికారుల ఉదాసీనతపై కమిషనర్ విచారణ జరపాలనిఆదేశించింది.



భువనేశ్వర్‌లో...



బీహార్‌లో...



చెన్నైలో...



న్యూఢిల్లీలో...



హర్యానాలో...



కేరళలో...

# రవాణా బంద్

## సార్వత్రిక సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులు

**న్యూఢిల్లీ :** బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక దేశ వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు గురువారం దేశవ్యాప్త సమ్మె చేపట్టాయి. సమ్మె నేపథ్యంలో వివిధ రాష్ట్రాల్లో సాధారణ జనజీవనం స్తంభించిపోయింది. రవాణా, బ్యాంకింగ్‌తో పాటు పలు రకాల సేవలపై తీవ్ర ప్రభావం పడింది. ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్, సిఐటియు, ఎఐయుటియుసి, ఎస్ఇడబ్ల్యుఎ, ఎఐసిసిటియు, ఎల్‌పిఎఫ్, యుటియు సి కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త వేదిక ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. సమ్మెకు వామపక్ష పార్టీలు, ప్రజా సం ఘాల సహా దేశంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ కూడా మద్దతు తెలిపింది. విద్యుత్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రవాణా, ఆరోగ్యం, విద్య, గ్యాస్, నీటి సరఫరా, మైనింగ్, గ్యాస్ పైప్‌లైన్ వంటి రంగాలకు చెందిన కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి.

### ఒడిశాలో రోడ్ల దిగ్బంధనం

ఒడిశాలో నిరసనకారులు రోడ్లను దిగ్బంధించారు, రవాణా సేవలు నిలిచిపోయాయి. భువనేశ్వర్, కటక్, రూర్కెలా వంటి ప్రదేశాలలో రవాణా సేవలు స్తంభించిపోయాయి. దేశవ్యాప్తంగా సమ్మె ఒడిశాలో సాధారణ జీవితాలపై తీవ్రంగా ప్రభావితం చేసింది. రాజధాని నగరంలో, స్టేషన్ స్క్వేర్ సమీపంలో నిరసనకారులు దిగ్బంధనం చేశారు, ప్రయాణికులు రైల్వే స్టేషన్‌లో చిక్కుకున్నారు. సమ్మె కారణంగా అయా బ స్సు, ఆటోరిక్షా సేవలు నిలిచిపోయాయి. రాష్ట్ర రాజధానిలో ప్రధాన వాణిజ్య సంస్థలు కూడా మూసివేయబడ్డాయి. జయదేవ్ విహార్ వద్ద జాతీయ రహదారి16పై కూడా ప్రదర్శనలు జరిగాయి, దీని వల్ల ట్రాఫిక్ స్తంభించింది.

### జార్ఖండ్‌లో బ్యాంకింగ్, బీమా, బొగ్గు రంగాలపై ప్రభావం

జార్ఖండ్‌లోని వివిధ కార్మిక సంఘాల సభ్యులు వివిధ బొగ్గు కంపెనీలు, పిఎస్‌యుల ద్వారాల వద్ద ప్రదర్శనలు నిర్వహించారు. సమ్మె రాష్ట్రంలోని బ్యాంకింగ్, బీమా, బొగ్గు రం గాలను ప్రభావితం చేసింది. వామపక్షాలు, కాంగ్రెస్ సమ్మెకు తమ మద్దతు ప్రకటించాయి.

### కేరళలో స్తంభించిన జనజీవనం, రవాణా సేవలు బంద్

కేరళలో సమ్మె కారణంగా సాధారణ జీవితం స్తంభించిపోయింది. కెఎస్‌ఆర్‌టిసి, ప్రైవేట్ బస్సులు రోడ్లపైకి రాకపోకలు సాగించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆటోరిక్షా యూనియన్లు కూడా సమ్మె సమయంలో తాము వాహనాలు నడపబోమని ప్రకటించాయి. 'రాత్రి డ్యూటీ తర్వాత కంజిరామట్టం ఇంటికి తిరిగి రావడానికి ఉదయం 6 గంటల నుండి ఆర్‌టిసి బస్సు కోసం వేచి ఉన్నాను. కానీ బస్సులు ఏవీ రావడం లేదు. గమ్యస్థానానికి చేరుకోవడానికి స్థానిక రైలు పట్టుకోవడానికి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ముందు మరి కొన్ని గంటలు వేచి ఉంటాను' అని ఒక ప్రయాణీకుడు పిటిఐ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మె కారణంగా అధికారి అనధికారికంగా గైర్హాజరు అయితే 'డైనాన్' గా పరిగణించాలని ఉత్తర్వు జారీ చేసింది.

### ఛత్తీస్‌గఢ్‌లో మూతపడ్డ బ్యాంకులు

ఛత్తీస్‌గఢ్‌లో ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడంతో అనేక జాతీయ బ్యాంకులు మూతపడ్డాయి. బీమా కంపెనీలు, పోస్టాఫీసుల సిబ్బంది, కార్మికులు, రైతులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. ఇది వారి వారి రంగాల కార్యకలాపాలను ప్రభావితం చేసింది. ఖనిజ సంపన్న రాష్ట్రంలో మైనింగ్ కార్యకలాపాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

### ముంబైలో సమ్మె

**మహారాష్ట్రలో.. :** దేశఆర్థిక రాజధాని ముంబైలోని లేబర్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట ఎఐటియుసి, సిఐటియు, ఐఎన్‌టియుసి, ఆర్‌డబ్ల్యుపిఐల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నాగ్‌పూర్ బస్ డిపోలో ఉదయం నాలుగు గంటల సమయంలోనే ఆర్‌టిసి కార్మికులు ప్రదర్శన నిర్వహించి సమ్మెకు మద్దతుగా నిలిచారు. పలు చోట్ల ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.

**గోవాలో :** గోవా రాజధాని పంజిమ్‌లో సమ్మె సందర్భంగా భారీ ప్రదర్శన జరిగింది. ఇందులో ఎఐటియుసి, బ్యాంక్ ఎంప్లాయిస్, ఆశా వర్కర్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### తమిళనాడులో నిలిచిన ఓడలు

తమిళనాడులో ఓడరేవు కార్యకలాపాల్లో సాధారణ పరిస్థితులపై సమ్మె తీవ్ర ప్రభావం చూపింది. కార్మికులు నిరసనలు చేపట్టారు. తూత్తుకుడి, చెన్నైలలోని ఓడరేవు కార్యకలాపాలు ఆందోళన తీవ్రతను ఎదుర్కొన్నాయి. పారిశ్రామిక కేంద్రమైన శ్రీపెరంబుదూర్‌లో తయారీ యూనిట్ల కార్మికులు సమ్మెకు సంఘీభావంగా గేట్ మీటింగ్‌లు, ప్రదర్శనలు నిర్వహించారు. కొన్ని ప్రధాన ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ సౌకర్యాలలో ఉత్పత్తి అతి తక్కువ మందదితో కొనసాగినప్పటికీ, శ్రీపెరంబుదూర్–ఒరగడమ్ పారిశ్రామిక బెల్ట్‌లో రవాణా వాహనాల కొరత కారణంగా వస్తువుల తరలింపు ఆలస్యమైంది.

**పంజాబ్‌లో :** పంజాబ్ అధికార పార్టీ ఆప్ దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు మద్దతు ప్రకటించింది. పంజాబ్, దేశవ్యాప్తంగా తమ కార్యకర్తలు కార్మికులు, రైతులతో కలిసి ఈ సమ్మె లో పాల్గొంటారని పార్టీ ప్రకటించింది. గోవాలో ఆందోళనకు మిశ్రమ స్పందన లభించింది, బ్యాంకింగ్ కార్యకలాపాలు స్తంభించిపోయాయి. అత్యవసర సేవలు అంతరాయం లేకుండా ఉన్నాయి. తీరప్రాంత రాష్ట్రంలో జాతీయం చేసిన బ్యాంకులు, అనేక బీమా కంపెనీల కార్యాలయాలు మూతపడ్డాయి.

### గంట ఆలస్యంగా విధులకు హాజరైన 25,000 మంది డిఫెన్స్ ఉద్యోగులు

మధ్యప్రదేశ్ అంతటా రక్షణ సంస్థలతో పనిచేస్తున్న 25,000 మందికి పైగా పౌర ఉద్యోగులు సమ్మెకు మద్దతుగా గురువారం గంట ఆలస్యంగా విధుల్లోకి వెళ్లారు. ఆరు ఆర్డ్‌నెన్స్ ఫ్యాక్టరీలు, ఆర్మీ బేస్ క్యాంప్ వర్క్ షాప్, సెంట్రల్ ఆర్డ్‌నెన్స్ డిపో, మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీస్‌ల ఉద్యోగులు ఇందులో పాల్గొన్నట్లు ఎఐడిఇఎఫ్ అధ్యక్షులు ఎస్.ఎన్.పాఠక్ పిటిఐకి తెలిపారు. రక్షణ శాఖ ఉత్పత్తులు, సంబంధిత పనులు అత్యవసర సర్వీసుల కేటగిరిలో వస్తాయని, అందుకే రోజంతా సమ్మెలో పాల్గొనలేమని, అందుకే ఉదయం 8 గంటలకు బదులుగా గంట ఆలస్యంగా ఉదయం 9 గంటలకు విధులకు హాజరైనట్లు చెప్పారు. ఇక పశ్చిమ బెంగాల్, త్రిపుర, గుజరాత్‌లో సమ్మె పాక్షికంగా కొనసాగింది. గోవాల కార్మిక సంఘాల సభ్యులు రాజధాని నగరం పనాజీలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.



ముంబయిలో...



పంజాబ్‌లో...



తమిళనాడులో...



ఆంధ్రప్రదేశ్‌లో...



ఉత్తరాఖండ్‌లో...



వెస్ట్‌బెంగాల్‌లో...

# లేబర్ కోడ్‌లు అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వానికి వామపక్ష పార్టీల విజ్ఞప్తి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కార్మికవర్గ హక్కులను, ప్రయోజనాలను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని తెలంగాణ శాసనసభలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని పలువురు వామపక్ష పార్టీల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వామపక్ష, లౌకిక శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. కార్మిక వర్గాన్ని మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు బానిసలుగా ఉండేలా మోదీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టిందని, లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకునే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. అమెరికా వాణిజ్య ఒప్పందం ద్వారా మోదీ ప్రభుత్వం భారత దేశ సంపదను దోచిపెడుతోందని, సార్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు సార్వత్రిక సమ్మెలో భాగంగా కేంద్ర కార్మిక, సంయుక్త కిసాన్ మోర్చా సంయుక్త ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్‌టిసి కళ్యాణ మండపం నుంచి ఇందిరాపార్క్ వరకు జరిగింది. ఈ సందర్భంగా ప్రదర్శనకారులను ఉద్దేశించి కార్మిక నాయకులు ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ మాట్లాడుతూ పెట్టుబడిదారి విధానం పెరిగితే, పేదరికం, దోపిడీ పెరుగుతుందని విమర్శించారు. లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్‌ఎంఎస్ నేత రెబ్బ రామబారావు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్‌లు తీసుకొచ్చారని మండిపడ్డారు. సిఐటియు నాయకులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసమే సార్వత్రిక సమ్మెను చేపట్టామన్నారు. హైదరాబాద్‌లో ఐదు వేల కంపెనీలను మూసివేశారని, దాదాపు రూ.200ల కోట్ల ఉత్పత్తి నిలిచిపోయిందన్నారు. టియుసిఐ ఎస్.ఎల్.పద్మ మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను అమలు చేయకముందే ఉద్యోగాలు వచ్చాయని కేంద్రంలోని బిజెపి తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. ఐఎఫ్‌టియు నేత ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ లేబర్‌కోడ్‌లకు సంబంధించి గత రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రూల్స్‌ను కూడా రద్దు చేయాలని కోరారు. బిఆర్‌టియు నాయకులు వేముల మారయ్య మాట్లాడుతూ లేబర్‌కోడ్‌లు కార్మిక వర్గానికి మరణశాసనమన్నారు. ఎఐయుటియుసి నేత భరత్ మాట్లాడుతూ అమెరికా ఉత్పత్తులకు భారతదేశంలో జిరో ట్యాక్స్‌తో విక్రయించేందుకు అవకాశం కల్పించడం అన్యాయమన్నారు.





కేంద్ర కార్మిక, సంయుక్త కిసాన్ మోర్చా సంయుక్త ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని ఆర్‌టిసి కళ్యాణ మండపం నుంచి ఇందిరాపార్క్ వరకు భారీ ప్రదర్శన

### బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాలి

సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ కార్మిక, రైతు, కర్షకులకు కేంద్రంలోనిబిజెపి ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆహార భద్రతను కాపాడుతున్న రైతుల వ్యతిరేక విధానాలకు మోదీ ప్రభుత్వం పాల్పడుతోందని, వ్యవసాయాన్ని అదానీ,అంబానీ చేతుల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులను బానిసలుగా మార్చే మోదీ అంతు తేల్చేందుకు, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ టి.సాగర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్నినిర్వీర్యం చేసి ప్రవేశపెట్టిన విబి జి రాంజీ చట్టాన్ని అమలు చేస్తున్నారని, ఈ విషయంలో కేంద్ర మంత్రులను, ఎంపిలను గ్రామాల్లో నిలదీయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి కార్మిక సంఘాల నాయకులు ఎం.నర్సింహ(ఎఐటియుసి), ఆర్.డి.చంద్రశేఖర్ (ఐఎన్‌టియుసి), అధ్యక్షవర్గంగా వ్యవహరించగా, కాంగ్రెస్ ఎంఎల్‌ఎ నవీన్ యాదవ్, కార్మిక, రైతు, ప్రజాసంఘాల నాయకులు మొగుళ్ల రాజిరెడ్డి (ఐఎన్‌టియుసి ), కమతం యాదగిరి, ప్రేమ్ పావని, కరుణకుమారి (ఎఐటియుసి), అంజద్ (హెచ్‌ఎంఎస్), జె.వెంకటేష్, కుమారస్వామి (సిఐటియు), కె.ఎస్.ప్రదీప్ (టియుసిఐ), అరుణ (ఐఎఫ్‌టియు), రాంబాబు యాదవ్ (బిఆర్‌టియు), మల్లు లక్ష్మి (ఐద్వా), ప్రభాకర్ (ఎఐకెయుసి), ఈదురు వెంకన్న(టిజిఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్) తదితరులు పాల్గొన్నారు.

### అసెంబ్లీలో 'లేబర్‌కోడ్'పై తీర్మానం చేసే అంశాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్తా

**టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్‌లను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేసే అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ హామీనిచ్చారు. ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దెంచేందుకు వామపక్షాలు, లౌకిక శక్తులన్నీ కలిసి ఉద్యమించాలని కోరారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు మరింత బలపడాలని, అప్పుడే మోదీని గద్దె దించవచ్చని చెప్పారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంత రావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీనిచ్చారు.

## మోదీ పాలనలో కార్మికులు, కర్షకులకు తీరని అన్యాయం

**కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి : కూనంనేని**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కేంద్రంలోని బిజెపి పాలనలో కార్మికు లు, కర్షకులకు తీరని అన్యాయం జరుగుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త పిలుపులో భాగంగా కార్మిక, కర్షక, ఉద్యోగ, మహిళా, మోటార్ ట్రాన్స్‌పోర్టు, ఆటో, క్యాబ్, భారీ వాహనాలు, పలు వర్గాలు సమ్మెల్లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా గురువారం చుంచుపల్లి మండల పరిధిలోని మెయిన్ రోడ్‌లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా పాల్గొన్న ఎంఎల్‌ఎ మాట్లాడారు. కార్మికుల రక్తతర్పణంతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా రూ పొందించి కార్మికుల పట్ల వివక్ష చూపుతూ వారి పొట్టను కొడుతోందన్నా రు. ఈ సమ్మెలో భాగంగా ఎన్నడూ లేని విధంగా సింగరేణి రెగ్యులర్, కాం ట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, వారితో పాటుగా ఆ శాలు, అంగన్‌వాడీలు, పంచాయితీ కార్మికులు, ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాడరని, ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య, సహాయ కార్యదర్శులు గెదాద్దు నగేష్, వాసిరెడ్డి మురళీ, గ్రామ పంచాయితీ వర్కర్స్ జిల్లా సహాయ కార్యదర్శి అమర్, అంగన్‌వాడీవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గోనె మణి, విద్యానగర్ సర్పంచ్ శాంతిప్రియతో పాటు తదితరులు పాల్గొన్నారు.





# కదం తొక్కిన కార్మికులు

## కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఎర్ర జెండాలతో కవాతు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర రాజధానిలో కార్మిక, రైతు, ప్రజా సంఘాలు కదం తొక్కాయి గురువారం ఎర్ర జెండాలతో కవాతు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కార్మిక, రైతు వ్యతిరేక నల్లా చట్టాలను నిరసిస్తూ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్, సిఐటియు, టియుసిఐ, ఐఎఫ్‌టియు, బిఆర్‌టియు, ఎఐయుటియుసి, టిఎన్‌టియుసి, కేంద్ర , రాష్ట్ర ఉద్యోగుల ఫెడరేషన్లు, అసోసియేషన్ల , రైతు సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బాగ్‌లింగంపల్లిలోని ఆర్‌టిసి కళ్యా మండపం నుంచి ఇందిరా పార్క్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు. ర్యాలీ అగ్ర భాగాన కార్మిక సంఘాల నేతలు ఎస్.బాల్‌రాజ్, ఎం.నర్సింహ్మా (ఎఐటియుసి), పాలడగు భాస్కర్(సిఐటియు), ఎస్ఎల్ పద్మ (టియుసిఐ), తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మతో పాటు వివిధ సంఘాల నేతలు ఈ ర్యాలీల్లో ఆటో డ్రైవర్ యూనియన్లు, గిగ్ వర్కర్స్ యూనియన్, బ్యాంక్, ఆర్‌టిసి, అంగన్‌వాడీ, మున్సిపల్, జిహెచ్‌ఎంసి కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక లోకం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ ర్యాలీలో ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు వెంకన్న గౌడ్ ఆర్‌డి చంద్రశేఖర్, మొగిళ్ల రాజీరెడ్డి, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బ రామారావు, అంజాద్, కుమారస్వామి ,కె.ఎస్ ప్రదీప్ ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ అరుణ , బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, మారన్న, ఎఐయుటియుసి నాయకులు భరత్ , తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, ప్రభాకర్, వెంకన్న, ఎఐటియూసి హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటయ్య డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి.కిషన్, ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రేమ్ పావని, రాష్ట్ర కార్యదర్శి కరుణకుమారి హైదరాబాద్ జిల్లా నాయకులు ఏ.పార్వతి, ఉమర్ఖాన్ కొమురెల్లి బాబు, వీరేందర్, కాశయ్య ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, టియుడబ్ల్యు_జె అధ్యక్షుడు కె.విరాహత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

### సమ్మెకు మద్దతుగా గిరిజన సంఘాల ర్యాలీ

కేంద్ర కార్మిక , రైతు సంఘాలు చేపట్టిన భారత్ సార్వత్రిక సమ్మెకు మద్దతుగా గిరిజనసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్. గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్, తెలంగాణ గిరిజన సమాఖ్య నాయకులు శీను నాయక్,తెలంగాణ జాగృతి గిరిజన విభాగం రాష్ట్ర నాయకులు రూప్ సింగ్, ధర్మానాయక్. బానోత్ కిషన్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి మోహన్ సింగ్, బస్కీ నాయక్,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల హక్కుల సంఘం బి రఘు ఎరుకల, తెలంగాణ ప్రదేశ్ ఎరుకుల ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, బాలు నాయక్. తదితరులు పాల్గొన్నారు.

### శ్రమజీవుల జీవితాలతో మోదీ చెలగాటం : సామాజిక సంఘాలు

నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం గొంతుపై కత్తి పెట్టి కూర్చుందని సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సామాజిక ప్రజాసంఘాలు నీలి జెండాలతో ఆందోళన నిర్వహించారు. అనంతరం డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభను జరిగింది. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జాతీయ కన్వీనర్ విమలక్క ఐద్వా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అరుణ జ్యోతి, మల్లుల, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం వి రమణ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు జెరిపోతుల కుమార్, ఆరుట్ల రాజు కుమార్, వై ఉషాశ్రీ , బాబు, బందు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు పల్లెల వీరస్వామి వశపాక నరసింహా,తెలంగాణ జెఎసి కన్వీనర్ కోల జనార్ధన్ విసి కె పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్, సురుగు ప్రభాకర్ ఎన్.పి ఆర్.డి రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్, జైభీమ్ మహాసేన వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్యాంగం అంజన్న ప్రభు, రాణి, పి.ఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు సరస్వతి, గాదే ఝాన్సీ, డివై ఎఫ్ఐ నగర కార్యదర్శి ఎం.డి జావీద్, కెవిపిఎస్ నగర కార్యదర్శి బి సుబ్బారావు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎన్ బాల పీరు ,జిల్లా నాయకులు దర్శనం రమేష్ బి పవన్ మధు ఆంజనేయులు వై శ్రీను సమ్మక్క కృష్ణవేణి నాగామణి నాంచారి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేసే వరకు రాజీలేని పోరాటాలు

**సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేసేంత వరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి ప్రకటించారు. కార్మికవర్గం దేశ వ్యా ప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సిపిఐ, సిపిఐ(ఎం), సిపిఐ(ఎంఎల్ న్యూడెమోక్రసీ), సిపిఐ(ఎంఎల్ మ్యాస్‌లైన్), ఎఐఎఫ్‌బి, ఎస్‌యుసి ఐ తదితర వామపక్ష పార్టీలు గురువారం హైదరాబాద్‌లోని నారాయణగూడ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రదర్శనకారులను ఉద్దేశించి పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజావ్యతిరేక నల్లా చట్టాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో దాదాపు 30 కోట్ల మంది భాగస్వామ్యమయ్యారని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామన్నారు. సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును హరిస్తూ యజమాన్యాలకు బానిసలుగా మార్చే ఈ విధానాలను పూర్తిగా నిరసిస్తున్నామని తెలిపారు. సిపిఐ (ఎంఎల్ న్యూడెమోక్రసీ) అధికార ప్రతినిధి చలపతి రావు మాట్లాడుతూ కోట్లాదిగా ఉన్న కార్మికుల హక్కులను పరిరక్షించాల్సిన కార్మిక శాఖను ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. సిపిఐ (ఎంఎల్ మాస్‌లైన్) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి హన్మేష్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న ట్రేడ్ ఒప్పందంతో దేశ సార్వభౌమఅధికారానికే ము ప్పు అని హెచ్చరించారు. సిపిఐ(ఎంఎల్) లిబరేష న రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేశ్ రాజా, ఎస్‌యుసిఐ రాష్ట్ర కార్యదర్శి మురహరి మాట్లాడుతూ అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటి.నరసింహా, కార్యవర్గ సభ్యులు ఆర్. అంజయ్య నాయక్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్**
ఆపరేషన్ : సైబర్‌సిటీ సర్కిల్
**టెండర్ నోటిఫికేషన్ నెం: 11/25-26**
TGSPDCL టెండర్లు దాఖలును కోరడమైనది. బిడ్లకు అనుభవజ్ఞులైన కాంట్రాక్టర్లు / సప్లయర్స్ నుండి సీల్డ్ బిడ్లను అర్హత కలిగిన బిడ్డర్ల నుండి ఆహ్వానించడమైనది. **1)** కొండాపూర్ డివిజన్‌లోని 11 KV లైన్ పనుల ఇంటర్ లింకింగ్. **2)** గచ్చిబౌలి డివిజన్‌లోని 11 KV లైన్ పనుల ఇంటర్‌లింకింగ్ మరియు బైఫర్‌కేషన్. **3)** ఇబ్రహీంబాగ్ డివిజన్‌లోని 11 KV లైన్స్ ఇంటర్ లింకింగ్, అదనపు DTRల ఏర్పాటు & PTRల మెరుగుదల, 11 KV AB కేబుల్‌ను 11 KV UG కేబుల్‌గా కన్వర్షన్. **4)** RR స్టోర్స్‌లో మెటీరియల్స్ లోడ్, అన్‌లోడ్ మరియు సైబర్‌సిటీ సర్కిల్‌లోని వివిధ ఇతర పనులు. మరిన్ని వివరాల కోసం దయచేసి www.tgsouthernpower.org & www.eauction.telangana.gov.in & www.eprocurement.telangana.gov.in వెబ్‌సైట్లను సందర్శించండి.
Sd- SE/OP/Cybercity,
DIPR R.O. No. : 15266-PP/CL/ADVT/1/2025-26, Date: 12-02-2026 — రేతిబౌలి, నానల్ నగర్ X రోడ్, హైదరాబాద్-28.

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.28, చార్మినార్ జోన్.
Short Tender Notice No. 15/EE.Div.NO.28/GHMC/2025-26, తేదీ: 11.02.2026
NIT No. Short Tender Notice No. 15/EE.Div.NO.28/GHMC/2025-26, తేదీ: 11.02.2026, **పని వివరణ:** నిర్వహణ పనులు (01) నెం., **అంచనా మొత్తం:** రూ.10.50 లక్షలు. **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ & సమయం:** ప్రారంభ తేదీ: 12.02.2026న మ.03.00గం.ల నుండి, స్వీకరణకు ఆఖరి తేదీ & సమయం: 16.02.2026న మ.03.00గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** శ్రీ సనాఉద్దీన్, సెల్ నెం. 7993727669. జతపరచబడింది: పనుల వివరాలు కాపీ.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-28, సిఆర్‌జెడ్, జిహెచ్‌ఎంసి.
DIPR R.O. No. : 15282-PP/CL/ADVT/1/2025-26, Date: 12-02-2026

# కార్పొరేట్ అనుకూల లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు

హనుమకొండలో కార్మిక సంఘాల ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా





**ప్రజాపక్షం/హనుమకొండ :** కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా హనుమకొండలో భారీ ర్యాలీ నిర్వహించారు. హనుమకొండ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన కార్మిక వర్గ వ్యతిరేక, రైతు వ్యతిరేక వైఖరిని ఆపాలని, నాలుగు కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో సుమారు 40 కోట్ల మంది సంఘటిత, అసంఘటిత కార్మికుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న ఈ మోదీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధా రాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సిపిఎం నాయకులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, ఎం.చుక్కయ్య, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్,జిల్లా నాయకులు తేలూరు ఉప్పలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుల నున్నా అప్పారావు, ఐఎన్‌టియుసి నాయకుడు కె.వెంకట్ తదితరులు పాల్గొన్నారు



## సార్వత్రిక సమ్మెతోనైనా కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

టిజిఎస్ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను ఉద్దేశ్యపూర్వకంగా రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టడాన్ని టిజిఎస్ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అధ్యక్షుడు ఎస్.బాబు, ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న అన్నారు. ఇందులో భాగంగా జాతీయ సంఘాల పిలుపు మేరకు గురువారం సార్వత్రిక సమ్మెలో ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు పాల్గొనడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ శ్రమను దోపిడీ చేసే విధంగా, రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తూ తీరని అన్యాయం చేస్తోందని విమర్శించారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆర్‌టిసి కళ్యాణ మండపం నుండి ఇందిరాపార్కు వరకు జాతీయ సంఘాల ప్రదర్శనలో ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, ఎన్.మంగ, ఎం.ఎ.మజీద్, రాష్ట్ర నాయకులు సిహెచ్.బి.రెడ్డి, జీడిమెట్ల డిపో డేనియల్, కృష్ణముషీరాబాద్ డిపో, జి.ముత్యాలు, సిహెచ్.నాగప్ప, ఎ.రవీందర్, ఆగమయ్య, ఎం.డి.మజహర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో కార్పొరేట్, మతోన్మాద విధానాలు అమలు

వామపక్ష విద్యార్థి సంఘాలు ఐక్య కార్యాచరణ కమిటీ




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రభుత్వ విద్యారంగాన్ని కార్పొరేట్, ప్రైవేటు శక్తులకు అప్పగించి, విద్యారంగం నుంచి ప్రభుత్వ తప్పుకుంటుందని వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు విమర్శించారు. కేంద్ర కార్మిక, కర్షక ,కూలీ సంఘాల పిలుపుమేరకు సార్వత్రిక సమ్మెకు మద్దతుగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో గురువారం ప్రదర్శన నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు.

ఈ నిరసన సభలో వామపక్ష విద్యార్థి సంఘాలు నాయకులు టి.నాగరాజు, ఎస్.రజనీకాంత్ (ఎస్‌ఎఫ్‌ఐ), పుట్ట లక్ష్మణ్ (ఎఐఎస్‌ఎఫ్), పొడపంగి నాగరాజు, పి.మహేష్ (పిడిఎస్‌యు), ఎస్. అనిల్ (పిడిఎస్‌యు), నితిష్(ఎఐడిఎస్‌ఒ), పల్లెమురళీ (ఎఐఎఫ్‌డిఎస్), గణేష్ (పిడిఎస్‌యు) మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం విద్యారంగంలో కార్పొరేట్, మతోన్మాద విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో 93వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని, తద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యను కూడా పేదలకు అందకుండా చేస్తోందని విమర్శించారు. బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. వికసిత్ భారత్ శిక్షా అదిష్టాన్ బిల్లు 2025 పేరుతో యూనివర్శిటీలను దెబ్బతిసి, ఉన్నత విద్యకు పేద వర్గాలను దూరం చేస్తోందని మండిపడ్డారు.

ప్రైవేటు, కార్పొరేట్, విదేశీ యూనివర్శిటీలను అనుమతిస్తూ ప్రభుత్వ విద్యలో ఫీజులను పెంచిచ అందరికి అందుబాటులో లేకుండాచేస్తున్నారన్నారు.

కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.కిరణ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు లెనిన్ గువేరా, కె.అశోక్ రెడ్డి, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ గ్యార నరేష్, నాయకులు హరీష్ , కృష్ణ ,భరత్ పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రాజేష్, నవీన్, శ్రీనివాస్, ఎఐడిఎస్‌ఒ జిల్లా నాయకులు నాగరాజు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ప్రవీణ్ ,ఆంజనేయులు పాల్గొన్నారు.

# కోల్‌బెల్ట్ ఏరియాల్లో నిరసనలు

శ్రీరామ్‌పూర్‌లో వాసిరెడ్డి అరెస్ట్





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కోల్‌బెల్టు 11ఏరియాల వ్యాప్తంగా సింగరేణి కార్మికులు గురువారం దేశవ్యాప్త సమ్మెలో జెఎసి ఆధ్వర్యంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొని జయప్రథం చేశారు. కొత్తగూడెం ఏరియాలో వికే వర్క్‌షాపు, పివికే 5, వికేసిఎం, ఆర్‌సిహెచ్‌పి, సివిల్, జిఎం ఆఫీస్‌లలో కార్పొరేట్ అత్యవసర సేవలు అందించే కార్మికులు సమ్మెలో పాల్గొని విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను మార్చడం సరైంది కాదని, దీనిని వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు.

**రోడ్డుపై నిరసన :** కోల్ బెల్టు ఏరియా శ్రీరామ్‌పూర్ బస్టాండ్ సెంటర్ వద్ద ఏఐటియూసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యతో పాటు పలువురు కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా మోడి ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరశిస్తూ బస్టాండ్ ఏరియాలో రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడి సర్కార్ కార్మికుల ఉసురు పోసుకుంటున్నారని, వారి శ్రమను దోచుకుంటూ హక్కులను కాలరాస్తూ జీవితాలను అంధకారంలోకి నెడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమాల్లో కోల్‌బెల్ట్ ఏరియా నాయకులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, డిప్యుటి జనరల్ సెక్రటరీ కందికట్ల వీరభద్రయ్య, కేంద్రకార్యదర్శి వంగా వెంకట్, ముసికే సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, వైవి రావు, బాజిసైదా, రమణమూర్తి, అగ్బర్ అలీ, ఎస్ సత్యనారాయణ, ఎంఆర్‌సి రెడ్డి, జి.రవీందర్, ఆరెల్లి పోషమ్, జక్కం గట్టయ్య, మోటపలుకుల రమేష్, రామ్ గోపాల్, నజీర్ అహ్మద్‌తో పాటు రాము, సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరావు, కత్తెర్ల రాములు, మధుకృష్ణ, భూక్యా రమేష్, ఆర్ సాంబమూర్తి, సౌజన్య, ఎంఆర్‌కే ప్రసాద్, ఐఎన్‌టియూసి నాయకులు పితాంబరం, సిఐటియూ నాయకులు నగేష్, ఐఎఫ్‌టియూ సాదినేని వెంకటేశ్వరరావు, సంజీవరావుతో పాటు తదితర సింగరేణి సంఘటిత, అంసఘటిత కార్మికులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో 'ఇన్‌వాయిస్' పేరుతో భారీ మోసం

వెలుగు చూసిన రూ.32 కోట్ల నకిలీ ఇన్వాయిస్ దందా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఇన్‌వాయిస్ పేరుతో జరిగిన భారీ ఆర్థిక మోసం వెలుగులోకి వచ్చింది. వాణిజ్య పనుల శాఖకు చెందిన కొందరు అధికారుల చేతివాటంతో సుమారు రూ.32 కోట్ల నకిలీ ఇన్వాయిస్ వ్యవహారం సాగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ వాహన తనిఖీల్లో బయటపడిన ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఒక ప్రముఖ కంపెనీకి చెందిన గూడ్స్ వాహనాలు దేశవ్యాప్తంగా సరుకులను తరలిస్తున్న సమయంలో పక్కా ప్రణాళికతో తనిఖీలు నిర్వహించిన అధికారులు అనుమానాస్పద విషయాలను గుర్తించారు. వాహనాల్లో తరలిస్తున్న సరుకులకు సంబంధించి సరైన ఇన్వాయిస్‌లు లేకపోవడం, టాక్స్ చెల్లింపుల వివరాలు సరిపోకపోవడం గమనార్హం. ప్రాథమిక విచారణలో సుమారు రూ.75 కోట్లకు పైగా విలువైన సరుకులను ఇన్వాయిస్ లేకుండా, ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా అక్రమంగా తరలించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో కొందరు వాణిజ్య శాఖ అధికారుల ప్రమేయం ఉన్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నకిలీ ఇన్వాయిస్‌ల సాయంతో ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల నష్టం కలిగించినట్లు సమాచారం. ఈ ఘటనపై హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు నమోదైంది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. సెంట్రల్ క్రైన్ స్టేషన్ పోలీసుల విచారణలో కూడా సంచలన విషయాలు బయటపడినట్లు తెలుస్తోంది. పలువురు అనుమానితులను విచారిస్తున్నట్లు సమాచారం. కంపెనీ ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు ఖాతాలు, జీఎస్టీ రికార్డులను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ కేసులో మరింత మంది అధికారుల ప్రమేయం బయటపడే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. భారీ స్థాయిలో జరిగిన ఈ ఇన్వాయిస్ మోసం రాష్ట్ర వాణిజ్య వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

## హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడబోం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** షెడ్యూల్డ్ కులాలు, గిరిజన వసతి గృహాలలో విద్యార్థులకు విద్య, వైద్యం, మౌలిక సదుపాయలలో రాజీ పడే ప్రసేక్తే లేదని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, గిరిజన సంక్షేమ తదితర శాఖల ఉన్నతాధికారులతో బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి అడ్లూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న వసతి గృహాలలలో వసతులు, మరమ్మతులు, రవాణా సౌకర్యం సదుపాయాలకు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.నిధుల కొరత లేదని వసతుల కోసం ఎంత బడ్జెట్ నైనా కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, వర్గాల కు చెందిన విద్యార్థుల ను అత్యున్నత స్థాయికి తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పమని, వారి ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు.

**ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థుల విద్య, వైద్యానికి పెద్ద పీట :** ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల విద్యా, వైద్యంకు ప్రభుత్వ పెద్దపీట వేస్తోందని మంత్రి తెలిపారు. చెన్నై తరహాలో జాతీయ ప్రమాణాలతో స్టడీ సర్కిళ్లు ద్వారా విదేశీ విద్య కలల సహకారం చేయనుందని తెలిపారు. విద్యా, వైద్యంతో పాటు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అధిక నిధులను కేటాయించిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వివరించారు. గత బడ్జెట్‌లో హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం గత బడ్జెట్‌లో పథకాల అమలుకు ప్రభుత్వం కేటాయించిన నిధుల అమలు తీరుపై ఒక నివేదికను రూపొందించి సమర్పించాలని మంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. హాస్టల్, భవనాలు, వసతులు, మరమ్మతులు సదుపాయాలపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నివేదికలను అందజేయాలని ఆదేశించారు.

**ఉన్నత ప్రమాణాలతో స్టడీ సర్కిళ్ళు :** ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులను ఐఎఎస్, ఐపిఎస్ అధికారులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని మంత్రి తెలిపారు. జాతీయ ప్రమాణాలతో పోటీపడేలా స్టడీ సర్కిళ్లను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలను రూపొందిస్తున్నారని మంత్రి వివరించారు. లోయర్ ట్యాంక్‌బాండ్ కాచిగూడ అంబేద్కర్ భవనాలను ఢిల్లీ, చెన్నై తరహాలో అత్యాధునికంగా రూపొందిస్తున్నామని మంత్రి వివరించారు.



## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

అదనపు డిజికి ఫిర్యాదు చేసిన బిఆర్‌ఎస్ నేతలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి, పోలీసులపై అనుచిత వాక్యాలు చేసిన ఎంపి ధర్మపురి అరవింద్ ,మాజీ ఎంఎల్‌ఎ జగ్గారెడ్డి పై కేసులు నమోదు చేయాలని కోరుతూ గురువారం అడిషనల్ డిజిపి మహేష్ భగవత్ కు బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గెల్లు శ్రీనివాస్ యాదవ్ , కిషోర్ గౌడ్ , బొందర రామ్మూర్తి, తుంగ బాలు, కడారి స్వామి యాదవ్ , గోపగాని రఘురాంలు వినతి పత్రం అందజేశారు.గోల్కొండలో ఉండే అబ్బాస్ అనే రౌడీ షీటర్లను పట్టుకొని కౌటింగ్ సెంటర్ల వద్ద దాడులు చేశారని విన్నవించారు. ఎలక్షన్ బూతుకు వంద మీటర్ల దూరంలో ఉండవలసిన నాయకులు లోపలికి వెళ్తే సిఐ ఆపితే తప్పు...? అని ప్రశ్నించారు. పోలీసులపై జగ్గారెడ్డి మాట్లాడిన మాటలను సుమోటోగా తీసుకొని కేసులు ఎందుకు పెట్టలేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు జూపల్లి కృష్ణారావు,పొంగులేటి కుమారుడు పై కేసులు పెట్టిన పోలీసులను ఎక్కడికి పంపించారు...? ఇదేనా ప్రజాస్వామ్యం ఇదేనా ప్రజాపాలన...? అని మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

భారీ పరిశ్రమలలో...

# అగ్ని ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భారీ పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు ప్రభుత్వయంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉన్నతాధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చర్యలపై స్పష్టమైన ఒక మాన్యువల్ ను సిద్ధం చేయాలని సి.ఎస్ ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటన పై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులతో సి.ఎస్ సమీక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కార్మికుల, బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతిపై సంబంధిత విభాగాల ఉన్నతాధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్యతర, చిన్నతరహా పరిశ్రమలలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించుకోవడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ (ఉమ్మడి తనిఖీ బృందాలు) ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు నిరంతరం పర్యవేక్షణ ఉండే విధంగా అధికారులతో తనిఖీ నిర్వహించాలని అన్నారు. ఇందుకు జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో కూడిన తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని అదేశించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఆ వివరాలను ఆన్ లైన్ లో (డాష్ బోర్డ్ పొందుపరిస్తే అన్ని విభాగాల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని సిఎస్ సూచించారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు, భద్రతా ఆడిట్, అలాగే కార్మికుల భద్రతకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సంజయ్ కుమార్, దాన కిషోర్, ఫైర్ సర్వీస్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సిడిఎ) కమిషనర్ శశాంక, కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) మెంబర్ సెక్రటరీ రవి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# నుమాయిష్ వాణిజ్య, సాంస్కృతిక వికాసానికి రోల్ మోడల్

నుమాయిష్‌ను జిల్లాలకు విస్తరించాలి

నిమాయిష్ బహుమతుల ప్రదానోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశ వ్యాప్తంగా ఖ్యాతి గడించిన నాంపల్లి నుమాయిష్ కేవలం ఒక వ్యాపార ప్రదర్శన మాత్రమే కాదని, అది మన రాష్ట్ర వాణిజ్య, సాంస్కృతిక వికాసానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో గురువారం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, ఈ ప్రదర్శనకు ఇప్పటి వరకు 20 లక్షలకు పైగా సందర్శకులు వచ్చారని, ఇది హైదరాబాద్‌పై ప్రజలకు ఉన్న మక్కువను, నుమాయిష్‌పై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల చిన్న, మధ్య తరగతికి చెందిన వ్యాపారులు ఉత్పత్తి చేసిన వస్తువులను విక్రయించుకునేందుకు మన నుమాయిష్ వేదిక కావడం సంతోషకరంగా ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు జిల్లాలకు ఎగ్జిబిషన్ ను విస్తరించాలని సూచించారు. 1938లో స్థాపించిన ఈ నుమాయిష్ అనాడు 100 స్టాళ్లతో మొదలై, నేడు 1050 స్టాళ్లకు చేరడం మన పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమని తెలిపారు. వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఎదగడంలో నుమాయిష్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు.

చార్మినార్, గోల్కొండ, బిర్యానీ తరహాలోనే 'నుమాయిష్' హైదరాబాద్ బ్రాండ ఇమేజ్‌లో అంతర్భాగమైంది. ఇది భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పే వేదిక. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉన్న ఉత్పత్తులు ఇక్కడ కొలువుదీరడం వల్ల ఇది ఒక 'మినీ ఇండియా'ను తలపిస్తోంది. మన గంగాజమునా తెహజీబ్‌కు ఇది నిలువుటద్దం అని ఆయన అన్నారు.వ్యాపారం ద్వారా వచ్చిన ఆదాయాన్ని తిరిగి సమాజానికి అందించడం గొప్ప విషయం. ముఖ్యంగా 19 విద్యా సంస్థలను నడుపుతూ, 30 వేల మంది విద్యార్థులకు, అందులోనూ మహిళా విద్యకు పెద్దపీట వేయడం ఎగ్జిబిషన్ సొసైటీ చేస్తున్న అద్భుతమైన కృషికి నిదర్శనమని వెల్లడించారు. నుమాయిష్ ద్వారా వచ్చిన ప్రతి రూపాయిని నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు వినియోగించడం అభినందనీయమని అన్నారు. నుమాయిష్‌లో సందర్శకులకు ఉత్తమ సేవలను అందించిన స్టాల్ నిర్వాహకులు, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్, రోడ్లు భవనాలు ఇతర శాఖల అధికారులకు బహుమతులను ప్రధానం చేశారు. 86వ నుమాయిష్ మరింత విజయవంతంగా, అద్భుతంగా జరగాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ సుఖేష్ రెడ్డి, సెక్రటరీ బిఎన్. రాజేశ్వర్, ట్రెజరర్ ఎన్. సంజీవ్ కుమార్, జాయింట్ సెక్రటరీ టి. చంద్రశేఖర్, ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ అడ్వైజర్ పి. హరి నాథ్ రెడ్డి, కన్వీనర్ బి.అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# హబీబ్‌పై దాడికి సిపిఐ ఖండన



**న్యూఢిల్లీ :** ఢిల్లీ విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన సమతా దివస్ కార్యక్రమంలో చరిత్ర ప్రొఫెసర్ ఎస్.ఇర్ఫాన్ హబీబ్ ప్రసంగిస్తుండగా ఆయనపై జరిగిన దాడిని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రొఫెసర్ హబీబ్ ప్రసంగిస్తుండగా, గోడ వెనుక భాగం నుంచి ఆయనపై నీళ్ల బకెట్‌ను విసిరారు. ఈ ఘటన అనంతరం ఆయన తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఇది ఎబివిపి పనేనని ఎఐసిఎ(ఐసా) తదితర విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. కాగా, ఇర్ఫాన్ హబీబ్‌పై దాడిని భిన్నాభిప్రాయం లేదా చర్చ కాదు, ఇది పిరికి బెదిరింపు చర్య అని ఖండించారు. ఆలోచనలను ఆలోచనలతో సంఘర్షించాలని, హింస, బెదిరింపులు లేదా గూండాయిజంతో కాదన్నారు. స్వేచ్ఛా ఆలోచన, బహిరంగ చర్చకు భయపడే మితవాద శక్తుల లోతైన అభద్రతను ఇటువంటి చర్యలు బహిర్గతం చేస్తాయన్నారు. తాము ప్రొఫెసర్ ఎస్. ఇర్ఫాన్ హబీబ్‌కు సంపూర్ణ సంఘీభావంగా నిలబడుతామని రాజా తెలిపారు.

# కార్మికులు, రైతుల గొంతును ప్రభుత్వం విస్మరించింది

ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శ

కార్మిక సంఘాల సమ్మెకు మద్దతు



**న్యూఢిల్లీ :** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు దేశంలోని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. కార్మికులు, రైతుల భవిష్యత్తు గురించి నిర్ణయాలు తీసుకునేటప్పుడు వారి గొంతును ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్‌సభ ప్రతిపక్ష రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పుడైనా ప్రధాని నరేంద్ర మోదీ వింటారా? అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోదీ ప్రభుత్వ వాణిజ్య ఒప్పందం, కార్మిక చట్టాలు, ఎంజి నరేగాను లాక్కోవడానికి వ్యతిరేకంగా దేశంలోని అన్ని కార్మిక సంఘాలు, రైతులు, కార్మికులు వీధుల్లోకి వచ్చారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. లక్షలాది మంది శ్రమించే రైతులు, కార్మికులు , కార్మికుల భవిష్యత్తును తాకట్టు పెట్టిన ప్రజా వ్యతిరేక ట్రాప్ డీల్‌కు తాము గట్టిగా వ్యతిరేకంగా నిలుస్తామన్నారు. విదేశీ ఒత్తిడికి లొంగి, మోదీ ప్రభుత్వం దేశంలోని కోట్లాది మంది పౌరుల జీవితాలతో చెలగాటమాడిందని ఆయన ఆరోపించారు. 'అబ్కీ బార్ ట్రంప్ సర్కార్' అని నినాదాలు చేసిన వారు భారతదేశ జాతీయ ప్రయోజనాలకు హాని కలిగించారని, దీనికి అతిపెద్ద వ్యతిరేకత మన కార్మికులు, చిన్న వ్యాపారులు, సామాన్య ప్రజల నుండి వస్తుందని ఖర్గే ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. వీధుల నుండి పార్లమెంటు వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఖర్గే పేర్కొన్నారు. ప్రభుత్వం కార్మికులు, రైతుల భవిష్యత్తుకు సంబంధించి నిర్ణయాలు తీసుకునేటప్పుడు వారి గొంతులను విస్మరించిందని గాంధీ ఆరోపించారు. భారత్‌—అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం 'టోకు లొంగుబాటు' అని రాహుల్‌గాంధీ ఆరోపించారు. గురువారం దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు, రైతులు తమ హక్కుల కోసం తమ గొంతులను వినిపించడానికి వీధుల్లోకి వచ్చారని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఎంజినరేగాను బలహీనపరచడం లేదా తొలగించడం వల్ల గ్రామాలకు మద్దతు ఇచ్చే చివరి వనరు కూడా పోతుందని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు అన్నారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా మాట్లాతూ కార్మికులు, రైతులకు మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం ఏమి చేసినా అది పూర్తిగా తప్పు అని అన్నారు. 'వారు రైతులను మోసం చేస్తున్నారు. వారు సంతకం చేసిన వాణిజ్య ఒప్పందం రైతులకు బాధలను కలిగిస్తుంది. కార్మిక సంఘాల సమ్మెకు మేము మద్దతు ఇస్తున్నామని ఆమె అన్నారు.

# భారత్ అమెరికా ట్రేడ్‌డీల్ విపక్ష ఎంపిల నిరసన




**న్యూఢిల్లీ:** భారత్, అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష ఎంపిలు పార్లమెంట్ లోపల, వెలుపల ఆందోళన నిర్వహించారు. గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో లోక్‌సభలో గందరగోళం నెలకొంది. సభ సమావేశమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడం ప్రారంభించారు. ప్లకార్డులను కూడా ప్రదర్శించారు. కొన్ని అంశాలను లేవనెత్తడానికి ప్రయత్నిస్తూ చాలా మంది సభ్యులు సభలోకి దూసుకెళ్లారు. వారిలో కొందరు 'వాణిజ్య ఒప్పందాన్ని వెనక్కి తీసుకోండి' (వాణిజ్య ఒప్పందాన్ని వెనక్కి తీసుకోండి) అని నినాదాలు చేశారు. కొత్త కార్మిక నియమావళిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. స్పీకర్ స్థానంలో ఉన్న కృష్ణ ప్రసాద్ టెన్నేటి వారిని తమ సమస్యలను లేవనెత్తడానికి అనుమతించలేదు. నిరసన తెలిపిన సభ్యులను తిరిగి వారి సీట్లకు వెళ్లమని విజ్ఞప్తి చేశారు. సభ లోపల ప్లకార్డులు ప్రదర్శించడం పార్లమెంటు నియమాలకు విరుద్ధమని ఆయన పదే పదే అభ్యర్థించారు. గందరగోళం కొనసాగడంతో మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యకలాపాలను వాయిదా వేశారు. ప్రశ్నోత్తరాల సందర్భంగా ఏడు నిమిషాల పాటు జరిగిన ఒక ప్రశ్న, దాని అనుబంధాలను తీసుకున్నారు. అయితే అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందంలో ప్రభుత్వం అందించిన వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ రాయితీల గురించి కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇదిలా ఉండగా, మధ్యాహ్నం 12 గంటలకు సభ సమావేశం కాగానే కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని బిజెపి సభ్యుడు నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఆందోళన చేయడంతో లోక్‌సభను శుక్రవారానికి వాయిదా వేశారు. జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తిన దూబే, గాంధీ దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపారని ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలు ప్రతిపక్ష బెంచీల నుండి తీవ్ర గందరగోళానికి దారితీశాయి. దీంతో చైర్మన్‌గా ఉన్న టిడిపి నాయకుడు కృష్ణ ప్రసాద్ టెన్నేటి ఆ రోజు కార్యకలాపాలను వాయిదా వేశారు.

**పార్లమెంట్ వెలుపల ఆందోళన**

మరోవైపు భారత—అమెరికా తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై గురువారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రతిపక్ష ఎంపిలు నిరసన తెలిపారు. ప్రభుత్వం భారత ప్రయోజనాలను వదులుకుంటోందని ఆరోపించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు కె.సి. వేణుగోపాల్, జైరాం రమేష్, డిఎంకెకు చెందిన టి.ఆర్. బాలు, ఎస్‌పి చెందిన ధర్మేంద్ర యాదవ్, జయా బచ్చన్, సిపిఐ(ఎంఎల్)కు చెందిన సుదామ ప్రసాద్ తదితరులు పార్లమెంటు మకర ద్వారం సమీపంలో జరిగిన నిరసనలో పాల్గొన్నారు. 'ట్రాప్ డీల్' అని రాసిన భారీ బ్యానర్‌తో 'నరేంద్ర సరెండర్' పోస్టర్‌లను పట్టుకుని, ఎంపిలు 'యుఎస్ డీల్ హై అత్యాచారి' 'దేశ్ కో బెచ్నా బంద్ కరో' వంటి నినాదాలు చేశారు. ఆ తరువాత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా, ఇటీవల సస్పెండ్ చేయబడిన వారితో సహా ఇతర కాంగ్రెస్ ఎంపిలతో కలిసి మకర ద్వారం మెట్లపై నిలబడి ఈ ఒప్పందంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

## హోలీ, వేసవి రద్దీ దృష్ట్యా వారాంత స్పెషల్ రైళ్ల పొడిగింపు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హోలీ పండుగతో పాటు రానున్న వేసవి కాలంలో పెరిగే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ పలు వారాంత ప్రత్యేక రైళ్ల సేవలను పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ మేరకు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ. శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 01477 సోలాపూర్—అనకాపల్లి రైలు మార్చి 6 నుంచి జూలై 10 వరకు ప్రతి శుక్రవారం,01478 అనకాపల్లి—సోలాపూర్ రైలు మార్చి 7 నుంచి జూలై 11 వరకు ప్రతి శనివారం , ఈ రైళ్లు అకల్కోట్ రోడ్ గణగాపూర్, కలబుర్గి, యాదగిరి, రాయచూర్, మంత్రాలయం రోడ్ ఆదోని, గుంటకల్, అనంతపురం, ధర్మవరం, తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, తెనాలి, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామల్కోట్, అన్నవరం, యెలమంచిలి తదితర స్టేషన్లలో ఆగనున్నాయి.

## రూ.3.60 లక్షలకోట్లతో 114 రాఫెల్ జెట్స్ సేకరణ
# మెగాప్రాజెక్టుకు డిఎసి ఆమోదముద్ర



**న్యూఢిల్లీ:** ఫ్రాన్స్ నుండి మరో విడత భారీ మొత్తం ఖర్చుచేసి 114 రాఫెల్ యుద్ధ విమానాలను సేకరించేందుకు భారత రక్షణశాఖ అనుమతి మంజూరు చేసింది. ఈసారి సుమారు రూ.3.60 లక్షలకోట్ల వ్యయంతో ఈ యుద్ధ విమానాల సేకరణ ద్వారా భారత్—ఫ్రాన్స్‌మధ్య అతిపెద్ద ఒప్పందం జరుగుతుంది. సైనిక అవసరాల నిమిత్తం యుద్ధ విమానాల సేకరణకు ఇటీవలి కాలంలో ప్రపంచంలోనే అతి భారీస్థాయిలో నిధుల కేటాయింపులలో ఒకటిగా దీనిని భావిస్తున్నారు. ఈ మెగా ప్రాజెక్టుకు డిఎసి ఆమోదం తెలియజేసింది.13 సంవత్సరాల తర్వాత భారతదేశం మరోసారి రాఫెల్ విమానాలను గతంకంటే భిన్నంగా చాలా హెచ్చుస్థాయిలో సేకరిస్తోంది. అతిపెద్ద మొత్తాన్ని దేశ రక్షణ అవసరాల నిమిత్తం కేటాయించేందుకు రక్షణశాఖ సిద్ధపడింది. దీని ప్రకారం సైనిక అవసరాల నిమిత్తం యుద్ధ సామాగ్రి, మౌలిక వనరులను సేకరించనున్నారు. డిఫెన్స్ ఎక్విజిషన్ కౌన్సిల్ ఈ మేరకు ఆమోదముద్ర వేసింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన డిఫెన్స్ ఎక్విజిషన్ కౌన్సిల్ (డిఎసి) సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. భారత సైన్యం యుద్ధ పోరాట పటిమను మరింత పటిష్టం చేసుకోవడానికి వీలుగా ఈ యుద్ధ విమానాలను సేకరిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 18 యుద్ధ విమానాలను దస్సాల్ట్ ఎవియేషన్ సరఫరా చేస్తుంది. యుద్ధ అవసరాల నిమిత్తం తక్షణం గాలిలో సంచరించడానికి వీలుగా ఉండే సిద్ధంచేసిన విమానాలను రాఫెల్ సరఫరా చేస్తుంది. మిగిలిన 96 విమానాలను భారత్‌లోనే తయారు చేస్తారు. 50 శాతం దేశీయ భాగస్వామ్యంతో దశలవారీగా వీటిని తయారు చేస్తారు. ఐతే డి ఎ సి మాత్రం ఖర్చును ఇదిమిత్థంగా తేల్చిచెప్పలేదు. బహుశా రూ.2.90 లక్షల కోట్ల నుండి రూ.3.15 లక్షల కోట్లవరకూ ఈ ఖర్చు ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత్‌లో మూడురోజుల పర్యటనకు రావడానికి ఐదు రోజుల ముందుగా రక్షణ సేకరణ మండలి సమావేశంలో రాఫెల్ యుద్ధ విమానాల సేకరణకు సంబంధించిన ఆమోదముద్ర పడింది. లాంఛనపూర్వకమైన కాంట్రాక్టు ఒప్పందం ఈ ఏడాది చివరాఖరుకంటే ముందే జరిగే అవకాశం లేకపోవచ్చు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతనగల సిసిఎస్ (భద్రతపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ కమిటీ) కూడా ఈ డిఎసి ఆమోదానికి తిరిగి తన సమ్మతిని తెలియజేయాల్సి ఉంది. బహుముఖపాత్రలు నిర్వహించే రాఫెల్ యుద్ధ విమానాలు 114 వరకూ అవసరం అవుతాయని పేర్కొంటూ 2019 ఏప్రిల్ నెలలో భారత వైమానికదళం ఒక విజ్ఞప్తి సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. వీటి విలువ 18 బిలియన్ డాలర్లుగా భారత వైమానిక దళం అంచనావేసింది. ఈ మెగా ప్రాజెక్టు కోసం లాక్‌హీడ్ మార్టిన్స్ ఎఫ్—21,బోయింగ్ ఎఫ్/ఎ—18, యూరోఫైటర్ టైఫూన్‌లు ఇతర పోటీదారులుగా ఉన్నారు. భారత యుద్ధ విమానాలు నడిపేందుకు స్క్వాడ్రన్ లీడర్స్‌ను అధికారికంగా 42 మందిని నియమించుకోవాలని భావించగా వాస్తవిక సంఖ్య మాత్రం కేవలం 31 మాత్రమే ఉంది. ఈ దశలో కొత్త యుద్ధ విమానాలను రక్షణశాఖ సేకరిస్తోంది. దాదాపు 13 సంవత్సరాల తర్వాత బహుముఖంగా యుద్ధభూమిలో పనిచేసే విమానాలను సేకరించే ప్రక్రియను రక్షణశాఖ పూర్తిచేసింది. 2015లో ఫ్రాన్స్—భారత్ ప్రభుత్వాలమధ్య ఒప్పందం కింద 36 రాఫెల్ విమానాల సేకరణకు మోదీ ప్రకటన చేశారు. ఇప్పుడు భారత వైమానిక దళం కొత్త ఆర్డరు పెట్టింది. వీటిని సేకరించడం ద్వారా భారత గగనతలపోరాట పటిమ ఇబ్బడిముబ్బడిగా పెరుగుతుందని రక్షణమంత్రిత్వశాఖ ప్రకటించింది.

తెలంగాణా ప్రభుత్వము

భూ సేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి ఖమ్మం వారి రూఢీ ప్రకటన

ఫారం - 7

(చూడుము సబ్ రూల్ 1 రూల్ - 25, సెక్షన్ - 19(1) చట్టము - 30/2013)

జిల్లా గెజిట్ నెం. A3/16/2026 తేది: 10.02.2026

కలెక్టర్ ఫైల్ నెం. జి1/1027/2018 తేది: 10.02.2026

భూ.సే. అధికారి ఫైల్ నెం. C1/4690/2025 తేది: 06.02.2026

తెలంగాణా ప్రభుత్వం / కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్, ఖమ్మం ఆదేశానుసారం ఖమ్మం జిల్లా, ఖమ్మం (అర్బన్) మండలంలో **ధంసలాపురం** గ్రామములో గల విస్తీర్ణం **1210 చదరపు గజాలు** ఈ దిగువ చూపిన భూమి, ప్రజా ప్రయోజానార్థం అనగా కొండపల్లి నుండి ఖాజీపేట వరకు **3వ రైల్వేలైన్ విద్యుద్దీకరణ** కొరకు భూమి అవసరమైయున్నదని భావించినైనది.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లా ఖమ్మం (అర్బన్) మండలంలో **ధంసలాపురం** గ్రామములో భూమి విస్తీర్ణం **1210 చదరపు గజాలు** భూమి ఈ క్రింది అనుబంధంలో వివరించిన ప్రకారం పైన తెలిపిన ప్రాజెక్ట్ నిర్మాణమునకు అవసరమైనందున రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారి చేయనైనది.

షెడ్యూల్

గ్రామము: ధంసలాపురం మండలం: ఖమ్మం (అర్బన్) జిల్లా: ఖమ్మం

| క్ర.సం. | సర్వే నం. | [illegible] | భూమి వర్గం (పట్టా/ ప్రభుత్వ/ ఇనాం) | భూమి రకం | భూ సేకరణ చేయు విస్తీర్ణం (చ.గజాలు) | భూమి పట్టాదారు / తండ్రి పేరు లేదా భర్త పేరు | [illegible] | హద్దులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 15/1/2 | | పట్టా | మెట్ట | 40 | నర్సింశెట్టి సావిత్రి, W/o నాగేశ్వర రావు | లేవు | తూ: 75 / ప: గ్రామం, ఉ: 16 / ద: 23, 14 |
| 2 | 15/1/2 | | పట్టా | మెట్ట | 45 | రోడియా ప్రభాకర్, S/o రామయ్య | లేవు | తూ: 75 / ప: గ్రామం, ఉ: 16 / ద: 23, 14 |
| 3 | 15/1/2 | | పట్టా | మెట్ట | 203 | బండారు లక్ష్మి , W/o లక్ష్మ య్య | లేవు | తూ: 75 / ప: గ్రామం, ఉ: 16 / ద: 23, 14 |
| 4 | 15/1/2 | | పట్టా | మెట్ట | 22 | సరియాల యాదయ్య, S/o తిరపతయ్య | లేవు | తూ: 75 / ప: గ్రామం, ఉ: 16 / ద: 23, 14 |
| 5 | 15/1/2 | | పట్టా | మెట్ట | 152 | నర్సింశెట్టి పుష్పవతి, W/o లక్ష్మి నారాయణ | లేవు | తూ: 75 / ప: గ్రామం, ఉ: 16 / ద: 23, 14 |
| 6 | 15/1/2 | | పట్టా | మెట్ట | 33 | శీలం హేమలత, W/o రమేష్ బాబు | లేవు | తూ: 75 / ప: గ్రామం, ఉ: 16 / ద: 23, 14 |
| 7 | 15/1/2 | | పట్టా | మెట్ట | 110 | CC రోడ్డు | లేవు | తూ: 75 / ప: గ్రామం, ఉ: 16 / ద: 23, 14 |
| 8 | 16/1/2 | | పట్టా | మెట్ట | 8 | నర్సింశెట్టి పుష్పవతి, W/o లక్ష్మి నారాయణ | లేవు | తూ: 74/ ప: గ్రామం, ఉ: 17 / ద: 15 |
| 9 | 16/1/2 | | పట్టా | మెట్ట | 200 | శీలం హేమలత, W/o రమేష్ బాబు | లేవు | తూ: 74 / ప: గ్రామం, ఉ: 17 / ద: 15 |
| 10 | 16/1/2 | | పట్టా | మెట్ట | 22 | జక్కుల లక్ష్మీ బాయమ్మ, W/o వెంకట్‌రావు | లేవు | తూ: 74 / ప: గ్రామం, ఉ: 17 / ద: 15 |
| 11 | 16/1/2 | | పట్టా | మెట్ట | 60 | యన్. పద్మ, W/o మల్లయ్య | లేవు | తూ: 74 / ప: గ్రామం, ఉ: 17 / ద: 15 |
| 12 | 16/1/2 | | పట్టా | మెట్ట | 182 | సాంగోజు రామ చంద్ర చారి, W/o బ్రహ్మయ్య | లేవు | తూ: 74 / ప: గ్రామం, ఉ: 17 / ద: 15 |
| 13 | 16/1/2 | | పట్టా | మెట్ట | 50 | శర్యాల పద్మ, W/o శ్రీనివాస రావు | లేవు | తూ: 74 / ప: గ్రామం ఉ: 17 / ద:15 |
| 14 | 16/1/2 | | పట్టా | మెట్ట | 10 | బండారి ఏడుకొండలు, S/o నర్సయ్య | లేవు | తూ: 74 / ప: గ్రామం ఉ: 17 / ద: 15 |
| 15 | 16/1/2 | | పట్టా | మెట్ట | 73 | CC రోడ్డు | లేవు | తూ: 74 / ప: గ్రామం ఉ: 17 / ద: 15 |
| మొత్తం (చదరపు గజాలలో) | | | | | 1210 | | | |

భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం - 2013 (నెం.30/2013) లోని 15 ప్రకారం పై భూ సేకరణ పై ఎటువంటి అభ్యంతరములు నమోదు కాలేదు. కావున రూఢీ ప్రకటన(డిక్లరేషన్) జారి చేయనైనది. భూసేకరణ కారణంగా ఎవరూ నిర్వాసితులు కానందున పునరావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూ సేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్ట్ నిర్మాణముకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

ఆ పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలో కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్, ఖమ్మం మరియు భూసేకరణ అధికారి & రెవెన్యు డివిజనల్ అధికారి, ఖమ్మం వారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సం/- భూ సేకరణ అధికారి/ రెవెన్యూ డివిజనల్ అధికారి ఖమ్మం

సం/- అదనపు కలెక్టర్ ఖమ్మం

సం/- జిల్లా కలెక్టర్ ఖమ్మం

DIPR RO NO. 1117/LA/PP/Advt/Pub/2025-26

# పని ప్రదేశంలో..'కుల వివక్షా?

రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే

ఒడిశా అంగన్‌వాడీ కేంద్రంలో 'కుక్'ను బహిష్కరించడంపై ఆవేదన



**న్యూఢిల్లీ :** పని ప్రదేశాలలో కులవివక్షపై సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే గురువారం ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవల ఒడిశాలో ఒక నిర్దిష్ట వర్గానికి చెందిన సభ్యులు దళిత అంగన్‌వాడీ వర్కర్ వండిన ఆహారాన్ని తిననివ్వకుండా నిరాకరించిన సంఘటనను ఖర్గే ఉటంకించారు.మల్లికార్జున్ ఖర్గే ఎగువసభలో జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారు. 21వ శతాబ్దంలో మనం సామాజిక అభివృద్ధి, సాంఘిక సంస్కరణలు, హిందువుల ఐక్యత గురించి మాట్లాడేటప్పుడు ఒడిశాలోని అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్‌కమ్‌వంటమనిషిగా ఒక దళిత మహిళ వండిన ఆహారాన్ని ఒక నిర్దిష్ట సామాజికవర్గానికి ప్రజలు తమ పిల్లలు తినడానికి నిరాకరించారని, ఆ మహిళ గతమూడు నెలలుగా బహిష్కరించబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రంఅనేది పిల్లల శారీరక పునాది అని ప్రతిపక్షనేత చెప్పారు. ఒకవేళ అలాంటి జాతి వివక్ష అక్కడ ఉన్నట్లయితే , అది సహజంగానే ఆ పిల్లల పెరుగుదలను ప్రభావితం చేస్తుందని అన్నారు. ఇటువంటి సంఘటనలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఎ ప్రకారం అందించబడిన విద్యాహక్కును ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పనిప్రదేశాలలో కులవివక్షత వ్యక్తం అవుతున్న సమాచారం కూడా అందుతోందని ఖర్గే వివరించారు. దర్యాప్తు జరిగి ఉంటే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నివారించబడేవన్నారు. మల్లికార్జున్ ఖర్గే ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాలలో చోటుచేసుకున్న సంఘటనలను కూడా ఉదహరించారు. కొన్ని సంవత్సరాల క్రితం మధ్యప్రదేశ్‌లో ఒక ఆదివాసీ వ్యక్తిపై ఓ వ్యక్తి మూత్ర విసర్జన చేసిన సంఘటనను గుర్తు చేశారు. ఆయన మాట్లాడుతూ గత ఏడాది గుజరాత్‌లో కుల వివక్షత కారణంగా ఒక దళిత అధికారి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ఉదహరించారు.ఈ కులవివక్ష సంఘటనలు కేవలం సామాజిక, రాజకీయ జీవితాలకే పరిమితం కాలేదని, పని ప్రదేశాలలో కూడా వ్యాపించిందన్నారు. ఈ స్థితి ప్రజల గౌరవం, కెరీర్ పురోగతి, వ్యక్తిగత భద్రతను కూడా ప్రభావితం చేస్తుందని మల్లికార్జున్ ఖర్గే తెలియజేశారు. ఏ అధికారిపైన అయినా ఇలాంటి కులవివక్ష చూపించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,15, 17లను కూడా ఉల్లంఘించడమేనన్నారు. ఇలాంటి విషయాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని, ఇలాంటి సంఘటనలపై సకాలంలో దర్యాప్తు చేపట్టి తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాహుల్‌పై ప్రివిలేజ్ నోటీసిస్తాం : రిజిజు

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై తప్పుడు, నిరాధారమైన ఆరోపణలు చేశారని విమర్శించారు. అలాగే సభను తప్పుదారి పట్టించినందుకు విపక్షనేతపై ప్రివిలేజ్ నోటీసు ఇస్తామని తెలిపారు. 'సభను తప్పుదారి పట్టించినందుకు, ప్రభుత్వం, ప్రధాని మోదీపై నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు విపక్ష నేత రాహుల్ గాంధీపై మేము ప్రివిలేజ్ నోటీసు దాఖలు చేయబోతున్నాం. లోక్‌సభ, రాజ్యసభలో విధానపరమైన ప్రవర్తనకు చాలా స్పష్టమైన నియమాలు ఉన్నాయి. ఒక ఎంపి మరొక ఎంపిపై తీవ్రమైన ఆరోపణలు చేయాలని అనుకున్నప్పుడు ముందుగా నోటీసు ఇవ్వాలి. ప్రధాని మోదీ దేశాన్ని, దేశ ప్రయోజనాలను అమ్మేశారని చెబుతూ రాహుల్ తప్పుడు ఆరోపణలు చేశారు. అలాగే కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీపై ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే రాహుల్ తీవ్రమైన ఆరోపణ చేశారు' అని కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.



**రాహుల్ గాంధీపై 'సబ్‌స్టాంటివ్ మోషన్' దాఖలు చేశా : దూబే**

కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై 'సబ్‌స్టాంటివ్ మోషన్' దాఖలు చేశానని ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయనను జీవితాంతం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే డిమాండ్ చేశారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో పిటిఐతో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు సోరోస్ ఫౌండేషన్, యుఎస్ఎఐడి, ఫోర్డ్ ఫౌండేషన్‌తో చేతులు కలిపి విదేశాలను ఎలా సందర్శిస్తారో, భారత వ్యతిరేక అంశాలతో 'కుట్ర' చేస్తారో తన నోటీసులో పేర్కొన్నట్లు దూబే తెలిపారు.

## బంగారం చోరీ దర్యాప్తులో తాజా నమూనాల సేకరణ కోసం..
# శబరిమల చేరుకున్న 'సిట్'

**పథనంథిట్ట (కేరళ) :** శబరిమల ఆలయంలోని కళాఖండాల నుంచి బంగారం చోరీకి గురైందన్న ఆరోపణలపై గురువారం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) శాస్త్రీయ విశ్లేషణ కోసం తాజా నమూనాల సేకరణలో భాగంగా గురువారం కొండ మందిరానికి చేరుకుంది. ఈ విషయాన్ని పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఈ సిట్ బృందానికి నేతృత్వం వహించిన ఎస్‌పి ఎస్,శశిధరన్ శబరిమలలోని బేస్ క్యాంప్ 'పంప'కు ఉదయం చేరుకుంది. ఆ తర్వాత మధ్యాహ్నం సన్నిధానానికి చేరుకున్నట్లు అధికారులు చెప్పారు. సోమవారం ప్రత్యేక దర్యాప్తు బృందానికి అనుమతిని మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో శాస్త్రీయ విశ్లేషణ కోసం తాజా శాంపుల్స్‌ను సేకరికంచాలని ప్రత్యేక దర్యాప్తు బృందం నిర్ణయించింది. పోలీస్ వర్గాలు తెలిపిన ప్రకారం శబరిమల దేవాలయం నెలవారీ పూజను గురువారం సాయంత్రం 5 గంటలకు తెరువనుంది. కాగా షెడ్యూల్ ప్రకారం...ఫిబ్రవరి 17న రాత్రి 11గంటలకు మూసివేయనున్నది. సన్నిధానంలో వివిధ పూజల తర్వాత ఆలయం మూసివేసిన అనంతరం ప్రత్యేక దర్యాప్తు బృందం నమూనాలను సేకరిస్తుందని భావిస్తున్నారు. శ్రీ కోవిల్ దాని పిల్లర్లలోని బంగారుపూతతో కప్పబడిన కళాఖండాలను తొలగించడానికి లీగల్ మెట్రోలజీ డిపార్ట్‌మెంట్, ది ఫోరెన్సిక్ లేబరేటరీ, నైపుణ్యం కలిగిన కళాకారులు ప్రత్యేక దర్యాప్తు బృందానికి సహాయం చేయనున్నట్లు అధికారులు చెప్పారు. ద్వారపాలక (సంరక్షక దేవత) విగ్రహ ప్లేట్లు, శ్రీ కోవిల్ తలుపు చట్రాల నుండి బంగారం చోరీకి గురయిందన్న ఆరోపణలకు సంబంధించిన రెండు కేసులను సిట్ దర్యాప్తు చేస్తోంది. మొదట్లో ఉన్న బంగారం పరిమాణం, ఆ తర్వాత ఉన్న బంగారం పరిమాణం ఖచ్చితత్వం, నిష్పాక్షికతతో అధునాతన శాస్త్రీయ విశ్లేషణను స్థాపించడం అనివార్యమని ప్రత్యేక దర్యాప్తు బృందం కేరళ హైకోర్టు ముందు సమర్పించింది. ఉపరితల మూలక నిర్మాణాన్ని నిర్ణయించడానికి, ఎక్స్‌రే ఫ్లోరోసెన్స్ స్పెక్ట్రోస్కోపీ (ఎక్స్‌ఆర్ఎఫ్), అల్ట్రా ట్రేస్ ఇంప్యూరిటీ, ఎలిమెంట్ ప్రొఫిల్లింగ్ , ఇండక్టివ్‌లీ కపుల్ ప్లాస్మా మాస్ స్పెక్ట్రోమెట్రీ (ఐసిపిఎంఎస్), అలాయ్ కాంపోజిషన్, మెటలర్జికల్ యూనిఫార్మిటీని విశ్లేషించడానికి ఆప్టికల్ ఎమిస్సన్ స్పెక్ట్రోస్కోపీ (ఒఇఎస్) నిర్వహించాలని ఇది ప్రతిపాదించింది. ప్రత్యేక పరీక్షలు నిర్వహించడానికి మంబయ్‌లోని భాభా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్, జెంషెడ్‌పూర్‌లోని నేషనల్ మెటలర్జికల్ లేబరేటరీ, హైదరాబాద్‌లోని డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీ సహా ప్రఖ్యాత జాతీయ పరిశోధనా సంస్థలు, ప్రయోగశాలలను అవసరాల పట్ల కేంద్రం సంప్రదించినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం కోర్టుకు తెలియజేసింది. అధునాతన ఫోరెన్సిక్, మెటలర్జికల్ పరీక్ష చాలా అవసరమని, ఈ ఫలితాలు ప్రాసిక్యూషన్ కేసుకు పునాదిగా నిలుస్తాయని, ఈ విషయంలో కోర్టు సంతృప్తి చెందిందని పేర్కొంది.

# కార్పొరేట్ బుజ్జగింపు బడ్జెట్



రాజ్యసభలో సిపిఐ ఎంపి సందోష్ కుమార్

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026—24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ బిజెపి వర్గ పక్షపాతం, కార్పొరేట్ బుజ్జగింపు రాజకీయాలను, ప్రతీకార వివక్షతను, సమాఖ్యస్ఫూర్తికి అన్యాయాన్ని బహిర్గతం చేస్తోందని సిపిఐ రాజ్యసభ సభ్యులు పి.సందోష్ కుమార్ విమర్శించారు. రాజ్యసభలో గురువారం బడ్జెట్‌పై జరిగిన సాధారణ చర్చలో ఆయన పాల్గొంటూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా బిజెపి కార్పొరేట్ అనుకూల, కేరళ వ్యతిరేక ఎజెండాను బయటపెట్టిందని అన్నారు. పేదలు పేదలుగా మారుతుండగా, అదానీ వంటి కార్పొరేట్ సంస్థల సంపద అనేక రెట్లు పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ వెనుక మోదీ పాలన నిజమైన ప్రాధాన్యతలను స్పష్టంగా వెల్లడించిందని వ్యాఖ్యానించారు. కేరళ పట్ల నిరంతరం, ఉద్దేశపూర్వక నిర్లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. 'చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సర్దుబాటు ప్యాకేజీని మంజూరు చేయలేదు. పార్లమెంటులో కేంద్ర ఆరోగ్య మంత్రి హామీ ఇచ్చినప్పటికీ ఎయిమ్స్ మంజూరు కాలేదు. కేరళ హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టును డిమాండ్ చేసింది, కానీ ప్రతిగా తాబేలు మార్గాన్ని ఇచ్చింది, ఇది రాష్ట్ర అభివృద్ధి అవసరాల పట్ల కేంద్రం యొక్క తిరస్కార వైఖరిని ప్రతిబింబిస్తుంది.' అని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలపునరావాసం కూడా సిగ్గు లేకుండా రాజకీయం చేస్తున్నారని, కేరళ ప్రజలు, ఎల్‌డిఎఫ్‌పై రాజకీయ ప్రతీకారం కారణంగా కేంద్ర ప్రభుత్వం చూరల్మల—మెప్పాడి కొండచరియలు విరిగిపడిన బాధితులను శిక్షించిందన్నారు.

# మద్దతు ధర, రైతు రుణమాఫీపై..

## సిఎం సిద్ధతో ఎస్‌కెఎం మోర్చా భేటీ

**బెంగళూరు:** కనీస మద్దతు ధర, రైతు రుణమాఫీపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సంయుక్త కిసాన్ మోర్చా ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కోరింది.గురువారం బెంగళూరులో కిసాన్ సంయుక్త మోర్చా కన్వీనర్ జగ్జిత్ సింగ్ దల్లేవాల్, కో కన్వీనర్ కురుబర శాంతకుమార్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారు రైతుల ముఖ్యమైన డిమాండ్లు నెరవేర్చడానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మెమోరాండం సమర్పించారు. రైతులకు కనీస మద్దతు ధర, రుణామాఫీపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో చర్చించారు. మెమోరాండంలో వ్యవసాయ సంక్షోభంపై కిసాన్ సంయుక్త మోర్చా ఆందోళన లేవనెత్తింది. ఇటీవల కాలంలో కేంద్రంలోని ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశాయని, దేశవ్యాప్తంగా 4లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం వెన్నెముక అని, కోవిడ్ సమయంలో అన్ని సెక్టార్లు మూతపడినా..వ్యవసాయం రంగం మాత్రం 3.6 శాతం వృద్ధి సాధించిందన్నారు.

SHRIRAM Finance **వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీనపరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించబడినది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS03UC 0617 | SUVARNA MINES | MAN CLA 25.250 FRT-T | 2017 |
| 2 | TG03T 0639 | ANUSHA PARIKI | EICHER PRO 2118 BS6 FBT | 2024 |
| 3 | TS09EV 0223 | ASHWINI GUMMADI | I20 1.4 L ASTA DIESEL 5 SEATER | 2017 |
| 4 | AP31TH 8989 | CHINTHAKINDI HARIKA | AL VIKING FBV-P | 2014 |
| 5 | TS24T 2759 | RAVI BONTHA | TATA LPK 2518 -FBT | 2018 |

AUCTION DATE : 14-02-2026

VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL

గమనిక : వేలం తేది ప్రకటన నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును

SHRIRAM FINANCE LIMITED

D.No:5-11-503 & 504, Kandakatla Gateway 3rd floor, KUC X Road, Hanamkonda - 506009. Cell : 9849955900 & 9573787776

# మోదీ ప్రభుత్వం మొండితనం, మూర్ఖత్వం విడనాడాలి

ప్రధాని నరేంద్రమోదీ నిరంకుశ ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తూ, పెట్టుబడిదారులకు ఊడిగం చేసేందుకు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాల అమలును నిలుపు చేసి, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా 30కోట్లమందికి పైగా కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు, వివిధ ప్రభుత్వ సంస్థలకు చెందిన వైట్‌కాలర్ ఉద్యోగులు గురువారం నిర్వహించిన సార్వత్రిక సమ్మె అభూతపూర్వం. 2019, 2020 సంవత్సరాల్లో ఆమోదించిన ఈ కోడ్‌లను నిరసిస్తూ, వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 10 కేంద్ర ట్రేడ్ యూనియన్‌ల జాతీయవేదిక పిలుపుతో ఇప్పటికి ఐదుసార్లు నిర్వహించిన సార్వత్రిక సమ్మెలకన్నా తాజా సమ్మె పరిధిలో, విస్తృతిలో విలక్షణమైంది. ఇది అన్ని రకాల శ్రామికుల్లో ఈ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక ఒంటెత్తు పోకడ విధానాలను వ్యతిరేకించాలని గూడుకట్టుకున్న అసంతృప్తిని ప్రతిబింబించింది. పారిశ్రామిక కార్మికులతోపాటు బ్యాంకులు, బీమా, బొగ్గు, విద్యుచ్ఛక్తి, డిఫెన్స్, రవాణా ఉద్యోగులతోపాటు కేంద్రప్రభుత్వ స్కీంవర్కర్స్, గిగ్-ప్లాట్‌ఫాం శ్రామికులు సహా, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్న ఈ విజయవంతమైన సమ్మె నరేంద్ర మోదీ ప్రభుత్వానికి తీవ్రమైన హెచ్చరిక. కార్మికసంఘాలు విత్తన, విద్యుచ్ఛక్తి బిల్లులు, అణుశక్తి ప్రైవేటీకరణ ప్రతిపాదనల రద్దుతోపాటు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణను డిమాండ్ చేస్తున్నాయి. రైతు సంఘాలకు ప్రాతినిధ్యం వహించే సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సమ్మెకు తోడ్పాటు ప్రకటించటంతోపాటు, ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, తాజాగా ముందుకు తెచ్చిన ముసాయిదా విత్తనాల బిల్లును, ముసాయిదా విద్యుచ్ఛక్తి చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మల దగ్ధం వంటి నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. దీనితో ప్రభుత్వానికి వ్యతిరేకంగా శ్రామికజీవుల నిరసన పరిధి విస్తృతమైంది. కార్మిక-కర్షక ఐక్యత కార్యాచరణలో ప్రతిఫలించింది.

బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ బిఎంఎస్ మినహా ఎఐటియుసి, సిఐటియు, ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్ తదితర 10కేంద్ర టియులు కార్మికోద్యమాన్ని ఐక్యంగా నడుపుతున్నాయి. కర్షకులతో సమన్వయం నెరపుతున్నాయి. బిఎంఎస్ సైతం ఇందులో చేరకపోయినా కోడ్‌లలో తాము వ్యతిరేకిస్తున్న అంశాలను వివరిస్తూ కేంద్ర కార్మిక మంత్రికి మెమొరాండం సమర్పించింది.

స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా కార్మికవర్గం తమ హక్కుల సాధనకై ఎన్నో సమ్మెలు చేబట్టింది. పోలీసు చిత్రహింసలను అనుభవించింది. ప్రాణాలు సైతం త్యాగం చేసి కొన్ని చట్టాలు సాధించుకుంది. స్వాతంత్ర్యం తర్వాత నెహ్రూ ప్రభుత్వం జస్టిస్ గజేంద్ర గడ్కర్ ఛైర్మన్‌గా ఏర్పాటు చేసిన తొలి లేబర్ కమిషన్ చేసిన సిఫార్సుల ప్రకారం కొన్ని చట్టాలు వచ్చాయి. రాజ్యాంగం ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా ఆ చట్టాలు తెచ్చారు. వాజ్‌పేయి ప్రభుత్వకాలంలో ఏర్పాటైన రెండవ లేబర్ కమిషన్ తొలి కమిషన్ సిఫారసులను వదిలిపెడుతూ సిఫారసులు చేసింది. అయితే ట్రేడ్ యూనియన్‌ల తీవ్రమైన ప్రతిఘటన కారణంగా అవి చట్టరూపం దాల్చలేదు. 1991లో ప్రపంచీకరణ ప్రవేశించాక కేంద్రప్రభుత్వాలు పెట్టుబడిదారులు, బహుళజాతి కార్పొరేషన్‌లకు అనుకూలంగా కొన్ని చట్టాలు తెచ్చాయి. 2014 లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలు వేగం పుంజుకున్నాయి. ప్రపంచబ్యాంక్, ఐఎంఎఫ్ ఆదేశించినట్లు పెట్టుబడులను ఆకర్షించేందుకు 'వ్యాపారాల సులభతరం' పేరుతో కార్మికుల హక్కులను హరించే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటిని నాలుగు కోడ్‌లుగా కొత్త చట్టాలు తెచ్చింది. వాటిని నోటిఫై చేసి వచ్చే ఏప్రిల్ నుంచి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నది.

2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలంటున్న ప్రభుత్వానికి మూర్ఖత్వంతో పాటు ఇంగితజ్ఞానం కూడా అవసరం. 30 కోట్లమందికి పైగా శ్రామికులను అణచివేసి సాధించే వికాసం ఎవరికోసం? విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకోసమేకదా? అదే జరిగితే అభివృద్ధి గణాంకాల్లో ఉంటుంది కాని ప్రజల జీవితాల్లో ఉండదు. అసమానతలు పెచ్చుపెరిగి అసంతృప్తి, అలజడులు పెచ్చరిల్లుతాయి. ప్రజల వాణికి స్పందించేదే ప్రజాస్వామ్య ప్రభుత్వమవుతుంది. అందువల్ల మోదీ ప్రభుత్వం మూర్ఖత్వం, మొండితనం విడనాడి కార్మిక, రైతు సంఘాలతో చర్చించి సామరస్య పూర్వక అంగీకారం సాధించాలి. అప్పుడే అభివృద్ధికి అర్థం ఉంటుంది. తాజా సమ్మె నుంచి ప్రభుత్వం గుణపాఠాలు తీసుకోకపోతే తర్వాత చింతించవలసి వస్తుంది.



## సమ్మె రోజే ఈ బిల్లా?

దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్న రోజే పారిశ్రామిక సంబంధాల కోడ్ సవరణ బిల్లును తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటో అర్థమవుతోంది. ఎంతో కాలం పోరాడి సాధించిన హక్కులను నాలుగు కోడ్‌ల పేరుతో తొలగించారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పని గంటల పరిమితి లేకుండాపోతుంది. కార్మికులు రోడ్డెక్కారు. కానీ, కేంద్ర ప్రభుత్వం వారి మాట వినడం లేదు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి.

- లోక్‌సభలో సిపిఐ ఎంపి వి.సెల్వరాజ్



# బహుముఖ ప్రజ్ఞాశాలి సరోజినీ నాయుడు

అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభల తొలి మహిళా అధ్యక్షురాలు, స్వతంత్ర భారత తొలి మహిళా గవర్నర్, కవయిత్రి, గాన కోకిల, స్వాతంత్ర్య సమరంలో గళమెత్తిన మహిళా శిరోమణి, ధైర్యానికి ప్రతీక, దేశభక్తికి మారుపేరు అయిన బహుముఖ ప్రజ్ఞాశాలి సరోజినీ నాయుడు కీర్తి భరతమాత చరిత్ర పుటల్లో పదిలంగా ఉన్నది. 13 ఫిబ్రవరి 1879 రోజు హైదరాబాదులో విద్యాధికులైన డా:అఘోరనాథ్ చటోపాధ్యాయ, వరదా దేవి దంపతులకు జన్మించిన సరోజినీ చటోపాధ్యాయ చిన్నతనం నుంచే కార్యదక్షత, పట్టుదల, విద్యలో మక్కువ, ఇంగ్లీష్‌లో పట్టుకలిగి పదకొండవ ఏటనే అనర్గళంగా ఆంగ్లం మాట్లాడి ఆశ్చర్యాన్ని కలిగించింది. సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్‌లో విద్యను అత్యున్నత శ్రేణిలో పూర్తి చేసిన తర్వాత మద్రాసు యూనివర్సిటీలో మెట్రిక్యులేషన్ పూర్తిచేసి చురుకైన విద్యార్థినిగా మన్ననలు పొందింది.

**చదువుల్లో మేటి, ఆంగ్ల సాహిత్యంలో ఘనాపాటి, సమరంలో ఆడ పులి:**

13వ ఏటనే సరోజినీ నాయుడు 'సరోవరాణి' అనే పుస్తకం రచించి రచయిత్రిగా తన ప్రస్థానం ప్రారంభించింది. ఆమెలోని మేధో సంపత్తిని గుర్తించిన నాటి నిజాం నవాబు రూ:4,200/–స్కాలర్‌షిప్‌ను ఇచ్చి విదేశీ చదువులకోసం లండన్ కింగ్స్ కళాశాల, గిర్టన్ కళాశాల్లో చేరి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో ఉన్నత చదువులను పూర్తి చేయడానికి పంపడం సంతోషదాయకం. ప్రముఖ బ్రిటీష్ ఆంగ్ల భాషావేత్తలు అబ్బురపడే విధంగా ఆంగ్లంలో కవిత్వం రాసిన సరోజినీ నాయుడు కాల విహంగం(బర్డ్ ఆఫ్ టైమ్), స్వర్గ ద్వారం (ది గోల్డెన్ త్రిషోల్డ్, విరిగిన రెక్కలు (ది బ్రోకెన్ వింగ్స్)) లాంటి ప్రఖ్యాత కావ్యాలు రచించి తన సత్తా చాటుకున్నారు. 1898లో విదేశీ విద్య పూర్తి చేసుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సరోజినీ నాయుడు శ్రీ ముత్యాల గోవిందరాజులు నాయుడును కందుకూరి వీరేశలింగం పంతులు సమక్షంలో కులాంతర వివాహమాడింది. కులం, మతం, ధనం లాంటి అంశాలను విభేదించిన సరోజినీ నాయుడు సమానత్వ భావనను నాడే ప్రచారం చేసారు. వారి సుసంపన్న దాంపత్యం ఫలితంగా ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు జన్మించారు. పిల్లలకు తల్లిగా, కుటుంబానికి పెద్దగా ఉన్న సరోజినీ నాయుడు వలస పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నది. 1906లో మహిళా విద్య ప్రాధాన్యాన్ని దేశమంతా ప్రచారం చేసి నాటి స్వాతంత్ర్య సమర యోధుల దృష్టిని ఆకర్షించగలిగారు. అవిశ్రాంతంగా దేశమంతా తిరిగి ఉపన్యాసాలతో ప్రజల్లో దేశ భక్తిని జాగృతం చేయడంలో సఫలం అయ్యింది. తన ఆరోగ్యాన్ని పణంగా పెట్టి స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొనడంతో గుండె జబ్బుతో అనారోగ్యం పాలు అయింది. లండన్‌లో చికిత్స తీసుకొంటున్న సమయంలో జలియన్ వాలా బాగ్ మారణకాండ జరగడంతో చలించిపోయి, భారత్‌కు తిరిగి వచ్చి నాటి పంజాబ్ గవర్నర్ డయ్యర్ రాక్షస ప్రవృత్తికి వ్యతిరేకంగా గళం ఎత్తింది.

15 ఆగష్టు 1947 రోజు స్వాతంత్ర్యం పొందిన తర్వాత యుపి గవర్నర్‌గా సరోజినీ నాయుడు విశిష్ట సేవలు అందించింది.. తానే దేశంగా, దేశమే తన గుండెగా భావించినా మహోన్నత మహిళా చైతన్య స్ఫూర్తి దేశ ప్రజలకు రాజకీయ, సాంఘీక, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో అనితర సాధ్యమైన మానవీయ సేవలను స్వచ్ఛందంగా అందించింది. తన జీవితాన్ని భరతమాత సేవలో అర్పించిన సరోజినీ నాయుడు 02, మార్చి 1949 రోజు లక్నోలో తుదిశ్వాస విడిచి దేశాన్ని కన్నీటి సంద్రంలో ముంచెత్తింది. తన హైదరాబాదు నాంపల్లి సమీప నివాసమైన గోల్డెన్ త్రిషోల్డ్ హైదరాబాదు యూనివర్సిటీకి అప్పగించడం విశేషం. మన హైదరాబాదు ముద్దు బిడ్డ, నైటింగేల్ ఆఫ్ ఇండియా, తొలి తరం సాహస మహిళ సరోజినీ నాయుడు త్యాగమయ జీవితం నేటి యువతకు నిత్యం ప్రేరణగా నిలవాలని కోరుకుందాం.

*(13 ఫిబ్రవరి సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా)*

# భారత మార్కెట్ తలుపులు అమెరికాకు బార్లా

ఆర్.సూర్యకుమార్

భారతదేశం – అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం దౌత్యపరమైన పురోగతిగా, పెరుగుతున్న భారతదేశ ఆర్థిక ఉత్థానానికి రుజువుగా మన దగ్గర ప్రచారం చేయబడింది. వాస్తవానికి, వాషింగ్టన్‌తో భారతదేశ సంబంధాలలో వాణిజ్యం, భద్రత, సార్వభౌమాధికారం ఎలా తిరిగి క్రమబద్ధీకరిస్తున్న నిర్ణయాత్మక మార్పును ఇది సూచిస్తుంది. ఈ ఒప్పందం పైకి సుంకాల ఉపశమనాన్ని అందిస్తున్నా, లోపల లోతైన పునఃవ్యవస్థీకరణ దాగి ఉంది. ఇది అమెరికన్ మార్కెట్‌కు షరతులతో కూడిన అవకాశం కల్పించే విధాన స్వయంప్రతిపత్తి, నియంత్రణ పరిధి, వ్యూహాత్మక వెసులుబాటును అందిస్తుంది.

భారతదేశానికి సుంకాల ఉపసంహరణ, అమెరికా సుంకాల వ్యూహాత్మక లాభాలు అని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) ఈ చట్రాన్ని నిర్మొహమాటంగా వివరించింది. ఆ సూత్రీకరణ ఒప్పందం మూలం వద్ద అసమానతను తెలియజేస్తుంది.

అత్యంత స్పష్టమైన ఫలితం ఏమిటంటే, రష్యాతో ఇంధన సంబంధాలకు అనుసంధానించిన భారతదేశం వాణిజ్య వ్యవహారంపై అమెరికా కార్యనిర్వాహక ఆదేశాల కింద విధించబడిన శిక్షాత్మక సుంకాలను వెనక్కి తీసుకోవడం. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ 14329 కింద విధించబడిన అదనపు 25శాతం సుంకాన్ని తొలగించాలనే వాషింగ్టన్ నిర్ణయం దౌత్య విజయంగా ఉత్సవాలు జరుపుకుంటున్నారు. అయినప్పటికీ ఈ ఉపశమనం సరళీకరణ లేదా పరస్పర సహకారం నుండి ఆవిర్భవించలేదు. ఇది అమెరికా జాతీయ భద్రతా లక్ష్యాలతో భారతదేశం సమన్వయం నుండి ఉద్భవించింది. ముఖ్యంగా, రష్యన్ చమురు దిగుమతుల ను అరికట్టడం, అమెరికా ఇంధన కొనుగోళ్ల వైపు మొగ్గు చూపడం ఇందులో ముఖ్యాంశాలు.



ఒక్క ఉత్పత్తిపై కూడా అమెరికా మోస్ట్ ఫేవర్డ్ నేషన్ (ఎంఎఫ్ఎన్) సుంకాలను తగ్గించలేదు. మరి చేసిందేమిటంటే, చట్టబద్ధత ప్రశ్నార్థకమైన 'ప్రతీకార సుంకాలను' వెనక్కి తీసుకోవడం, దాదాపు 55 శాతం భారతీయ ఎగుమతులపై 50 శాతం నుండి 18 శాతానికి తగ్గించడం. ఫలితంగా వాషింగ్టన్ భారతదేశం నుండి శాశ్వత మార్కెట్ అవకాశాల రాయితీల కోసం దాని స్వంత అసాధారణమైన, బలవంతపు సుంకాల నుండి ఉపశమనం పొందింది. ఇది స్వేచ్ఛా వాణిజ్యం కాదు. ఇది సృష్టించబడిన సమ్మతి.

ఈ చట్రంలో అమెరికా పారిశ్రామిక వస్తువులన్నిటిపై, విస్తృత శ్రేణి వ్యవసాయ ఉత్పత్తులపై భారతదేశం ఎంఎఫ్ఎన్ సుంకాలను తగ్గించడానికి లేదా తొలగించడానికి అంగీకరించింది. వాటిలో చాలావరకు రాజకీయంగా సున్నితమైనవి. వీటిలో అమెరికా ఎగుమతిదారులు పరిమాణం, సబ్సిడీలు, లోతైన దేశీయ మద్దతును ఆస్వాదించే ఆపిల్, నారింజ వంటి తాజా పండ్లు, సోయాబీన్ నూనె, వైన్, స్పిరిట్స్, ట్రీ నట్స్, అలాగే ముడి ఆహార పదార్థాలైన డిడిజిలు, ఎర్ర జొన్నలు, ఇతర ఉత్పత్తులు ఉన్నాయి.

జిటిఆర్ఐ హెచ్చరించినట్లుగా, పండ్లు, తినదగిన నూనెలపై సుంకాల కోతలు భారతీయ రైతులను దెబ్బతీసే అవకాశం ఉంది. అలాగే స్థానికంగా ప్రతిఘటనను రేకెత్తిస్తాయి. భారతీయ నూనెగింజల పెంపకందారులకు మద్దతు ఇవ్వడానికి సోయాబీన్ నూనె మాత్రమే చాలా కాలంగా రక్షించబడింది. ఈ ఒప్పందం ఆటోమొబైల్స్ చుట్టూ నెలకొన్ని అస్పష్టతను తొలగించింది. అమెరికా, ఇయుతో భారతదేశం చేసుకున్న ఎఫ్‌టిఎలో మాదిరిగా సుంకాల కోతలు పరిమితంగా, కోటా బద్ధంగా ఉంటాయా, లేదా అపరిమితంగా ఉంటాయా. రెండోది జరిగితే, భారతదేశం సహజ పర్యావరణ వ్యవస్థపై చిక్కులు తీవ్రంగా ఉండవచ్చు.

భారతదేశ తయారీ ఆకాంక్షలలో కీలకమైన రంగాలైన ఎలక్ట్రానిక్ భాగాలు, స్మార్ట్‌ఫోన్లు, సోలార్ ప్యానెళ్ళపై భవిష్యత్ సుంకాల తొలగింపులు కూడా అంతే ఆందోళనకరంగా ఉన్నాయి. భారతదేశం ప్రపంచ విలువ గొలుసులను అధిరోహించడానికి ప్రయత్నిస్తున్నట్లే ఈ రాయితీలు దేశీయ ఉత్పత్తిని తగ్గించే ప్రమాదం ఉంది. దీనికి విరుద్ధంగా, అమెరికా పూర్తి విచక్షణను నిలుపుకుంది. ఔషధాలు, రత్నాలు, వజ్రాలు, యంత్రాలపై భారత ఎగుమతులకు భవిష్యత్తులో సుంకాల ఉపశమనం దర్యాప్తులు, అనుబంధాలు, కార్యనిర్వాహక సంతృప్తిపై ఆధారపడి ఉంటుంది.

ఈ చట్రంలోని అత్యంత పర్యవసాన అంశం పూర్తిగా సుంకాల వెలుపల ఉంది. సరఫరా గొలుసులపై సహకారం, ఎగుమతి నియంత్రణలు, పెట్టుబడి పరిశీలన, 'తృతీయ పక్షం మార్కెట్ యేతర విధానాలకు' ప్రతిస్పందనలతో సహా అమెరికాతో 'ఆర్థిక భద్రతా అమరికను బలోపేతం చేయడానికి' భారతదేశం అంగీకరించింది. ఈ భాష ఉద్దేశపూర్వకంగా విస్తృతమైనది, లోతైన చొరబాటుతో కూడుకున్నది.

జిటిఆర్ఐ గమనించినట్లుగా, అలాంటి నిబద్ధతలు భారతదేశం ఆర్థిక ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ, రష్యా, చైనాతో సహా తృతీయదేశాలపై అమెరికా ఆంక్షలు, వాణిజ్య చర్యలను ప్రతిబింబించేలా భారతదేశాన్ని బలవంతం చేస్తాయి. భద్రతా కారణాల దృష్ట్యా వాషింగ్టన్ ఒక దేశం నుండి దిగుమతులపై 100 శాతం సుంకాలను విధించినట్లయితే, భారతదేశం కూడా దానిని అనుసరించే అవకాశం ఉంది. అమెరికా ఆంక్షల కింద ఉన్న దేశాలతో లావాదేవీలను పరిమితం చేయాలని భారతదేశంపై ఒత్తిడి కూడా రావచ్చు. అలాగే దాని విదేశీ ఆర్థిక విధానంలోని అంశాలను సమర్థవంతంగా ఔట్‌సోర్స్ చేస్తుంది.

వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి, బహుళ— అనుసంధానాలను చాలాకాలంగా సమర్థించిన దేశానికి, ఇది నిర్మాణాత్మక అడ్డంకిని సూచిస్తుంది. ఈ చట్రంలో ఆర్థిక భద్రత, స్థితిస్థాపకతకు కాదు, అనుసంధానానికి ఒక సాధనంగా మారుతుంది.

ఈ ఒప్పందం భారతదేశ నియంత్రణ వ్యవస్థను అపూర్వమైన బాహ్య ప్రభావానికి కూడా లోను చేస్తుంది. వైద్య పరికరాలపై అమెరికా దీర్ఘకాలంగా ఉన్న ఆందోళనలను సడలించడానికి, ఐసిటి ఉత్పత్తులకు దిగుమతి లైసెన్సింగ్‌ను తొలగించడానికి, ఆరు నెలల్లోపు ఎంచుకున్న రంగాలలో అమెరికన్ ఎగుమతులకు యుఎస్ లేదా అంతర్జాతీయ ప్రమాణాలు అంగీకరించబడతాయో లేదో నిర్ణయించడానికి భారతదేశం కట్టుబడి ఉంది. ఇది పరస్పర గుర్తింపు కాదు. ఇది నియంత్రణ అధీనం.

జిటిఆర్ఐ మలేషియా ఉదంతాన్ని సూచిస్తుంది. ఆ దేశంలో వ్యవసాయ, ఆహార ఉత్పత్తులకు యుఎస్ సర్టిఫికేషన్ దేశీయ పారిశుద్ధ్య, ఆరోగ్య ప్రమాణాలపై ప్రబలంగా ఉంది. వాషింగ్టన్ నుండి పరస్పర రాయితీలు లేకుండా ఇది కొనసాగుతోంది. భారతదేశంలో ఇలాంటి ఫలితాలు వ్యవసాయం, ఆరోగ్యం, భద్రతలో దేశీయ పర్యవేక్షణను బలహీనపరుస్తాయి. ప్రమాణాలను ప్రజా విధాన సాధనాలుగా కాకుండా వాణిజ్య రాయితీలుగా మారుస్తాయి. ఒకసారి అంగీకరించిన తర్వాత, అటువంటి నియంత్రణ పరధిని తిరిగి పొందడం దాదాపు అసాధ్యం.

డిజిటల్ వాణిజ్యం తదుపరి తప్పుగా మారనుంది. ఈ చట్రం రెండు వైపులా 'వివక్షత లేదా భారమైన' డిజిటల్ పద్ధతులను తొలగించడానికి, బిటిఎ కింద బలమైన డిజిటల్ వాణిజ్య నియమాలను ఏర్పాటు చేయడానికి కట్టుబడి ఉంది.

ఆచరణలో డిజిటల్ సేవల పన్నులపై నిషేధాలు, ఎలక్ట్రానిక్ ప్రసారాలపై కస్టమ్స్ సుంకాలపై శాశ్వత మారటోరియం, ప్రపంచ సాంకేతిక సంస్థల దేశీయ నియంత్రణపై పరిమితులు ఉంటాయి. ఇది ఇతర ఒప్పందాలలో అమెరికా డిమాండ్లను ప్రతిబింబిస్తుంది.

మలేషియా ఇప్పటికే ఇలాంటి నిబంధనలను అంగీకరించింది. డిజిటల్ పన్నులు, సరిహద్దు సేకరణ హక్కులు, విదేశీ వేదికల నుండి స్థానిక ఆదాయ సహకారాలను కూడా వదులుకోవడం. భారతదేశం ఈ మార్గాన్ని అనుసరిస్తే, అది డబ్ల్యుటిఒలో దాని దీర్ఘకాలిక స్థానాన్ని బలహీనపరుస్తుంది. బిగ్ టెక్ పన్ను విధించే సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది. భవిష్యత్ డిజిటల్ విధాన పరిధిని తీవ్రంగా తగ్గిస్తుంది.

డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాల ద్వారా పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థకు, ఇది స్వల్ప సమస్య కాదు. ఇది సార్వభౌమాధికారం హృదయానికి తగులుతుంది. ఒప్పందంలో రాజకీయంగా ఉపయోగకరమైనది, కానీ ఆర్థికంగా నమ్మశక్యం కాని అంశం ఐదు సంవత్సరాలలో 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా వస్తువులను కొనుగోలు చేయాలనే భారతదేశం ఉద్దేశ్యాన్ని సూచిస్తుంది. ఇది జరగాలంటే అమెరికా నుండి వార్షిక దిగుమతులు రెట్టింపు కంటే ఎక్కువ, అంటే దాదాపు 45 బిలియన్‌ల నుండి దాదాపు 100 బిలియన్ డాలర్ల వరకు పెంచాల్సి ఉంటుంది.

జిటిఆర్ఐ ఎత్తి చూపినట్లుగా, దూకుడుగా విమానాల కొనుగోళ్లు కూడా ఈ అంతరాన్ని తగ్గించలేవు. భారతదేశం ప్రస్తుతం దాదాపు 200 బోయింగ్ విమానాలను నడుపుతోంది. ఐదు సంవత్సరాలలో ఆ విమానాల సంఖ్యను రెట్టింపు చేయడం అసంభవమైన పరిస్థితి. దాదాపు 60 బిలియన్ల డాలర్లకు చేరుకుంటుంది. అలాంటి నిర్ణయాలు ప్రభుత్వాలు కాకుండా ప్రైవేట్ విమానయాన సంస్థలు తీసుకుంటాయి. ఈ సంఖ్య ఉత్తమ పరిస్థితులలో ఆకాంక్షాత్మకంగా, హీనపరిస్థితులలో ప్రతీకాత్మకం గా కనిపిస్తుంది. ఆర్థిక సాధ్యాసాధ్యాల కంటే రాజకీయ సద్భావనను సూచించడానికి రూపొందించబడింది.

ప్రకటనలో అత్యంత తప్పుదారి పట్టించే అంశం 'మధ్యంతర' అనే పదం. ఈ చట్రం భారతదేశాన్ని వ్యవసాయం, తయారీ, నియంత్రణ, డిజిటల్ విధానం, ఇంధన వనరులు, భద్రతా అమరిక వంటి పథాలలోకి బంధించింది. ఇవి చివరికి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని రూపొందిస్తాయి. భవిష్యత్తు ప్రత్యామ్నాయాలను పరిమితం చేస్తాయి.

జిటిఆర్ఐ పేర్కొన్నట్లుగా ఈ ఒప్పందం వ్యవసాయం, నియంత్రణ, డిజిటల్ వాణిజ్యంపై 'మరిన్ని నిబద్ధతలకు తలుపులు తెరుస్తుంది'. ఒకసారి తెరిచిన తర్వాత, ఆ తలుపులు చాలా అరుదుగా మూసుకుపోతాయి.

భారతదేశం సుంకం ఉపశమనం పొందింది. కానీ ధర ఎక్కువగా ఉంది: అమెరికా వస్తువులకు శాశ్వతంగా అందుబాటులోకి మార్కెట్, తగ్గిన నియంత్రణ స్వయంప్రతిపత్తి, పరిమితమైన తృతీయ దేశ సంబంధాలు, వాణిజ్యానికి మించిన వ్యూహాత్మక నిబద్ధతలు. విచ్ఛిన్నమైన ప్రపంచ వ్యవస్థలో ఇది ఎంపికచేసుకున్న ప్రత్యామ్నాయం కావచ్చు. కానీ దీనిపై నిజాయితీగా చర్చించాలి. ఎందుకంటే ఈ ఒప్పందం కేవలం సుంకాలను తగ్గించడం గురించి మాత్రమే కాదు. ఇది భారతదేశ ఆర్థిక భవిష్యత్తు నిబంధనలను ఎవరు నిర్ణయిస్తారో, చర్చల బల్ల (నెగోషియేటింగ్, న్యూఢిల్లీ) ఎంత సార్వభౌమత్వాన్ని ఉంచేందుకు సిద్ధంగా ఉందో పునర్నిర్వచించటానికి సంబంధించింది కూడా.

**(ఐపిఎ సర్వీస్)**

# బాల్యం ఆలోచనకు అడ్డుకట్ట వేస్తున్నది ఎవరు?

ప్రశ్నలే పురోగతికి పునాది, ప్రతి మనిషిలోనూ పుట్టుకతోనే ఒక ఆలోచనాపరుడు దాగి ఉంటాడు. ఒక చిన్నారి మొదటిసారి ఎందుకు? అని అడిగే క్షణం నుంచే ఆలోచన ప్రారంభమవుతుంది. ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే తపన, చూసినదాన్ని విచారించాలనే స్వభావం, తెలియని దాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి..ఇవే మానవ మేధస్సుకు పునాది. చిన్న పిల్లలను గమనిస్తే ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒక చీమ నడుస్తుంటే దాన్ని ఎందుకు చూస్తుందో, ఆకాశం నీలంగా ఎందుకు ఉంటుందో, పక్షులు ఎలా ఎగరగలుగుతాయో.. వారి ప్రశ్నలకు అంతం ఉండదు. ఈ ప్రశ్నల వెనుక ఉన్నది అల్లరి కాదు, అది సృజనాత్మక మేధస్సు. కానీ సమాజం, కుటుంబం,వ్యవస్థ ఈ మూడింటిలో ఎక్కడో ఒకచోట ఆ ప్రశ్నల ప్రవాహం అడ్డుకుంటూ పోతుంది. ప్రశ్నలు అడగకు, నిశ్శబ్దంగా ఉండు, ఇది అలాగే ఉంటుంది. అనే సమాధానాలు చిన్నారి ఆలోచన తలుపులు మూసేస్తాయి. ప్రశ్నించడం ఆగిన చోట ఆలోచన ఆగిపోతుంది. ఆలోచన ఆగిన చోట సృజన క్షీణిస్తుంది. ఇప్పుడేమో మరో సవాలు మన ముందుంది ....డిజిటల్ ప్రపంచం. ఇది జ్ఞానానికి ద్వారం కూడా.. అదే సమయంలో మేధస్సును మాయలో ముంచే శక్తి కూడా దానిదే. డిజిటల్ యుగంలో మన పిల్లల ఆలోచనా స్వాతంత్ర్యాన్ని ఎలా కాపాడాలి?.

**బాల్య మేధస్సు–డిజిటల్ ప్రభావం..**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని మన చేతిలో పెట్టింది. సమాచారం క్షణాల్లో అందుబాటులోకి వస్తోంది. విద్య, వినోదం, సంభాషణఅన్నీ ఒకే పరికరంలో అందుబాటులోకి రావడం వల్ల ఈ సౌలభ్యం మానవ జీవితాన్ని సులభతరం చేసింది. అయితే అదే సాంకేతికత చిన్నారుల సహజ ఆలోచనా ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతోందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. నేటి పిల్లలకు ఆడుకునే మైదానం కంటే మొబైల్ స్క్రీన్ ఎక్కువ ఆకర్షణీయంగా మారుతోంది. కథల పుస్తకం కంటే వీడియో ఎక్కువ ఆసక్తికరంగా కనిపిస్తోంది. శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నది ఏమిటంటే ఐదేళ్లలోపు పిల్లలకు ప్రత్యక్ష సంభాషణ, కథలు, పాటలు, అనుభవాత్మక ఆటలు అత్యవసరం. ఇవి మెదడులోని నాడీకణాల అనుసంధానాలను బలపరుస్తాయి. భాషా నైపుణ్యం, జ్ఞాపకశక్తి, భావ వ్యక్తీకరణ, సామాజిక నైపుణ్యాలు, ఇవి ప్రత్యక్ష మానవ సంబంధాల ద్వారానే మెరుగుపడతాయి. కానీ అధిక స్క్రీన్ టైమ్ వల్ల పిల్లల్లో కొన్ని సమస్యలు పెరుగుతున్నాయని అంతర్జాతీయ పరిశోధనలు సూచిస్తున్నాయి.. ప్రపంచ దేశాలు ఈ అంశాన్ని గంభీరంగా పరిగణిస్తున్నాయి. అమెరికాలో 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా ఖాతాలపై పరిమితులు ఉన్నాయి. యూరోపియన్ యూనియన్ డిజిటల్ సేవల చట్టం ద్వారా పిల్లల రక్షణ కు కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. చైనా మైనర్లకు గేమింగ్ సమయాన్ని పరిమితం చేసింది. ఈ చర్యలు ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి. సాంకేతికతను నిరాకరించడం కాదు, నియంత్రించడం అవసరం.

**నియంత్రణ–బాధ్యత కుటుంబం నుంచి విధానాల వరకూ..**

పిల్లల డిజిటల్ అలవాట్ల నియంత్రణ రూపకల్పనలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. పిల్లలు చెప్పిన మాటల కంటే చూసిన ప్రవర్తనను ఎక్కువగా అనుసరిస్తారు. పెద్దలు ఎప్పుడూ ఫోన్‌లో మునిగితే, పిల్లలు కూడా అదే మార్గాన్ని అనుసరించడం సహజం. కాబట్టి కుటుంబం నుంచే నియంత్రణ ప్రారంభం కావాలి. ఇంట్లో స్క్రీన్ టైమ్‌పై స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. భోజనం, నిద్ర సమయంలో పరికరాలను దూరంగా ఉంచాలి. కుటుంబ సభ్యులంతా కలిసి సంభాషణకు, పుస్తక పఠనకు, బహిరంగ ఆటలకు సమయం కేటాయించాలి. పిల్లలతో సోషల్ మీడియా గురించి తెరవెనుక చర్చించాలి. ఆన్‌లైన్‌లో ఎదురయ్యే ఇబ్బందులను వారు స్వేచ్ఛగా పంచుకునే వాతావరణం కల్పించాలి.నియంత్రణ కాకుండా దిశానిర్దేశం చేయాలి.


పాఠశాలలు కూడా బాధ్యత వహించాలి. డిజిటల్ సాక్షరతను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి. ఆన్‌లైన్ భద్రత, సమాచార విశ్లేషణ, బాధ్యతాయుత వినియోగం వంటి అంశాలను బోధించాలి. హానికర కంటెంట్‌పై కఠిన నియంత్రణలు ఉండాలి. డిజిటల్ వ్యసనంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. కృత్రిమ మేధస్సు (AI) విద్యలో ఒక సాధనంగా ఉపయోగ పడాలి. కానీ అది స్వతంత్ర ఆలోచనకు ప్రత్యామ్నాయంగా మారకూడదు.

**మేధస్సును మేల్కొలిపే సమాజమే శక్తివంతం**

డిజిటల్ ప్రపంచాన్ని నిరాకరించడం సాధ్యంకాదు. కానీ దానిపై నియంత్రణ సాధ్యం. కుటుం బం జాగృతమైతే, పాఠశాల దిశానిర్దేశం చేస్తే, ప్రభుత్వం దృఢ విధానాలు అమలు చేస్తే..మన భవిష్యత్ తరాలు మానసికంగా ఆరోగ్యవంతమైనవిగా, సృజనాత్మకంగా, బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు. నియంత్రిత డిజిటల్ వినియోగమే సృజనాత్మక భారత భవిష్యత్తుకు భరోసా.

మేకిరి దామోదర్, 9573 666650.

# వినండి... వినండి.. ఉల్లాసంగా, ఉత్సాహంగా!




రేడియో నిన్నటి తరానికి నోస్టాల్జియా, నేటి తరానికి మేనియా, రేపటి తరానికి ఉటోపియా. మొత్తంగా చెప్పాలంటే రేడియో అనేది తరాల్ని కలిపే ఒక భావోద్వేగం. ప్రయాణంలో కారులో, చేతిలో ఉన్న ఫోన్లో మనతో పాటు నడిచే మౌన సహచరి. కలత చెందిన మనసుకు ఓదార్పు, ఆనంద క్షణాల్లో తోడు, సమాచారానికి చేదోడు, కబుర్లు చెప్పే నెచ్చెలి – ఇదే రేడియో ప్రత్యేకత. ఒకప్పుడు రేడియోనే జీవితం. ఉదయాన్నే సిగ్నేచర్ ట్యూన్‌తో సుప్రభాతం, మధ్యాహ్నం కార్మికుల కార్యక్రమాలతో ఉత్సాహం, సాయంత్రం జనరంజక కార్యక్రమాలు, రాత్రి హాయిగా నిద్రపుచ్చే స్వరాలు. రేడియో ప్రత్యేకత ఏమిటంటే, అది మన పనులకు అడ్డంకి కాకుండా, పనులతో పాటు నడిచేది. వింటూనే వంట, వింటూనే పని – అందుకే రేడియో అంత ప్రజాదరణ పొందింది. ఆధునిక కమ్యూనికేషన్‌కు పునాది వేసిన వాడు ఇటాలియన్ శాస్త్రవేత్త గుగ్లిఎల్మో మార్కోని. 1895లో తొలి వైర్‌లెస్ రేడియో సంకేతాన్ని ప్రసారం చేసి, 1909లో నోబెల్ బహుమతి అందుకున్నారు. ఆయన ఆవిష్కరణే రేడియో, టెలివిజన్, ఆధునిక ప్రసార వ్యవస్థలకు మూలస్తంభం. రేడియో అనేది కాలానికి అనుగుణంగా మారుతూ వచ్చిన సాంకేతిక అద్భుతం. ప్రపంచంలో జరిగే సంఘటనలను తక్షణమే ప్రజల చెంతకు చేర్చింది. భూత–వర్తమాన–భవిష్యత్ కాలాల్లో మానవుడికి అనధికారిక మిత్రుడిగా నిలిచిన అదృశ్య విజ్ఞానం ఇది. నేటికీ ప్రపంచ జనాభాలో 95 శాతానికి పైగా ప్రజలు రేడియో వినియోగిస్తున్నారన్నది గమనించాల్సిన నిజం. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 75 శాతం మందికి పైగా గృహిణులు సమాచారానికి రేడియోపై ఆధారపడుతున్నారు. రేడియో క్రేజ్ తగ్గింది అన్న మాటలకు ఇదే సమాధానం. రేడియో ఎవర్‌గ్రీన్. ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ద్వారా దేశ ప్రజలతో మాట్లాడటమే రేడియో శక్తికి నిదర్శనం. ఎఫ్‌ఎం రూపంలో కొత్తతరం ప్రచార మాధ్యమాలతో పోటీ పడుతూ రేడియో నిలబడుతోంది. భారతదేశంలో రేడియో చరిత్ర కూడా గొప్పది. జూన్‌లో రేడియో క్లబ్ ఆఫ్ బొంబాయి ద్వారా తొలి ప్రసారాలు ప్రారంభమయ్యాయి. 1927లో కోల్‌కతా, ముంబయిలో ప్రయోగాత్మక ప్రసారాలు జరిగాయి. 1936లో ఆకాశవాణి ప్రభుత్వ సంస్థగా ఏర్పడింది. స్వాతంత్ర్యం సమయానికి కేవలం ఆరు కేంద్రాలే ఉండగా, నేడు వందల కేంద్రాలు ఉన్నాయి. 1938లో మద్రాస్ ఆకాశవాణి కేంద్రంలో తెలుగు కార్యక్రమాలు ప్రారంభమైనప్పుడు తొలి మహిళా అనౌన్సర్ పున్నావజ్జుల భానుమతి – 'రేడియో భానుమతి'గా ప్రసిద్ధి చెందారు. ఆమె కూతురు జ్యోత్స్న కూడా రేడియో ద్వారా శ్రోతల అభిమానాన్ని పొందారు. రేడియో కేవలం వినోద సాధనం మాత్రమే కాదు. అది స్వాతంత్ర ఉద్యమానికి ఆయుధం. భాగ్యనగర్ రేడియో, ఆజాద్ హింద్ రేడియో, ఆజాద్ రేడియోలు ప్రజలను జాగృతం చేసి బ్రిటిష్ పాలకులకు వణుకు పుట్టించాయి. యునెస్కో ఈ ఏడాది ప్రపంచ రేడియో దినోత్సవ నినాదంగా రేడియో – కృత్రిమ మేధను ఎంచుకుంది. ఎన్ని సాంకేతిక మార్పులు వచ్చినా, ఎన్ని ఏఐలు వచ్చినా, రేడియోకు అవి అదనపు హంగులే. ఎందుకంటే వినికిడి ద్వారా మనసును మేల్కొలిపే శక్తి రేడియోకే సొంతం.

*(ఫిబ్రవరి 13 ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా)*

సుధాకర్ ఎవి
రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, ఎస్‌టియుటిఎస్
9000674747

# నిలిచిన సేవలు.. వాణిజ్య కార్యకలాపాలు

## సార్వత్రిక సమ్మెల్లో పాల్గొన్న కార్మిక సంఘాలు


శేరిలింగంపల్లి...



**ప్రజాపక్షం/రంగారెడ్డి/షాబాద్ :**కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్మిక వ్యతిరేక, కార్పోరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యోగులు, కార్మికులు సంయుక్తంగా గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మె రంగారెడ్డి జిల్లాలో వ్యాప్తంగా సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. సమ్మెలో పాల్గొన్న ఆటో యూనియన్ కార్మికులు అక్కడక్కడ ఓలా, ఉబర్, ద్వారా నడుస్తున్న ఆటో డ్రైవర్లకు ఆడ్డుకున్నారు. సమ్మె కారణంగా రోజువారీ ప్రయాణాలు, ప్రజా సేవల పంపిణీ, వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోయాయి. సిపిఐ, సిపిఐ (ఎం), ఇతర వామపక్ష పార్టీలతో పాటు ప్రజా సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతునివ్వడంతో పాటు సమ్మెలో పాల్గొన్నారు.

### నాలుగు లేబర్‌ల కోడ్‌లు రద్దు చేయాల్సిందే

కార్మికుల గొంతుపై కత్తిలాంటి నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు వరకు పోరాడాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా షాబాద్ మండల కేందంలో కార్మిక ర్యాలీ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఓట్ల సత్యనారాయణ, సిపిఐ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్, నక్కల జంగయ్య, రఘురాం, మధు, నారాయణ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా మంచాల మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం నుంచి మంచాల బస్ స్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు డి.జగదీష్, పి.కృష్ణ, గ్యార పాండు, జంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. రాయపోల్ గ్రామంలో స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం భారీ ర్యాలీ నిర్వహించారు. స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నిరుడు రవి, నర్సింహ్మా, సత్యనారయాణ పాల్గొన్నారు.

**అబ్దుల్లాపూర్‌మెట్ :** నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలని మానుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి హెచ్చరించారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన గురువారం రావి నారాయణరెడ్డి ఫజ్ 2 సిపిఐ కార్యాలయం నుంచి అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేందం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విజయవాడ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. నిరసనతో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులకి సిపిఐ నాయకులకి మధ్య కాసేపు తోపులాట జరిగింది. కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, మెట్టు మండల కార్యదర్శి కేతా రాజు నర్సింహ, బిఓసి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, మహిళా సంఘం నాయకులు అరుణ, పొన్నాల యాదగిరి, సైదులు ముదిరాజ్, బిఓసి నాయకులు డావుల రాములు, రమేష్ నాయక్, రవి, ఈశ్వరయ్య, లక్ష్మి, ప్రియా, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

**తుర్కయంజాల్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల శ్రమ శక్తిని దోపిడీ చేసే సాధనాలుగా మారాయని ఎఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, ధ్వజమెత్తారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం ఆదిబట్ల సర్కిల్ తుర్కయంజాల్ కూడలిలో ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి నాయకులు పి శివ కుమార్, సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డి.కిషన్, ఏఐటియుసి, సిఐటియు నాయకులు శివ ప్రసాద్, మాల్యాద్రి, శంకరయ్య, రోజా, భాస్కర్ సైదమ్మ నాగేశ్వర్, సుందరమ్మ, పిల్లి కృష్ణ, రాఘవేందర్, శివ, పగిళ్ల మధు, ఐతరాజ్ కృష్ణ, సత్యం నరసింహ, మధ్యల యాదయ్య, వెంకటకృష్ణ, రైతు సంఘం నాయకులు భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మేతరి దాసు, అండాలు, రవి, మహేష్, ఆటో యూనియన్ నాయకులు వెంకటయ్య, సతీష్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**గండిపేట్ మండలంలో...** కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్లను వెనకకు తీసుకునేంతవరకు పోరాటం ఆగదని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్. మల్లేష్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గండిపేట్ మండలం, నార్సింగిలో జరిగిన ఒక రోజు సమ్మెలో భాగంగా నాయకులు శంకరయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్మిక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు శ్రీకాంత్, శ్రీను, కృష్ణ, ప్రవీణ్, భవన నిర్మాణ కార్మికులు, ఆటో, హమాలీ, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల హక్కులు కాలరాస్తున్న కేంద్రం : అందోజు

**ఎల్‌బి నగర్ :** కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై కార్మికులు ఏకం కావాల్సిన అవసరం ఉందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఎల్‌బి నగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఎల్‌బి నగర్ చౌరస్తాలో కార్మికులతో కలిసి నిరసన, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటియుసి ఎల్‌బి నగర్ అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్, వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బొడ్డుపల్లి కృష్ణ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశీవర్ధన్‌రెడ్డి, నాయకులు బొంగు అరుణ్‌కుమార్ గౌడ్, హయత నగర్ మండల కార్యదర్శి శేషరాజు పల్లి శ్రీదేవి, మర్రి శోభన్, సుజాత, కందుల సుధాకర్, మద్దిలేటి, సరిత పాల్గొన్నారు.

### పోరాడి సాధించుకున్న చట్టాలను కాలరాస్తే సహించేదిలేదు

**రంగారెడ్డి:** కార్మికులు పోరాడే సాధించుకున్న చట్టాలను కాలరాస్తే కార్మిక వర్గం తిరుగుబాటు చేస్తుంది నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతోందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు అన్నారు. రాజేంద్రనగర్ మండలం కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్‌లో సిపిఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్టు కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశాడు.

**నూతన కమిటీ ఎన్నిక...** అనంతరం రాజేంద్రనగర్ మండలం నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా జి సత్యం అధ్యక్షుడిగా ఎండి సలీం ఉపాధ్యక్షులుగా సిహెచ్ నర్సిరెడ్డి సయ్యద్ సర్దార్ ఎండి సిద్ధిక్ మండల ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ ఖాజాను ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు,మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్,కన్యగారి లక్ష్మి,మండల సహాయ కార్యదర్శి విజయానంద్ గౌడ్ మండల కౌన్సిల్ సభ్యులు సదానంద గౌడ్ ,సాబీర్ ,పుష్ప,వాణి, జ్యోతి ,బుజ్జి, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

**కొందుర్గు:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. గురువారం కొందుర్గు మండల కేంద్రంతోపాటు జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో చేపట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండలాల కార్యదర్శులు జిల్లెల వెంకటేష్, భాగాళ నరసింహ, బికెఎంయు జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, ఏఐటియుసి మండల అధ్యక్షుడు బాగాళ్ల నరసింహ, బికెఎంయు జిల్లా కోశాధికారి ఎం.కృష్ణ, మండల నాయకులు ఎండి షబ్బీర్, అంగన్‌వాడి యూనియన్ మండల అధ్యక్షురాలు సువర్ణ, జిపి యూనియన్ మండల నాయకులు ఎం.వీరేష్, గోపాల్, రమేష్‌నాయక్, రాజు, అంజయ్య, ఈదమ్మ, జంగయ్య, పాపయ్య, ఎండి రఫీ, రామచంద్రయ్య, రవి, బాలమ్మ, మణెమ్మ, నాగమణిలు పాల్గొన్నారు.

**షాబాద్:** కార్మికుల బ్రతులు మారే వరకు ఉద్యమాలు చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మెలో భాగంగా స్వచ్ఛతంగా కార్మికులు సిపిఐ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం కార్మికులు జాతీయ లింకు రహదారి పై భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ రామస్వామి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శివ సత్యనారాయణ, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, మండల కార్యదర్శి శ్రీశైలం, సత్తిరెడ్డి, శ్రీనివాస్ నాయకులు జంగయ్య,రఘురాం, మధు, నారాయణ, రాములు తదితరులు ఉన్నారు.

**శేరిలింగంపల్లి :** నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అంబెద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు రామకృష్ణ, శేరిలింగంపల్లి సిపిఐ మండలకార్యదర్శి చందుయాదవ్, శేరిలింగంపల్లి సిఐటియు జోన్ కార్యదర్శి కొంగరి కృష్ణ, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు నల్లా సంజీవరెడి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, రాములు, మాణిక్యం, దానయ్య, పరమేష్, శాంతయ్య, బేగం, శ్రీదేవి, జయ, నయిం, శ్రీనివాస్ జెట్టి, వెంకటేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


రంగారెడ్డి...


అబ్దుల్లాపూర్‌మెట్..



కొందుర్గు...



తుర్కయంజాల్



రంగారెడ్డి..గండిపేట..


ఎల్‌బినగర్..

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు : తహసీల్దార్

**ప్రజాపక్షం/తుర్కయంజాల్:** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని అబ్దుల్లాపూర్ మెట్ మండల తహశీల్దార్ సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదిబట్ల సర్కిల్ 15 పరిధిలో ని మునగనూర్ సర్వే నెం 44 ప్రభుత్వ భూమిలో చేపట్టిన నిర్మాణాన్ని సర్కిల్ టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు గురువారం కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో కబ్జాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజా సేవకుడిగా పనిచేస్తా



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** ప్రజలు ఇచ్చిన ఐదు సంవత్సరాల పదవీ కాలంలో ప్రజలకు సేవా చేసే అవకాశం కల్పించడంతో పాటు అనేక కాలనీలకు రూపురేఖలు మార్చే అవకాశం కల్పించన బియన్‌రెడ్డి డివిజన్ ప్రజలకు రుణపడి ఉంటామని, ప్రజల మధ్య ఉండి ప్రజా సేవకుడిగా పనిచేస్తామని తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. గురువారం డివిజన్‌లోని ఎస్‌కెడి నగర్ కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సంక్షేమ సంఘం వాసులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ కార్యదర్శి శ్రీధర్ రావు, రఘురాంనేత, ఈర్లపల్లి వెంకటరెడ్డి, శ్రీనివాస రావు, ఎరుక వెంకట్‌రెడ్డి, చక్రధర్ రావు, ప్రభాకర్, కాంతారావు, శంకరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో నూతన విద్యుత్‌లైన్ల ఏర్పాటు

**ప్రజాపక్షం/కేశంపేట:** షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నూతన విద్యుత్ లైన్లకు శ్రీకారం చుట్టారు. గురువారం కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామంలో సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నాల్గవ వార్డులో నెలకొన్న విద్యుత్ లైన్ సమస్యకు శ్రీకారం చుట్టారు. గతంలో ఉన్న విద్యుత్ లైన్ కారణంగా లోవోల్టేజీ సమస్య ఎక్కువగా ఉండేదని, ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకువెళ్ళడంతో కొత్త లైన్‌కు శ్రీకారం చుట్టారు. దాంతో కొత్త లైన్ వేయడంతో విద్యుత్ సమస్యకు చెక్ పడటంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. దాంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సపూరా అమేర్‌తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి


రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.లలితాదేవి

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** వైద్య అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.లలితాదేవి ఆదేశించారు. గురువారం హయత్ నగర్ వార్డు కార్యాలయం పరిధిలోని అర్బన్ ప్రైమెరీయల్ సెంటర్, బస్తీ దావఖాన, హయత్ నగర్, యు పిహెచ్ సిఇ, రంగనాయకుల గుట్ట బస్తీ దావఖానా తోపాటు మునగనూర్ కేంద్రాలను రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితాదేవి ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. పరిశీలన సందర్భంగా ఓ పి రిజిస్టర్ హాజరు, రిజిస్టర్ మందుల లభ్యత రోగులకు అందిస్తున్న వైద్య సేవలు వివరాలను సవివరంగా పరిశీలించారు. ఉన్న మందులు సరిపడా ఉన్నాయా లేదా అనే విషయాన్ని తనిఖీ చేశారు. సిబ్బందికి ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.అంతేకాకుండా వైద్య అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, రికార్డులను సక్రమం గా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచనలు ఇచ్చారు. ప్రజలు సైతం ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి డబ్బును వృధా చేసుకోకుండా ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## ఘనంగా జిల్లాస్థాయి సిఎం కప్ పోటీలు

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా స్థాయి సిఎం కప్ పోటీలు గురువారం గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఫుట్‌బాల్, జూడో, స్విమ్మింగ్, రెజ్లింగ్, అట్యాపాట్యా, పవర్ లిఫ్టింగ్, హాకీ విభాగాలలో పోటీలు నిర్వహించబడినవి. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుండి 1500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెరిట్ సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒలింపిక్ అసోసియేషన్,అధ్యక్షులు మల్లా రెడ్డి, జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ అధికారి ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు, స్టేడియం అడ్మినిస్ట్రేటర్ మధు, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మనోహర్, జిల్లా కోచ్‌లు, ఫిజికల్ డైరెక్టర్లు హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. అందరి సమన్వయం, కృషితో ఈ పోటీలు అత్యంత విజయవంతంగా పూర్తయ్యాయి. పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లు, క్రీడాకారులు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి కప్ పోటీలలో రంగారెడ్డి జిల్లాను ప్రాతినిధ్యం వహించనున్నారు.



**పోటీల ఫలితాలు.. ఫుట్‌బాల్ (బాలురు)**: విజేతలు శేరిలింగంపల్లి నియోజకవర్గ జట్టు,రన్నర్స్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జట్టు

**ఫుట్‌బాల్ (బాలికలు):**విజేతలు రాజేంద్రనగర్ నియోజకవర్గ జట్టు,రన్నర్స్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జట్టు, జిల్లా స్థాయి ముఖ్యమంత్రి కప్ పోటీలు యువతలో క్రీడా ప్రతిభను పెంపొందిస్తూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహద పడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. పోటీలలో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి కప్ పోటీలకు పంపించడం జరుగుతుంది. రాష్ట్ర స్థాయిలో మొత్తం 44 గేమ్స్ నిర్వహించబడనున్నట్లు అధికారులు తెలిపారు.

## జిహెచ్‌ఎంసి విభజనలో లోపించిన హేతుబద్ధత

### సిఎంకు సబితా ఇంద్రారెడ్డి లేఖ



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు భాగాలుగా విభజించడంలో హేతుబద్ధత లేకపోవడం ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు లేకుండా తీసుకున్న ఏకపక్ష నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రాసిన లేఖలో మహేశ్వరం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ శాసనసభ పక్ష ఉపనేత పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి లేఖ రాశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జిహెచ్ ఎంసి) పరిధిని మూడు మున్సిపల్ కార్పొరేషన్లుగా విభజిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పరిశీలిస్తే, ఈ నిర్ణయం హేతుబద్ధత లేకుండా, స్పష్టమైన ప్రాతిపదిక లేకుండా, ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధంగా తీసుకున్నదిగా స్పష్టమవుతోందని తెలిపారు. ఇలాంటి కీలకమైన పరిపాలనా మార్పును, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని స్థానిక ప్రజాప్రతినిధులతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండానే, ఏకపక్షంగా ప్రకటించడం తీవ్రంగా ఖండించదగిన విషయం అన్నారు. రాజేంద్రనగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలలోని పట్టణ ప్రాంతాలను రెండు వేర్వేరు కార్పొరేషన్లలో కలపడం వెనుక ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి అని, సైబరాబాద్ కార్పొరేషన్‌కు అత్యంత సమీపంలో ఉన్న బండ్లగూడ, రాజేంద్రనగర్, శంషాబాద్ వంటి ప్రాంతాలను జిహెచ్‌ఎంసిలో చేర్చడం ఎందుకు ఆమె ప్రశ్నించారు. అదేవిధంగా మల్కాజిగిరి కార్పొరేషన్‌కు పక్కనే ఉన్న బడంగ్‌పేట్, తుక్కుగూడ, మీర్పేట్ ప్రాంతాలను జిహెచ్‌ఎంఎంసి పరిధిలో ఉంచడం ఏమిటని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయంజాల ప్రాంతాన్ని మల్కాజిగిరిలో చేర్చకుండా జిహెచ్ ఎంసిలో కలపడం ఏ విధమైన ప్రాతిపదికపై జరిగిందన్నారు. ఈ విభజనకు ఏమైనా భౌగోళిక, పరిపాలనా, జనాభా ప్రమాణాలు పాటించారా? లేక ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకున్నారా? జిహెచ్‌ఎంసి ని మూడు భాగాలుగా విభజిస్తే సమానంగా విభజించాల్సిన అవసరం ఉంది. కానీ, కొత్త జిహెచ్‌ఎంసిలో 150 డివిజన్లు, సైబరాబాద్ కార్పొరేషన్లో 76 డివిజన్లు, మల్కాజిగిరి కార్పొరేషన్‌లలో 74 డివిజన్లు ఉండటం ద్వారా ఈ విభజన ఎంత అసమతుల్యంగా ఉందో స్పష్టమవుతోందని ఆమె పేర్కొన్నారు. ఇందులో ఉన్న రాజకీయ అంతర్యం ఏమిటి? రంగారెడ్డి జిల్లా పరిపాలనా స్థిరత్వం దెబ్బతింటున్నదని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్ లోవోల్టేజీ సమస్య పరిష్కారం

**ప్రజాపక్షం/కొత్తూరు:** విద్యుత్ లోవోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు చాకలిదానిగుట్ట తండా సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ తెలిపారు. గురువారం నందిగామ మండల పరిధిలోని చాకలిదానిగుట్ట తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన 100కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సర్పంచ్ గబ్రు చౌహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తండాలో ఎన్నో రోజుల నుండి లోవోల్టేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాను సర్పంచ్‌గా ఎన్నికైన తరువాతే షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి విద్యుత్ లోవోల్టేజీ సమస్యను తీసుకువెళ్ళడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడావత్ రవీందర్ నాయక్, శ్రీనునాయక్, జటావత్ రాజేష్ నాయక్, జటావత్ మాధవి లక్ష్మణ్‌నాయక్, పాత్లావత్ బుజ్జి శంకర్ నాయక్, ముడావత్ శాంతి శ్రీనివాస్, మెగావత్ నాగేష్‌నాయక్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో స్పేస్ టెక్నాలజీ సెమినార్

**ప్రజాపక్షం/చర్లపల్లి:** మనదేశం నుండి అత్యుత్తమైన చంద్రయాన్ రాకెట్ లాంచ్ చేసి చంద్రుడు మీద వివరాలను తెలుసుకోగలిగామని ఇస్రో రిటైర్డ్ సైంటిస్ట్ రఘునాథ్‌మీనన్ అన్నారు. గురువారం నాగారం ఉన్నత పాఠశాలలో ఎంఫసిస్ ఆన్ స్పేస్ టెక్నాలజీ సెమినార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిసి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన సాటిలైట్ టెక్నాలజీ సామాజిక అవసరాలకు ఎలా ఉపయోగించుకుంటున్నమనే వివరాలను విద్యార్థులకు వివరించారు. మనం రోజు ఉపయోగించే గుగూల్ మ్యాప్, రిమోట్ సెన్సార్, ఓలా, ఊబర్ బుకింగ్ లాంటిది ఆర్టిఫిషియేషల్ సాటిలైట్ ద్వారా నడుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనజ, రాజ్యలక్ష్మి, అరవింద్‌కుమార్, శ్రీదేవి, సుమతి, మాలోత్ నాయక్, వందన, వరమ్మ, సంధ్యారాణి, కమల, సుప్రజ, సంజయ్, అర్చన, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.



## సృజనాత్మక నాయకత్వాన్ని పెంపొందించడానికి ఆక్టేవ్-2026

### విశ్వవిశ్వాణి మేనేజ్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ జయశ్రీ

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** విద్యార్థుల్లో దాగిన్న సృజనాత్మక ప్రతిభ న్యాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఆక్టేవ్–2026 వేదిక దోహదపడుతుందని విశ్వవిశ్వాణి ఇన్సిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ అండ్ మేనేజ్‌మెంట్ డైరక్టర్ డాక్టర్ జయశ్రీవెలుతక్కుల్ అన్నారు. గురువారం తూంకుంటలోని విశ్వవిశ్వాణి కళాశాల క్యాంపస్‌లో ఆయన మాట్లాడుతూ విశ్వవిశ్వాణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ ఆండ్ మేనేజ్‌మెంట్ వార్షిక ఇంటర్ కాలేజి సాంస్కృతిక ఉత్సవంలో భాగంగా ఫిబ్రవరి 12,13 తేదీల్లో ఆక్టేవ్–2026 కార్యక్రమాన్ని కళాశాల క్యాంపస్‌లో నిర్వహిస్తుందని చెప్పారు. ఇన్నోవేట్, ఇంటిగ్రేట్ మరియు ఇన్‌స్పైర్ అనే థీమ్ చుట్టు కేంద్రీకృతమై ఆక్టువ్–2026 విద్యార్థులు తమ ప్రతిభ, సృజనాత్మక, నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక డైనమిక్ వేదికను అందించడానికి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సాంస్కృతి, సాహిత్య, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడానికి ఈ ఫెస్ట్ రూపొందించబడిందని అన్నారు.

ఆక్టేవ్–2026 వివిధ సంస్థల్లోని విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే విస్తృత శ్రేణి పోటీలు, ప్రదర్శనలు ఆకర్షణీయమైన కార్యకలాపాలు, అభ్యాసం, టీంవర్క్ నొక్కి చెబుతూనే ఆరోగ్యకరమైన అంతర్ కళాశాల పసరస్పర చర్యలను ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ ఉత్సవానికి అపోలో హెల్త్ అండ్ లైఫ్‌స్టైల్ లిమిటెడ్ లెర్నింగ్ అండ్ ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్ హెడ్ డాక్టర్ ఎల్లనీరన్ నాథన్, బ్యాంక్ ఆఫ్ బరోడా డిప్యూటి జనరల్ మేనేజర్, రీజినల్ హెడ్ సనిల్‌కుమార్ లాంటి ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు.

## కీసరగుట్ట తైబజార్‌ను 4 లక్షలకు దక్కించుకున్న బోడ నరేష్

**ప్రజాపక్షం/చర్లపల్లి:** కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత ఆధ్వర్యంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా 13వ తేదీ నుండి 18 వరకు కీసరగుట్ట వద్ద ఏర్పాటు చేసే తైబజార్ కు వేలం పాటను నిర్వహించారు. ఇందులో



ఇద్దరు బోడ నరేష్ 4 లక్షల 30 రూపాయలకు పాట పాడి తైబజార్‌ను దక్కించుకున్నారు. రెండవ స్థానంలో డి.రాము రూ.3,99,530లకు పాడారు. ఈ కార్యక్రమంలో డిఇఇ టి సంతోష్ కుమార్, ఏఎంసిలు గంగన్న, వెంకటేష్, మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ పాత్రికేయుడు నరేష్‌బాబు ఆకస్మిక మృతి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** మాజీ పాత్రికేయుడు, మల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చేకొండ నరేష్‌బాబు గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా తుదిశ్వాస విడిచారు. అసోసియేషన్ ప్రతినిధులు, పాత్రికేయులు ఆయన నివాసానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. పాత్రికేయుడిగా, అసోసియేషన్ కార్యదర్శిగా ఆయన సేవలను కొనియాడారు.



## దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తాం

### శిశు సంక్షేమ అధికారి శారద

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని జిల్లా శిశు సంక్షేమ అధికారి శారద అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా దివ్యాంగుల 2026 చట్టంకు సంబంధించి పోస్టర్‌ను జిల్లా శిశు సంక్షేమాధికారి, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు మందాల గంగారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన పరికరాలకు సంబంధించిన విషయాలను పరిశీలించి అందజేస్తామని చెప్పారు. డిఆర్‌డిఒ అధికారి దివాకర్ మాట్లాడుతూ 18–30 సంవత్సరాల వయస్సు గల వారికి సకలాంగులు, వికలాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ రాకేష్, ఎఫ్ఆర్ఒ ప్రజావాణి సతీష్‌గౌడ్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కొండ చంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ధన్‌రాజ్, అర్జున్, మహేందర్‌రెడ్డి, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం... పోరాటం ఆగదు



### ఎఐటియుసి పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివిఎస్ బోస్







**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి/మల్కాజిగిరి:** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కన్నెర్ర చేస్తూ దేశ వ్యాప్త కార్మిక, కర్షక సంఘాల జాతీయ సమ్మెలో భాగంగా పారిశ్రామిక జిల్లాగా పేరొందిన నగర శివారులోని మేడ్చల్ మల్కాజిగిరిలో సమ్మె విజయవంతమైంది. ఎఐటియుసి, సిఐటియు, ఐఎంటియుసి, ఐఎఫ్టీయూ, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలోని పలు







కీలక ప్రాంతాలు, చౌరాస్తాలు, కూడళ్ల వద్దకు కార్మిక వాడల్లోని పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు పెద్ద సంఖ్యలో చేరి కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా నినదించారు. పలు చోట్ల పరిశ్రమలను ఆందోళనకారులు మూసి వేయించగా కొన్ని చోట్ల దుకాణాలను స్వచ్ఛందంగా మూసి వేసారు. బ్యాంకులకు చెందిన కార్మిక సంఘాలు సైతం ఆందోళనలో పాల్గొనటంతో బ్యాంకులన్నీ దాదాపు మూతబడి లావాదేవీలు స్థంభించి పోయాయి. ఆటో యూనియన్లన్నీ ఏకమై సంఘటితంగా ఉద్యమంలో పాల్గొనటంతో ఆటోల రాకపోకలు నిలిచి పోయాయి. ఆటోలు నిలిచి పోవటంతో ర్యాపిడో, ఊబర్ లాంటి బైకు, క్యాబ్ అదనపు చార్జిలతో ప్రయాణీకులకు వాతలు పెట్టాయి. ఏ ర్యాలీలు నిర్వహించి దేశ ప్రధాని మోదీ దిష్టి బొమ్మలను దగ్ధం చేసారు. కార్మికులంతా సంఘటిత పోరాటాలతో సాధించుకొన్న 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొని వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందేనని, మోడీ ప్రభుత్వ మెడలు వంచే వరకు తమ ఆందోళనలు దశల వారీగా ఉధృతం చేస్తామంటూ హెచ్చరించారు. **నాచారం చౌరాస్తాలో..**నాచారం చౌరాస్తా నుండి పారిశ్రామిక వాడల్లో ఏఐటియుసి, సిఐటియు, ఐఎంటియునసి, ఐఎఫ్టీయూ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలపై కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ పారిశ్రామిక వాడల్లోని పరిశ్రమలను బంద్ చేయించారు. ఆందోళనలో పాల్గొన్న ఏఐటియుసి పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివిఎస్ బోస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల ఉద్యోగ భద్రత, వేతన హక్కులు, సంఘటిత హక్కులు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. సంస్థలకు కార్మికులను అకారణంగా వేధిస్తూ ఉద్యోగాల్లోంచి తొ లగించే అవకాశాలు యాజమాన్యాలకు లభిస్తాయని, దీనివల్ల కార్మికుల ఉద్యోగానికి భద్రత లోపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు ధర్మేంద్ర, సిపిఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి.సత్యప్రసాద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్, ఐఎన్టీయుసి జిల్లా నేత ప్రకాష్‌రెడ్డి, ఐఎఫ్టీయు నాయకురాలు అనురాధ, కార్మిక సంఘాల నేతలు గిరిబాబు, రాజ్‌కుమార్, కృపాకర్, స్వామిదాస్, నర్సింగరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

**జవహర్‌నగర్‌లో...**జిల్లా భవన నిర్మాణ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో జవహర్‌నగర్‌లో ఏఐటియుసి, సిఐటియుసి తదిర కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొని కార్మి క వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపిటిసి టి.శంకర్, సిపిఎం, నేతలు నగేష్, సిఐటియు నేతలు శ్రీమాన్ నారాయణ, ఏఐటియుసి నేతలు అంబాల ఎల్లయ్య, గిరిజన సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, శాఖ కార్యదర్శి సత్యం సాగర్, సహాయ కార్యదర్శి నాని, ఎఐటియుసి నేతలు సిహెచ్ ఎల్లయ్య, శ్యామ్‌దాస్, మహిళా సమాఖ్య నాయకురాలు కోడస్ జయమ్మ, మల్లికా నగేస్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేటలో..**శామీర్‌పేట మండల కేంద్రంలో కార్మిక సంఘాలు తమ ఆందోళనలో భాగంగా ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. శామీర్‌పేట పోలీసులు ఆందోళనలో పాల్గొన్న సిపిఐ నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**ఆనంద్‌బాగ్‌లో....**ఆనంద్‌బాగ్ చౌరాస్తాలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సిపిఐ, సిపిఎం, ఏఐటియుసి, సిఐటియుసి తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందే అని ర్యాలీ నిర్వహించారు.

## నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక రంగానికి ఉరితాళ్లు

### టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీంగం





**ప్రజాపక్షం/ కూకట్‌పల్లి:** కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేయబోతు న్న నాలుగు లేబర్ కోడ్లు కార్మిక రంగానికి ఉరితాళ్లుగా మారబోతున్నాయని, వీటిని వెంటనే ఉపసంహరించుకోకపోతే కార్మిక వర్గాల నుండి తీవ్ర నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీంగం హెచ్చరించారు. గురువారం కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుతో నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్, నర్సాపూర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐఎన్‌టియుసి, సిఐటియు, ఎఐటియుసి, హెచ్ఎంఎస్, టియుసిఐ, టిఎన్‌టియుసి, బిఆర్‌టియు, ఎఐయుటియుసి తదితర ఫెడరేషన్లు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న కార్మిక లోకాన్ని అణచివేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. ఉద్యోగ, సామాజిక భద్రత, యూనియన్ హక్కులను దెబ్బతీసే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట నర్సయ్య, ఎం.శంకర్, ఏ.విజయ, రాజశేఖర్ ఐలాపురం, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

**కూకట్‌పల్లి మండలంలో బైక్ ర్యాలీ**

దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మె సందర్భంగా గురువారం కూకట్‌పల్లి మండల పరిధిలో ఎఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శ్రీశ్రీ నగర్‌లోని ఎఐటియుసి కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రశాంతి నగర్, శక్తిపురం, రాజీవ్ గాంధీ నగర్ తదితర పారిశ్రామిక ప్రాంతాల మీదుగా కొనసాగింది.

కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల ను సవరించాలని, కనీస వేతనాన్ని రూ.26వేలు గా నిర్ణయించాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ, ఎఐటియుసి మండల నాయకులు కె.మనోచారి, దావీద్, గంగన్న, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.





## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్:**దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్, గాంధీ నగర్, ఐడిపిఎల్ కాలనీ ప్రాంతాలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు నిర్వహించి, పలు పరిశ్రమలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల వద్దకు వెళ్లి సమ్మె ఉద్దేశ్యాన్ని వివరించి బంద్‌కు సహకరించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి కె.ఏసురత్నం, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వి.శ్రీనివాస్, ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథరావు, సిపిఐ డిప్యూటీ కార్యదర్శి రాములు, ప్రవీణ్, బాబు, జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు సామ్యూల్, కార్యదర్శి ముసలయ్య, అస్బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నాగప్ప, కార్యదర్శి బాలాజీ, రంగారెడ్డి నగర్ హమాలీ యూనియన్ నాయకుడు సోమయ్య, గాంధీ నగర్ హమాలి యూనియన్ నాయకులు హరీష్‌రెడ్డి, మల్లారెడ్డి, క్రాంతి ఆటో యూనియన్ నాయకులు, సిపిఐ నాయకులు సదానంద, వంశీ, సాయిలు, కాంగ్రెస్ నాయకుడు ఐలయ్య, బిఆర్ఎస్ నాయకుడు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజామోదంలేని విధి విధానాలను రద్దు చేయాలి

### డోనాల్డ్ ట్రంప్, నరేంద్రమోదీ దిష్టిబొమ్మలు దగ్ధం

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** నరేంద్రమోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని నిరసిస్తు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఎఐకెఎస్) రాష్ట్ర కోశాదికారి డిజి నరేంద్రప్రసాద్ అన్నారు. గురువారం శామీర్‌పేటలోని వైఎస్ఆర్ చౌరస్తా వద్ద భారత దేశ ప్రధాన నరేంద్రమోదీ, డోనాల్డ్ ట్రంప్ ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ కార్మిక, రైతంగా, పేద మధ్య తరగతి ప్రజలకు వ్యతిరేఖంగా పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ లక్షణాలు కల్గిన ట్రంప్ నాయకత్వాన్ని సమర్థించే విధంగా నరేంద్రమోదీ నాలుగు లేబర్‌కోడ్‌లను నోటిఫై చేసిందన్నారు.

విదేశాంగ విధానంలో భాగంగా అమెరికాలో స్వేచ్ఛా వాణిజ్య వ్యాపార ఒప్పందాలను వ్యతిరేకిస్తు భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అత్యున్నత భాగం కార్మిక, రైతాంగం అలాంటి నాయకత్వాలను సంప్రదించ కుండా ఇష్టారీతిన నిర్ణయాలను తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజామోదంలేని విధి విధానాలను చట్ట రూపంలో తీసుకరావాలనే ఆలోచనలతో అవలంబిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తు జాతీయ స్థాయి కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్‌కెఎం) ఇచ్చిన పిలుపులో భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేశామని చెప్పారు. అనంతరం 26 మంది నాయకులను అరెస్ట్‌చేసి శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించి విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు డిజి సాయిలుగౌడ్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ, జిల్లా కార్యదర్శి నిమ్మల నర్సింహా, జిల్లా అధ్యక్షులు జంగయ్య, గౌరవ అధ్యక్షులు సామల వెంకట్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు రాజిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి సోగడా రమేష్, సీనియర్ నాయకులు గొలుసుల మలయ్య, మహిళా సమైఖ్య నాయకు రాలు పుట్ట మణెమ్మ, నర్సింహా, కొండయ్య, జిల్లా సిఐటియు నాయకులు కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మోదీ ప్రభుత్వం : సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్, సిఐటియు, టియుసిఐ, ఏఐఎఫ్‌టియు నేతలు అంజయ్య, ప్రవీన్, పద్మక్కలు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల, గాంధీనగర్ పారిశ్రామిక వాడలలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిఐటియు, టియుసిఐ, ఏఐఎఫ్‌టియులతో పాటు కార్మిక సంఘాలు, కార్మికులు సమ్మె నిర్వహించారు. పారిశ్రామికవాడల్లో ఆయా పరిశ్రమలను మూసివేయించారు.

ఈ సందర్భంగా నేతలు ఉమామహేశ్, అంజయ్య, ప్రవీణ్, పద్మక్కలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ పేదలకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి వంద సంవత్సరాల క్రితం సాధించుకున్న ఎనిమిదిగంటల పనిదినం, ఉద్యోగ భద్రత, యూనియన్ల ఏర్పాటు, జీత భత్యాల కొరకు సంప్రదింపులు లాంటి అనేక చట్టాలను నిర్వీర్యం చేసిందని, పరిశ్రమల యాజమాన్యాలకు అధికారమిచ్చి కార్మికులకు తీవ్రమైన నష్టాన్ని ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి, సిఐటియు, టియుసిఐ నాయకులు నరసింహారెడ్డి, బక్కరి మల్లేశ్, గుర్రప్పతో పాటు వందలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** మేడ్చల్ జిల్లాలోని మూడు పురపాలికలకు గత బుధవారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో మరో కీలకమైన ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాలను గురువారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. కౌటింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేసారు. ఆలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించి మజ్దూర్‌లోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో, మూడుచింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధించి జగ్గంగూడలోని తెలంగాణా మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో, ఎల్లంపేట మున్సిపాలిటీకి సంబంధించి బైబిల్ కాలేజిలో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. కౌటింగ్ కేంద్రాల్లో 14 టేబుళ్ల ఏర్పాటు చేసామని, ఒక్కో టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంట్లతో కలిపి మొత్తం 153 సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. ఎవరైనా నిబంధనలకు అతిక్రమించితే చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

## శాంతియుతంగా ఎన్నికల కౌటింగ్ ప్రక్రియ

### కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్

**ప్రజాపక్షం/వికారాబాద్:** మున్సిపల్ ఎన్నికల కౌటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, శాంతియుతంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు అని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని ఎస్ఎపీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ కౌటింగ్ కేంద్ర పరిసరల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అనుమతి ఉన్న సిబ్బంది, అభ్యర్థుల,ఏజెట్లకే ప్రవేశం ఉంటుందని,34 వార్డ్స్ 12టేబుల్ ఒక టికి ముగ్గురు చొప్పున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్ అనుమతిచేది లేదని అధికారులను ఆదేశించారు. ఉదయం 8గంటల నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లాలో నాలుగు మున్సిపల్‌లోని వికారాబాద్ ,తాండూర్, పరిగి, కొడంగల్ లో కౌటింగ్ కేంద్రల వద్ద , మౌలిక వసతులుకల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా ఎస్పి స్నేహమెహ్రా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.



## గుండె పోటుతో పంచాయతీ వార్డు మెంబర్ మృతి



**ప్రజాపక్షం/పెద్దేముల్:** పెద్దేముల్ మండల పరిధి బండమీదిపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు మాల మారుతి(30) బుధవారం అర్ధరాత్రి గుండె పోటు రావడంతో చికిత్స నిమిత్తం గురువారం తెల్లవారు జామున హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మారుతి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల జరిగన పంచాయతీ ఎన్నికల్లో బండమీదిపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు విజయం సాధించిన విషయం తెలిసిందే. మారుతికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు.

**మృతి పట్ల పలువురు సంతాపం**

వార్డు సభ్యులు మారుతి మృతిపట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్లో మల్లప్ప, గ్రామ కమిటి అధ్యక్షులు నత్తి పండరి, నాయకులు బెన్నూర్ రాములు, చీరంజీవి, గౌతాపురం రాములు, తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు.

## ఏడు ఓవర్లకే... 'శత'క్కొట్టిన భారత్!



# పసికూనపై ఇషాన్, పాండ్యా పంజా..

### ప్రపంచకప్‌లో టీమిండియాకు వరుసగా పదో విక్టరీ..!

పొట్టి ప్రపంచకప్‌లో యూఎస్ఏపై స్వల్ప తేడాతో నెగ్గిన భారత్.. రెండో మ్యాచ్‌లో పంజా విసిరింది. పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు రెఢీ అంటూ టాప్ గేర్ ఆటతో నమీబియాను చిత్తు చేసింది. ఓపెనర్ ఇషాన్ కిషన్(61) ఊచకోతకు, హార్దిక్ పాండ్యా(52)ల మెరుపులు తోడవ్వగా.. ప్రత్యర్థికి 210 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన టీమిండియా 93 పరుగుల తేడాతో గెలుపొందింది. భారీ ఛేదనలో ఓపెనర్‌ల దూకుడుగా ఆడినా.. వరుణ్ చక్రవర్తి(37) ఒకే ఓవర్‌లో రెండు వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బకొట్టాడు. చివరి బ్యాటర్ గ్రీన్ షాట్ ఆడబోగా వికెట్లకు తాకడంతో టీమిండియా పొట్టి కప్‌లో వరుసగా పదో వి జయం నమోదు చేసింది. ఆతిథ్య భారత జట్టు ప్రపం చకప్‌లో అదిరే ప్రదర్శన చేసింది. యూఎస్ఏపై తేలిపో యిన టాపార్డర్.. ముఖ్యంగా ఓపె నర్ ఇషాన్ కిషన్(61) నమీబియాపై పిడుగల్లే విరుచుకుపడగా.. హార్దిక్ పాండ్యా(52) విధ్వంసంతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. అనంతరం బంతి తో వరుణ్ చక్రవర్తి(37) మ్యాజిక్ చేయగా ప్రత్యర్థి బ్యాట ర్‌లు క్రీజులో నిలవలేకపోయారు. బ్యాటుతో మెరిసి, రెండు వికెట్లు తీసిన పాండ్యా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. 93 పరుగుల విజయంతో ఆదివారం పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు మేము రెఢీ అని హెచ్చరికలు పంపింది టీమిండియా.

# అరంగేట్రంలోనే సంచలనం..

### అనామక జట్టు చేతిలో చిత్తైన నేపాల్..!




పొట్టి ప్రపంచకప్‌లో సంచలనం నమోదైంది. చిన్న జట్టు ఇటలీ అరంగేట్రంలోనే 'మాతో జాగ్రత్త' అనే హెచ్చరికలు పంపుతూ.. బోణీ కొట్టింది. గత మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌ను వణికించిన నేపాల్‌పై జయ భేరి మోగించింది. ఓపెనర్ల విధ్వంసంతో 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉఫ్‌మని ఊదేసి.. 'మేము చెలరేగితే ఇలా ఉంటది' అని చాటింది. ఊహిం చని ఓటమితో నేపాల్ షాక్‌లో కూరుకుపోయింది. సంచ లనాలకు నెలవైన టీ20 ప్రపంచకప్‌లో ఇటలీ చరిత్ర లిఖించింది. అనామక జట్టుగా మెగాటోర్నీలో అడు గుపెట్టి.. తొలి విజయంతో అందరినీ ఆశ్చర్యపరి చింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో గురు వారం ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన ఇటలీ.. గ్రూప్ సీలోని నేపాల్‌కు చెక్ పెట్టింది. మొదట కృష్ణన్ కలుగమగే(3–18), బెన్ మనేటి (2–9)ల విజృంభణతో ప్రత్యర్థిని 123కే ఆలౌట్ చేసిన యూరోపియన్ జట్టు.. ఛేదనలోనూ రఫ్ఫాడించింది. లక్ష్యం చిన్నది కావడంతో.. ఓపెనర్లు జస్టిన్ మొస్కా(60 నాటౌట్), ఆంథోని మొస్కా (62 నాటౌట్)లు విరుచుకుప డ్డారు. నేపాల్ బౌలర్లకు దడ పుట్టించిన ఈ సోదరులు బౌండరీలతో చెలరేగగా.. చూస్తుండగానే లక్ష్యం కరిగిపోయింది. తద్వారా పొట్టి వరల్డ్‌కప్‌లో అత్యధిక భాగ స్వామ్యం (124 నాటౌట్) నెలకొల్పిన సోదర ద్వయంగా వీరు గుర్తింపు సాధించారు. నిరుడు వెస్టిండీస్‌పై టీ20 సిరీస్ విజయంతో వార్తల్లో నిలి చిన నేపాల్ ప్రపంచకప్‌లో పెద్ద జట్లకు షాకిస్తుంద నుకుంటే సీన్ రివర్సైంది. డేంజరస్ రోహిత్ పౌడెల్(23), దీపేంద్ర సింగ్ ఐరీ(17), గుల్సన్ జా(3)లను ఔట్ చేసి నేపాల్‌ను తక్కువకే కట్టడి చేసిన కలుగమగె 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

# 105 రన్స్ తేడాతో శ్రీలంక విజయం



**పల్లెకెలె:** సిసి టీ20 ప్రపంచకప్ 2026లో శ్రీలంక జోరు కొనసాగుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. గ్రూప్‌బీలో భాగంగా పల్లెకెలె వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక 105 పరుగుల తేడాతో ఒమన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక పూర్తి ఆధిపత్యం చెలాయించగా.. ఒమన్ తేలిపోయింది. కనీస పోటీనివ్వలేకపో యింది. ఈ విజయంతో గ్రూప్‌బీ నుంచి సూపర్ 8 అవకాశాలను మెరుగుపర్చు కోగా.. ఒమన్ ఇంటిబాట పట్టేందుకు సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 225 పరుగులు చేసింది. కుశాల్ మెండీస్(45 బంతుల్లో 7 ఫోర్లతో 61), పవన్ రత్నాయక(28 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 60), దసన్ షనక(20 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఒమన్ బౌలర్లలో జితెన్ రమణంది(2/41) రెండు వికెట్లు తీయగా.. జయ్ ఒడెద్రా, సుఫ్యాన్ మెహ్మూద్ చెరో వికెట్ తీసారు. అనంతరం ఒమన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 120 పరుగులు చేయగలిగింది. మహమ్మద్ నదీమ్(56 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 53 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. శ్రీలంక బౌలర్లలో దుష్మంత్ చమీరా(2/19), మహీష్ తీక్షణ(2/11) రెండేసి వికెట్లు తీయగా.. దునిత్ వెల్లలేగే, దుషన్ హేమంత, కామిందు మెండీస్ తలో వికెట్ తీసారు. ఈ గెలుపుతో శ్రీలంక గ్రూప్‌బీలో టాపర్‌గా కొనసాగుతోంది. ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉండగా... జింబాబ్వే మూడో స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌లకు రెండు ఓడిన ఐర్లాండ్, ఒమన్ సూపర్ 8 రేసు నుంచి తప్పుకుంది.

# పోటీ కోసం జికె

### (గ్రూప్స్‌కు సిద్ధమవుతున్న వారికోసం)

- మంగళయాన్‌ను ప్రయోగించిన దేశం ఏది?
  భారతదేశం
- మంగళ గ్రహానికి తొలి ప్రయత్నంలోనే చేరిన దేశం ఏది?
  భారతదేశం
- భారతదేశ అతి పాత విశ్వవిద్యాలయం ఏది?
  నలంద విశ్వవిద్యాలయం
- వేదాలు ఏ భాషలో ఉన్నాయి?
  సంస్కృతం
- రామాయణ రచయిత ఎవరు?
  వాల్మీకి
- మహాభారత రచయిత ఎవరు?
  వ్యాస మహర్షి
- గీతను ఎవరు ఉపదేశించారు?
  శ్రీకృష్ణుడు
- భారతదేశ జాతీయ పండుగలు ఎన్ని?
  మూడు
- స్వాతంత్ర్య దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
  ఆగస్టు 15
- గణతంత్ర దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
  జనవరి 26
- గాంధీ జయంతి ఎప్పుడు?
  అక్టోబర్ 2
- భారతదేశ పితామహుడు ఎవరు?
  మహాత్మా గాంధీ
- నీటిని శుద్ధి చేసే ప్రక్రియ ఏమిటి?
  ఫిల్ట్రేషన్
- మన శరీరంలో అతిపెద్ద అవయవం ఏది?
  చర్మం
- రక్తాన్ని శుద్ధి చేసే అవయవం ఏది?
  మూత్రపిండాలు
- హృదయ స్పందనను కొలిచే పరికరం ఏది?
  స్టెతస్కోప్
- ఆక్సిజన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
  జోసెఫ్ ప్రీస్ట్లీ
- ప్రపంచంలో అతి పెద్ద ఎడారి ఏది?
  సహారా ఎడారి
- భూమి ఆకారం ఎలా ఉంటుంది?
  జియోయిడ్
- భూమి భ్రమణం వల్ల ఏర్పడేది ఏమిటి?
  పగలు – రాత్రి
- భూమి పరిభ్రమణం వల్ల ఏర్పడేది ఏమిటి?
  ఋతువులు
- భూమిపై అత్యధికంగా కనిపించే వాయువు ఏది?
  నైట్రోజన్
- భారతదేశ జాతీయ నినాదం ఏమిటి?
  సత్యమేవ జయతే
- భారత జాతీయ చిహ్నం ఏది?
  అశోక స్తంభం
- అశోక చక్రంలో ఎన్ని అంచులు ఉన్నాయి?
  24
- భారత జెండాలో ఎన్ని రంగులు ఉన్నాయి?
  మూడు
- భారత జెండా రూపకర్త ఎవరు?
  పింగళి వెంకయ్య
- ప్రపంచంలో అతి వేగవంతమైన జంతువు ఏది?
  చీతా (చిరుతపులి)
- ప్రపంచంలో అతి పెద్ద జంతువు ఏది?
  నీలి తిమింగలం (బ్లూ వేల్)
- ప్రపంచంలో అతి పొడవైన జంతువు ఏది?
  జిరాఫీ
- తేనెటీగలు తయారు చేసే ఆహారం ఏమిటి?
  తేనె
- పట్టు దేని నుంచి వస్తుంది?
  పట్టుపురుగు
- భారతదేశ తొలి మెట్రో రైలు ఎక్కడ ప్రారంభమైంది?
  కోల్‌కతా
- ప్రపంచంలో అతి పొడవైన రైల్వే ప్లాట్‌ఫాం ఎక్కడ ఉంది?
  గోరఖ్‌పూర్
- భారతదేశంలో అతి రద్దీగల రైల్వే స్టేషన్ ఏది?
  హౌరా
- విమానాశ్రయాన్ని మొదటిసారిగా నిర్మించిన దేశం ఏది?
  ఫ్రాన్స్
- విమానం ఆవిష్కర్తలు ఎవరు?
  రైట్ బ్రదర్స్ (విల్బర్, ఆర్విల్లే)
- భారతదేశంలో అత్యధిక టీ ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది?
  అస్సాం
- భారతదేశంలో కాఫీ ఎక్కువగా పండే రాష్ట్రం ఏది?
  కర్ణాటక
- పత్తి పంటను వెండి పంట అని ఎందుకు అంటారు?
  అధిక ఆర్థిక విలువ కారణంగా
- భారతదేశంలో హరిత విప్లవానికి నాయ కత్వం వహించిన వ్యక్తి ఎవరు?
  ఎం.ఎస్. స్వామినాథన్
- తెల్ల బంగారం అని ఏ పంటను అంటారు?
  పత్తి
- ప్రపంచంలో అతి ఎక్కువగా మాట్లాడే భాష ఏది?
  మాండరిన్ చైనీస్
- భారతదేశంలో అధికార భాష ఏది?
  హిందీ
- భారతదేశంలో అధికారికంగా గుర్తింపు పొందిన భాషలు ఎన్ని?
  22
- యునెస్కో పూర్తి రూపం ఏమిటి?
  ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్ర, సాంస్కృతిక సంస్థ
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఎప్పుడు?
  జూన్ 5

# ప్రపంచంలో అతి పొడవైన రైల్వే ప్లాట్‌ఫాం ఎక్కడ ఉంది?








# 'ఫంకీ' నవ్వుల సందడి

విశ్వక్ సేన్, దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో వ స్తున్న చిత్రం 'ఫంకీ'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ చిత్రంలో కయాదు లోహర్ కథానాయిక. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఒకరోజు ముందుగా ఫిబ్రవరి 13న థియేటర్‌లలో అడుగుపెడుతోన్న నేపథ్యంలో ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ 'ఫంకీ' చిత్రం ప్రేక్షకులకు వినోదాల విందుని అందించి, ఘన విజయాన్ని సాధిస్తుందని నిర్మాత నాగవంశీ చెప్పారు. విశ్వక్ సేన్ మాట్లాడుతూ..'ముందుగా భీమ్స్ గురించి మాట్లాడాలి. మా సినిమాకు అద్భుతమైన సంగీతం అందించారు. మామూలుగా నా సినిమాలలో పాటలు బాగుంటాయి అంటారు. అయితే నా గత రెండు చిత్రాలలో పాటలు ఆశించిన స్థాయిలో మెప్పించలేదు.స్నేహితులు, కుటుంబం సభ్యులతో కలిసి సినిమా చూసి ఎంజాయ్ చేయండి. రెండు గంటలు ఎలా అయిపోయాయో కూడా తెలియనంతగా సినిమా మీకు వినోదాన్ని పంచుతుంది అన్నారు. కథానాయిక కయాదు లోహర్, దర్శకుడు అనుదీప్ కె.వి, నిర్మాత సూర్యదేవర నాగవంశీ పాల్గొన్నారు.

# తొలిసారి కెమెరా అనుభూతి

### 'మాటల్లో వర్ణించలేనిది' : చిరంజీవి



పునాదిరాళ్లు సినిమా కోసం జీవితంలో తొలిసారి కెమెరా ముందు నిలిచిన రోజు కలిగిన ఆనందం మాటల్లో వర్ణించలేనిదని మెగాస్టార్ చిరంజీవి వ్యాఖ్యానించారు. తన అద్భుత నటన, మెస్మరైజింగ్ డ్యాన్స్‌లు , పవర్ఫుల్ యాక్షన్‌తో కోట్లా ది అభిమానులు, ప్రేక్షకుల మనసు గెలుచుకున్న మెగాస్టార్ చిరంజీవి తన సినీ ప్రయాణం లోని అమూల్యమైన జ్ఞాపకాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు. దశాబ్దాలుగా అగ్ర కథానాయకుడిగా అలరిస్తున్న మెగాస్టార్ చిరంజీవి నటించిన తొలి సినిమా 'పునాదిరాళ్లు'. ఈ సినిమా కోసం మొదటిసారి కెమెరా ముందుకు వచ్చిన ప్రత్యేక సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియాలో ఒక స్పెషల్ పోస్ట్‌ను షేర్ చేశారు మెగాస్టార్. పునాదిరాళ్లు సినిమా కోసం జీవితంలో కెమెరా ముందు నిలిచిన తొలి రోజు. ఆ రోజు నాలో కలిగిన ఆత్రుత, ఆనందం, బాధ్యత, భావోద్వేగం మాటల్లో వర్ణించలేనిది. ఆ క్షణం ఇప్పటికీ నిన్న, మొన్న జరిగిందేమో అన్నట్టు అనిపిస్తుంది. ఒక అందమైన చందమామ కథ లాంటి అనుభూతి. ఈ ప్రత్యేక సందర్భంలో, నాకు ఆ తొలి అ వకాశం ఇచ్చిన ఆ చిత్ర దర్శ క, నిర్మాతలకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తె లియజేసుకుంటున్నాను. వారి నమ్మకం, ప్రోత్సాహంతో వచ్చిన అవకాశంతో నటనలో నా ప్రయాణానికి పునాదిరాళ్లు పడ్డాయి. ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ నన్ను ఆదరిస్తూ, ఆశీర్వదిస్తున్న ప్రేక్షకులందరికీ నా కృతజ్ఞతలు అని చిరంజీవి పేర్కొన్నారు.

# 'మ్యూజికల్ లవ్ స్టోరీ' ప్రీరిలీజ్




సౌమిత్ పోలాడి హీరోగా నటిస్తూ సాయి కే వెన్నంతో కలిసి దర్శకత్వం వహించిన చిత్రం నిలవే. శ్రేయాసి సేన్ నాయికగా పరిచయం అవుతుంది. హర్ష చెముదు, సుప్రియా ఐసోలా మరో జంటగా నటించారు. పీ ఓ వి ఆరట్స్ ప్రొడక్షన్స్ బ్యాన్ప రాజ్ అల్లాడ, గిరిధర్ రావు పోలాడి, సా యి కే వెన్నం నిర్మించారు. ఈ చిత్రం ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 13 న విడుదలకాబోతుంది. ఈ సందర్భంగా మాదాపూర్‌లో ప్రీరిలీజ్ వే డుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాయని సునీత ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం సింగర్ సునీత మాట్లాడుతూ, ఈ మ ధ్య చాలా తక్కువ సినిమాల్లో చక్కటి భావోద్వేగాలు చూస్తుంటాం. అలా అన్నీ ఎమోషన్స్ చూపించేలా వున్న చిత్ర మే 'నిలవే'. కాలం మారినా ఇంటెన్స్ మ్యూజిక్ అలానే వుం టుంది. నేను ఇక్కడ వుండడానికి కారణం కూడా అదే. నిలవే అనేది అద్భుతమైన ఫొటోగ్రఫీ, దర్శకత్వం, తగిన నటీనటులు వున్న సినిమా ఇది. ఈ సినిమా చూశాను. అర్థవంతమైన సి నిమా ఇది. మ్యూజికల్ లవ్ స్టోరీ థియేటర్ లో ఆడేలా ప్రేక్షకు లు తీర్పు ఇస్తారని, క్లాసికల్ మూవీస్ సఖి, ఏ మాయే చేశావే తరహాలో మంచి ఫీల్ గుడ్ సినిమా అవుతుందని భావిస్తున్నా. ఇందులోని పాటలు బాగున్నాయని ఓసారి కీరవాణిగారిని వినమంటే ఆయన విని తనవంతు సపోర్ట్ ఇస్తానని ప్రమోషన్ చే యడం కూడా సినిమాపై పాజిటివ్ నెలకొంది. ఈ సందర్భంగా అందరికీ మరోసారి విషెస్ చెబుతున్నానని అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్: కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ, చక్కటి ఫీలింగ్ తో కూ డిన లవ్ స్టోరీ లో సంగీతం కీలకం. చక్కటి సంగీతాన్ని సమకూర్చాను. మా సంగీతాన్ని మెచ్చుకుని కీరవాణిగారి దగ్గరకు చేరేలా చేసిన సునీత గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇందులో 11 పాటలున్నా కథతో సాగేవే. వినసొంపుగా వుంటాయి. సంగీత ప్రేమకథా చిత్రాల్లో నిలవే చిత్రం కేజీఎఫ్ లాంటి సినిమా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ శ్రేయాసి సేన్, హీరో సౌమిత్ పోలాడి , చిత్ర దర్శకుడు సాయి కే వెన్నం, నిర్మాత రాజ్ అల్లాడ, నిర్మాత మాధురి, నటి సత్య శ్రీ, ఆర్ అండ్ ఎ ట్రావెల్స్ అనురాధా, ప్రవీణ కడియాల, ప్రొడ్యూసర్ గిరిధర్ రావు, నటుడు రూపేష్ పాల్గొన్నారు.

# 'హుషారు పిట్టలు' యూత్‌ఫుల్ చిత్రం

అన్ను, వాసవి గణేషన్ జంటగా రూపొందుతోన్న యూత్ఫుల్ ఎంటర్టైనర్ చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియెస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి భిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు విడుదల చేస్తున్నాయి. కాగా ఈ చిత్రం టీజర్ను ప్రముఖ నిర్మాత డి.సురేష్బాబు విడుదల చేశారు. ప్రముఖ నిర్మాత డి. సురేష్ బాబు మాట్లాడుతూ '' నిర్మాత బెక్కం వేణుగోపాల్ ''హుషారు పిట్టలు' సినిమా గురించి చెప్పాడు. సినిమా చూడగానే వెరీ రియలిస్టిక్ యంగ్‌స్టార్స్ సినిమా అనిపించింది. నేటి యువతరం కనెక్ట్ అయ్యే సినిమా ఇది. సినిమాలో నటీనటులు అందరూ బాగా చేశారు. తప్పకుండా ఈ సినిమా అందరికి నచ్చుతుంది' అన్నారు. హీరో అన్ను మాట్లాడుతూ '' అందరం ఎంతో కష్టపడి పనిచేశాం. ఈ సినిమాలో మాసినపల్లి రవి పాత్ర చేశాను. టీజర్ లాగే సినిమా కూడా అందరికి నచ్చుతుంది. ఈ సినిమాతో హీరోగా పరిచయమైనందుకు సంతోషంగా ఉంది. తప్పకుండా హిట్ కొడతాం' అన్నారు. హీరోయిన్ వాసవి గణేషన్ మాట్లాడుతూ '' టీజర్‌కు మంచి సినిమా ఉంటుంది. నాకు తొలిసినిమా. నా పాత్ర తప్పకుండా అందరికి నచ్చుతుంది' అన్నారు. దర్శకుడు భిక్షు మాట్లాడుతూ '' 16 సంవత్సరాలు కష్టపడి ఈ స్టేజ్కు వచ్చా ను. ఈ రోజు దర్శకుడిగా పరిచయం అవుతున్నందుకు ఆనందంగా ఉంది. నా దర్శకత్వంలో వచ్చిన సినిమాను సురేష్ ప్రొడక్షన్స్ అండ్ ఏషియన్ ఫిలింస్ వారు విడుదల చేయడం సంతోషంగా ఉంది అన్నారు.నిర్మాత బెక్కం వేణగోపాల్ మాట్లాడుతూ '' ఈ సినిమాను సైలెంట్గా కంప్లీట్ చేసి ఈ సినిమా నాకు చూపించారు. సినిమా చూడగానే నాకు చాలా బాగా నచ్చింది. సినిమా చూడగానే నాకు షాకింగ్గా అనిపించింది. ఫస్టాఫ్ యూత్ఫుల్ కంటెంట్‌తో వెళ్లిన సెకండాఫ్లో ఓ మెచ్యూర్డ్ కంటెంట్ ఉంది. ఇది డెఫినెట్‌గా మంచి సినిమా. ఈ సినిమా ద్వారా యూత్‌కు, తల్లిదండ్రులకు దర్శకుడు ఏదో విషయం చెబుతున్నాడు. ఈసినిమా చూసిన తరువాత అందరూ రెస్పాన్సబుల్గా ఫీలవుతారు. ఓ మంచి విషయాన్ని ఓ ఎంటర్టైన్మెంట్ వేలో ఈ సినిమాలో దర్శకుడు చెప్పాడు. ఆర్టిస్టులు కూడా ఎంతో నేచురల్గా ఉంటుంది అన్నారు. నిర్మాత కె.వెంకట్ యాదవ్, చిన్ని చరణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# 'గోదారి గట్టుపైన' సినిమా టీజర్ సూపర్

మేమ్ ఫేమస్ తో స్ట్రాంగ్ డెబ్యు చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్ 'గోదారి గట్టుపైన' సినిమాతో అలరించబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ కు ఫస్ట్ వెంచర్. ఎం ఆర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌తో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు, రాజీవ్ కనకాల కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.ఈ సినిమా నుంచి హార్ట్ బ్రేక్ యాంథమ్ ఓ మై గాడ్ ఫిబ్రవరి 14న రిలీజ్ చేయబోతున్నారు. వాలెంటైన్ డే సెలబ్రేషన్ కి ఇది పర్ఫెక్ట్ ట్రీట్ గా ఉండబోతుంది. సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, లైలా, దేవి ప్రసాద్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మ తదితరులు నటిస్తున్నారు.

# నిఖిల్‌సిద్ధార్థ 'స్వయంభు' టీజర్



నిఖిల్ సిద్ధార్థ 'స్వయంభు'తో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ చాప్టర్‌లోకి అడుగు పెడుతున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మించిన భారీ పాన్‌వరల్ విజువల్ వండర్ ని ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. పవర్ ఫుల్ టీజర్తో ప్రమోషన్లను ప్రారంభించారు.టీజర్ 'సెంగోల్' కథతో ప్రారంభమవుతుంది. శ్రీరాముడికి పరమేశ్వరుడు అందించిన 'సెంగోల్'ను స్వాధీనం చేసుకునేందుకు జరిగే భీకర యుద్ధాలు కథకు బలమైన నేపథ్యాన్ని అందించాయి. రాజ్యాలు కూలిపోయినా సెంగోల్ మాత్రం అజేయంగా నిలుస్తుంది. ఇలాంటి కీలక సమయంలో ధర్మాన్ని తిరిగి స్థాపించడానికి ముందు కొచ్చే ఓ యోధుడి కథ చూపించడం అద్భుతంగా వుంది.దర్శకుడు భరత్ కృష్ణమాచారి, సెంగోల్ చరిత్రను ఆధారంగా తీసుకుని భారతీయ చరిత్రపౌరాణిక అంశాలను కలిపి 985 ఏడీ కాలాన్ని నేపథ్యంగా ఎంచుకోవడం అద్భుతంగా వుంది. ప్రతి ఫ్రేమ్లో ఆయన చూపించిన డీటైలింగ్, భారీ వరల్డ్‌బిల్డింగ్ ప్రత్యేకంగా కనిపిస్తుంది.నిఖిల్ సిద్ధార్థ ఫెరోషియస్ వారియర్ గా అదరగొట్టారు. యుద్ధ వీరుడిగా అద్భుతం అనిపించారు. టీజర్లో ఆయన చేసిన వార్ యాక్షన్ సన్నివేశాలు, స్టంట్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచాయి. సంయుక్త, నభా నటేష్ బలమైన మహిళా పాత్రల్లో కనిపించనున్నారు. సుబ్బరాజు, సునీల్ కీలక పాత్రల్లో కనిపించారు.ఆర్ట్ డైరెక్టర్లు ఎం. ప్రభాహరణ్, రవీంద్ర రాజ్యాలని అద్భుతంగా సృష్టించగా, కె.కె. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ విజువల్స్ గ్రాండియర్ తీసుకొచ్చింది. రవి బస్రూర్ బ్యాగ్రౌండ్ స్కోర్ యాక్షన్ని మరింత ఎలివేట్ చేయగా హాలీవుడ్ స్థాయిలో వున్నాయి. విజయ్ కామిశెట్టి డైలాగ్స్, కింగ్ సొలమన్‌స్టంట్ శివ యాక్షన్ కొరియోగ్రఫీ, తమ్మిరాజు ఎడిటింగ్ అన్ని కలసి సినిమాను ఇంటర్నేషనల్ యాక్షన్ నిలబెట్టేలా ఉన్నాయి. పీరియడ్ యాక్షన్ జానర్ను నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లే మాగ్నమ్ ఓపస్గా ఇది నిలవనుంది. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, చైనీస్, స్పానిష్, అరబిక్ భాషల్లో పాన్‌వరల్ రిలీజ్కు సిద్ధమవుతోంది.టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నిఖిల్ మాట్లాడుతూ నేను రెండేళ్లు ఎవరికీ కనిపించలేదు. హ్యాపీ డేస్ వచ్చి 19 సంవత్సరాలు అవుతోంది. ఇన్నేళ్ల నా కెరీర్లో అప్ అండ్ డౌన్స్ ఉన్నాయి. కానీ అందరూ నాకు సపోర్ట్ చేశారు. 'కార్తికేయ 2' పాన్ ఇండియా విజయం తర్వాత దానికంటే అద్భుతమైన ప్రాజెక్ట్తో రావాలని ఇన్ని రోజులు ఆగాను. చాలా శ్రద్ధతో భయంతో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ చేసిన సినిమా 'స్వయంభు'. ఈ సినిమా చూసిన తర్వాత నిఖిల్ మావాడు అని చెప్పడానికి మీరంతా చాలా హ్యాపీగా ఫీల్ అవుతారు. మంచి కథని బెస్ట్ టెక్నీషియన్స్ తో చే శాం. సెంథిల్ గారి ఫ్రేం లో కనిపిస్తానని నేను ఎప్పుడూ అనుకోలేదు. ఆయన ఫ్రేమ్ లో నేను కనిపించడం చాలా ఆనందంగా ఉంది. అలాగే రవి గారు అద్భుతమైన మ్యూ జిక్ ఇచ్చారు. ఇంత మంచి టెక్నీషియన్స్ ఇచ్చిన మా మధు గారికి థాంక్యూ. ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం భువన్, డైరెక్టర్ భరత్. ఈ టీజర్ కేవలం ఇంట్రడక్షన్ మాత్రమే. కథలో చాలా మలుపులు ఉన్నాయి. ముందు ముందు వచ్చే కంటెంట్‌లో మ రింత రివిల్ చేస్తాము. త్రీడీలో చూసినప్పుడు నేనే షా క్ అయ్యాను అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భ రత్ కృష్ణమాచారి , డిఓపి సెంథిల్ కుమార్ , హీరోయిన్ సంయుక్త, హీరోయిన్ నభా పాల్గొన్నారు.



## హమాలీ రేట్లను తక్షణమే పెంచాలి

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మండలం బాలాజీనగర్‌లో ఉన్న ఎస్‌డబ్ల్యుసి (స్టేట్ వేర్ కార్పోరేషన్) హమాలీల ఎగుమతి దిగుమతి రేట్ల తక్షణమే పెంచాలని గురువారం ఎఐటియుసి ఆధ్వర్యంలో కోదాడ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ హమాలీల రేట్లు పెంచే విషయంలో కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని కాలయాపన చేయకుండా హమాలీల రేట్లను తక్షణమే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. పెంచే విషయంలో స్థానిక ఆర్డీవో చొరవ తీసుకోవాలని కాంట్రాక్టర్లను పిలిపించి చర్చల ద్వారా రేట్లు పెంచాలని, ఇఎస్ఐ, పిఎఫ్, గ్రూప్ ఇన్స్‌రెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. అనంతరం ఆర్డీవో సూర్యానారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు కాంపాటి నాగయ్య, ధీరావత్ సైదా, మహేష్, శ్రీను, వెంకన్న, బాబు, ఉప్పల్, చిన్నసైదులు, వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

## యాదగిరీశుడి ఆశీస్సులతో 'యుఫోరియా' మరిన్ని అద్భుతాలు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులతో తమ లేటెస్ట్ మూవీ యుఫోరియా' మరిన్ని అద్భుత విజయాలు సాధిస్తుందని ప్రముఖ సినీ దర్శకుడు గుణశేఖర్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. యాదగిరిగుట్ట ఆలయాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారని, స్వామివారు మహా మహిమాన్వితమైన శక్తి గల దేవుడని కొనియాడారు. యుఫోరియా' చిత్రానికి అన్ని ప్రాంతాల్లో, అన్ని వర్గాల ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో యాదగిరిగుట్ట స్వామి వారి మహాత్యంపై మంచి స్క్రిప్ట్ సిద్ధం చేసి, సినిమా తీసే ఆలోచన ఉంది. 'గుణశేఖర్, సినీ దర్శకుడుచిత్ర యూనిట్ సందడి ఈ పర్యటనలో గుణశేఖర్ వెంట 'యుఫోరియా' మూవీ హీరో విగ్నేష్ గవిరెడ్డి, లూరా ఫిలిమ్స్ సభ్యులు, షార్ట్ ఫిలిం డైరెక్టర్ శ్రేయస్ మరియు చిత్ర యూనిట్ సభ్యులు ఉన్నారు.

## మానవత్వం మరిచిన ఘటన

వృద్ధురాలిపై లైంగిక దాడి

మర్రిగూడ మండలంలో కలకలం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మానవత్వాన్ని దిగజార్చే ఘటన చోటుచేసుకుంది.మండలంలోని సరంపేట గ్రామానికి చెందిన 70 ఏళ్ల వృద్ధురాలిపై ఎదురింటి 23 ఏళ్ల యువకుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది.స్థానికుల కథనం ప్రకారం,వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా నివసిస్తూ ఉండగా,మద్యం మత్తులో ఉన్న యువకుడు ఇంట్లోకి చొరబడి దాడికి పాల్పడ్డాడు. వృద్ధురాలి కుమారులు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో నివసిస్తున్నట్లు తెలిసింది.ఘటనపై సమాచారం అందుకున్న గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, పోలీసులు గ్రామానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.ఈ ఘటనపై మండలవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి.అమ్మమ్మ,నానమ్మ వయస్సులో ఉన్న మహిళపై ఇలాంటి దాడి జరగడం పట్ల ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేయాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 16,17న హాలియాలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా మహాసభలు



**ప్రజాపక్షం/హాలియా:** ఎఐఎస్‌ఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ పిలుపునిచ్చారు.గురువారం హాలియాలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ నెల 16,17 తేదీలలో హాలియాలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభల విజయానికి పిలుపునిస్తూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల్లో ఉపాధ్యాయులు,అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉందని, మౌలిక వసతుల లేమి కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరుగుతున్న ఫీజులు,స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ల ఆలస్యం వల్ల పేద,మధ్యతరగతి విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేస్తున్న పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు. అలాగే నిరుద్యోగ సమస్య,విద్యార్థులకు ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం,ప్రైవేటీకరణ పేరుతో విద్యను వ్యాపారంగా మార్చడం వంటి అంశాలపై ఈ మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.జిల్లాలోని విద్యార్థుల సమస్యలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించి పోరాటాలకు సిద్ధమవుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రమావత్ శోభన్ బాబు,అనిల్,శ్రీకాంత్, రమేష్,సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సెంటర్లను పరిశీలించిన ఎస్‌పి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** 2వ సాధారణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు2026కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ ప్రకారం మిర్యాలగూడ మున్సిపల్‌లో పోలైన ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఈనెల 13న నిర్వహించనున్నందున గురువారం మాక్ కౌటింగ్ రిహార్సల్స్ నిర్వహించారు. ఇందులో మాస్టర్ ట్రైనర్లు బాలునాయక్, జి.కోటయ్యలు కౌంటింగ్ సూపర్‌వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్లకు కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఇందులో పోస్టల్ బ్యాలెట్ కవర్లను వార్డుల వారీగా వర్గీకరించడం, పోస్టల్ బ్యాలెట్ల వివరమైన లెక్కింపు, చెక్ మెమోల పరిశీలన, స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ టేబుళ్లకు బ్యాలెట్ బాక్స్‌ల తరలింపు, ప్రారంభమైన కౌంటింగ్ కేటాయింపు వంటి సూచనలు చేశారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు పీఎన్‌డీ.ప్రసాద్, నాగభూషణరావు, సోమనర్సయ్య తదితరులు ఉన్నారు.

# లేబర్ కోడ్‌లను కేంద్రం ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు):** చిలుకూరు మండల కేంద్రంలో కోదాడహుజూర్‌నగర్ జాతీయ రహదారిపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డా వెంకటయ్య ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మికులకు కనీస వేతనాలను చెల్లించాల్సిన బాధ్యత నుండి యాజమాన్యాలు తప్పుకునే విధంగా కార్మిక చట్టాలను సవరణ చేసిందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు పిల్లుట్ల కనకయ్య, రెమిడాల రాజు, చిలువేరు ఆంజనేయులు, కస్తూరి సైదులు, కట్టెకోల నాగేశ్వరరావు, సుల్తాని వెంకటేశ్వర్లు, దొంతగాని వీరస్వామి, దొడ్డా నాగేశ్వరరావు, మాదారపు లక్ష్మయ్య, పుట్టపాక అంజయ్య, అనంతుల రాము, మహేష్, పదిరే మహేష్, కొండ శేషయ్య, కనకరావు, అంజయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** కార్మిక హక్కులను హరించే కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ పది కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా



గురువారం సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం మహా ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పెరికేటి శేఖరాచారి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామిలు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ చేసి 4 లేబర్ కోడ్లుగా మార్చడాన్ని తక్షణమే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్మికులు, సిపిఐ పట్టణ కార్యదర్శి సోమ్లానాయక్, ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు మోహినోద్దిన్, ఎఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు మల్లయ్య, కల్లు చరణ్‌రెడ్డి, ముదిగొండ లక్ష్మయ్య, హరి, రాంబాబు, కృష్ణయ్య, అంగన్‌వాడీ నాయకురాలు శాంతాబాయి, శోభరాణి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బడా వ్యాపారులకు ప్రధానమంత్రి మోదీ సేవకుడిగా మారి కార్మికుల హక్కులను కాలరాస్తున్నాడని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఎఐటియుసి అంగన్‌వాడి టీచర్స్ హెల్పర్స్అసోసియేషన్, సీఐటీయూ అంగన్‌వాడి టీచర్ హెల్పర్స్







ఆధ్వర్యంలో గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో సుజాత, రాణి, ప్రమీల, స్వరాజ్యం, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, జగన్, వజ్రమ్మ, కవిత, రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/చింతపల్లి :** నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై పోరాడాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ చేస్తూ నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐటియూసీ, సిఐటియు, సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం నాగార్జునసాగార్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతి ఘటనకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి అంజల్‌రావు, శ్రీశైలం, యాదయ్య, శంశోద్దీన్, శివకుమార్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి:** కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్ అన్నారు. గురువారం డిండి లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను డిండిలో సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో జయప్రదం చేశారు. ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను ఎత్తివేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఐటియుసి మండల అధ్యక్షులు బూసిపాక లింగమయ్య, ఎఐటియుసి డివిజన్ నాయకులు ప్రేమయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు నవీన్, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జోహార్‌లాల్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి దేవయ్య, మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్, సహదేవ్, భారతి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు మెడ విదించిన 4 లేబర్ కోడ్స్‌లను వెంటనే రద్దు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్య నారాయణ అన్నారు. ఆయన గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలో



దేశ వ్యాప్తంగా సార్వతిక సమ్మెలో సిపిఐ, ఏఐటియుసి, సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దర్నాలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా నాయకులు సిరబోయిన కొమురయ్య, వంగాల నర్సిరెడ్డి, వెంకన్న, పల్లె శీను పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక లోకానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఐక్య కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. గురువారం జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు సంఘాల ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లో సార్వత్రిక సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు జడ శ్రీనివాస్, బెల్లంకొండ గురవయ్య, ఐఎన్‌టియుసి నాయకులు చిట్యాల అమరనాథ్‌రెడ్డి, ఐఎఫ్‌టియు నాయకులు నూకల చంద్రం, ఇందిరాల వెంకటేశ్వర్లు, జెట్టి ప్రసాద్, జక్కుల మల్లయ్య, బానోతు గోపి, దగ్గుపాటి సత్యానందం, మేళ్లచెరువు ముక్కంటి పాల్గొన్నారు.






# నేడే మున్సిపల్ ఓట్ల లెక్కింపు..

ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం

**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లాలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు మరో ఆరు మున్సిపాలిటీల్లో జరిగిన పోలింగ్ ఓట్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్ తెలిపారు.జిల్లాలోని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్,మిర్యాలగూడ,దేవరకొండ,నందికొండ,హాలియా,చండూరు,చిట్యాల మున్సిపాలిటీలలో 161 వార్డులకు 473 పోలింగ్ కేంద్రాలలో 3,07,992 మంది ఓటర్లు ఉండగా, 2,40,514 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ అనంతరం జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నిడమనూరు,ఆర్జాలబావి సమీపంలో ఉన్న స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములలో అయా మున్సిపాలిటీల నుండి వచ్చిన బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ మెటీరియల్ అన్నింటినీ స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచారు.ఓట్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్ తెలిపారు.ఈ నెల 13న శుక్రవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని వెల్లడించారు.గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా కలెక్టర్






తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఓట్ల లెక్కింపును ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు.

**కౌంటింగ్ కేంద్రాలు ఇవే:** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబదించి ఆర్జాలబావి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాం,మిర్యాలగూడ, నందికొండ,హాలియా మున్సిపాలిటీలకు సంబందించి మిర్యాలగూడ లోని అవంతిపురం మార్కెట్ యార్డు లో దేవరకొండ, చండూరు, చిట్యాల మున్సిపాలిటీలకు సంబందించి నల్లగొండలోని శ్రీ రామానంద తీర్థ ఇనిస్టిట్యూట్ దగ్గర ఎస్ ఎల్ బి సి తర్వాత తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల,నిడమనూరులో కౌంటింగ్ ఏర్పాట్లు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**ప్రతీ వార్డుకు ఒక కౌంటింగ్ టెబుల్ :** టేంటింగ్ వద్ద కౌంటింగ్ అసిస్టెంట్, ఇద్దరు సూపర్‌వైజర్లు,ఆర్ఓల పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు.ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు అనంతరం రెగ్యులర్ ఓట్ల లెక్కింపు ఎక్కువ వార్డులు ఉన్న చోట రౌండ్ల వారీగా కౌంటింగ్

**భద్రతా చర్యలు:** కౌంటింగ్ హాళ్లలో పూర్తి బ్యారికేడింగ్ సిబ్బందికి ముందస్తు శిక్షణ పూర్తి కౌంటింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.

## కౌటింగ్‌కు కౌంట్‌డౌన్



ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** మున్సిపల్ ఓట్ల కౌటింగ్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని ఐదు మున్సిపాలిటిలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు జరగనుంది. దీని కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సూర్యాపేట మున్సిపాలిటీలోని 48 వార్డుల ఓట్ల లెక్కింపు కళాశాలలోని రెండవ అంతస్తులోని రూమ్ నెంబర్ 627 లో 1నుండి 12 వార్డులు, రూమ్ నెంబర్ 525లో 13 నుండి 30 వార్డులు, రూమ్ నెంబర్ 425లో 31 నుండి 48 వార్డుల ఓట్ల లెక్కింపు జరగనుంది. కోదాడ మున్సిపాలిటిలోని 35 వార్డులుండగా ఇందులో మూడు వార్డులు ఏకగ్రీవం కాగా 32 వార్డులకు అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఈ 32 వార్డుల ఓట్ల లెక్కింపు రెండవ అంతస్తులోని రూమ్ నెంబర్ 321, 327, 328 లో ఓట్ల లెక్కింపు జరగనుంది. హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో 28 వార్డులుండగా ఒక వార్డు ఏకగ్రీవం కాగా 27 వార్డులలో అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఈ 27 వార్డుల ఓట్ల లెక్కింపు మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ 511, 512, 513లో లెక్కింపుకు ఏర్పాట్లు చేశారు. నేరేడుచర్ల మున్సిపాలిటిలో మొత్తం 15 వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు మొదటి అంతస్తులోని రూమ్ నెంబర్ 616, 612లో, తిరుమలగిరి మున్సిపాలిటిలోని 15 వార్డుల ఓట్ల లెక్కింపు అదే అంతస్తులోని రూమ్‌నెంబర్ 316, 317లలో లెక్కింపు జరగనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. 12 గంటలలోపు ఫలితాలు వెల్లడికానున్నాయి. ఓట్ల లెక్కింపుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ సీతరామారావు దగ్గరుండి పరిశీలించారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాట్ల పరిశీలన

కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్‌పి కె.నర్సింహ్మా

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సంబంధించిన జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్‌పి కె.నర్సింహా లు ఓట్ల లెక్కింపు గదుల ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతను పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించి సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. ఎక్కడ కూడా లోపాలు తలెత్తకుండా సమస్యలు రాకుండా పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని అదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారుల ద్వారా జారీ చేయబడిన గుర్తింపుకార్డులో ఉన్న అభ్యర్థులను ఏజెంట్లను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించబడుతుందని తెలిపారు. లెక్కింపు గదులలో అభ్యర్థులు ఏజెంట్లు క్రమశిక్షణ పాటించాలని కోరారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ మున్సిపాలిటీ కేంద్రాలకు మూడు చొప్పున లెక్కింపు గదులు, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటికిలకు రెండు చొప్పున మొత్తం 13 లెక్కింపు గదులు ఉన్నట్లు చెప్పారు. ఆయా గదులలో వార్డులు, బ్యాలెట్ ఆధారంగా లెక్కింపు టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఓట్ల లెక్కింపులో సమర్ధవంతంగావిధులు నిర్వహించే సిబ్బందిని కేటాయించామని అన్నారు. లెక్కింపు గదులలో పూర్తి భద్రతతో బారికేడింగ్ చేసి, సిసిటివి నిఘా ఏర్పాటు చేశామన్నారు. లెక్కింపు కేంద్రాలలోకి ఎవరు కూడా సిరా, సీసా, వాటర్ బాటిల్స్, మంటను ప్రేరేపించే వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. అనంతరం జిల్లా ఎస్‌పి కె.నర్సింహా మాట్లాడుతూ లెక్కింపు కేంద్రం వద్ద ఐదెంచల పోలీస్ భద్రతను ఏర్పాటు చేశామని, కళాశాల ప్రాంగణమంతా



పోలీస్ భద్రతలో ఉందని తెలిపారు. లెక్కింపుకు వచ్చే అభ్యర్థులు, ఏజెంట్లు అధికారుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వాహనాలు పునరుద్ధరించడానికి ప్రణాళిక ప్రకారం పని చేస్తామని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనల మేరకు బ్యాలెట్ బాక్స్ స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద హయిగా పోలీసులతో పహారా నిర్వహిస్తున్నామని తెలిపారు. లెక్కింపు గదులు పూర్తి భద్రతలో ఉన్నాయని,సిసి కెమోరాలు అన్ని ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాదవ్, డిఎస్‌పి ప్రసన్నకుమార్, మున్సిపల్ కమిషనర్ హనమంత్‌రెడ్డి, పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటయ్య, తహసీల్దార్ కృష్ణయ్య, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియ

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ప్రజాపక్షం/యాదాద్రి :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ ప్రక్రియను సంబంధిత అధికారులు పారదర్శకంగా బాధ్యతాయుతంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించిన అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కౌంటింగ్ అనేది చాలా కీలకమైనదన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలననుసరించి ప్రాథమిక , వివరనాత్మ కౌంటింగ్ నిర్వహించాలని, రూల్ 56 ప్రకారం మొదటగా పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించాలని తెలిపారు. యాక్ట్ 212 ప్రకారం సిక్రేసి మెయింటెనెన్స్ యాక్టు చదివి , కౌంటింగ్ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి బ్యాలెట్ పేపర్ కౌంటింగ్ ఏజెంట్స్‌కు చూపించి సక్రమంగా దానికి సంబంధించిన పీజియాన్ సీల్ ట్రేలో వేయాలని ముఖ్యంగా చాలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ కౌంటింగ్ సిబ్బందికి తగు ముఖ్యమైన సూచనలు, సలహాలు జారీ చేశారు. కౌంటింగ్‌లో ప్రతి టేపతి ఒక సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకారం సక్రమంగా కౌంటింగ్ చేసి ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాల్వల పూడికలు వెంటనే ప్రారంభించాలి



ప్రజాపక్షం/మల్దకల్ : జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో కాలువల పక్కన ఉన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్కూర్ గ్రామ సహాయ కార్యదర్శి గొంగిడి వెంకటేష్ డిమాండ్ చేశారు. కాలువలలో గడ్డి జమ్ము మట్టి పేరుకుని పోవడం వల్ల నీరు ముందుకు వెళ్లలేక ఇలా కాలువల నుండి కాలువ మీద ఎక్కి పారుతున్నాయి. ఇలా పారడం వల్ల కాల్వ పక్కన ఉన్న రైతు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. ఒకపక్క నీరు కింది పొలాల రైతులకు అందకపోవడం, ఒక పక్క నీరు ఎక్కి పారడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావున ప్రభుత్వ అధికారులు వెంటనే కాలువల పూడికలు పనులను వెంటనే ప్రారంభించాలి. లేని యెడల రైతులు చాలా నష్టాల పాలవుతారని ఈ సందర్భంగా సిపిఐ సహాయ కార్యదర్శి గొంగిడి వెంకటేష్, తెలియజేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల భవిష్యత్ తరాలకు మార్గదర్శకమే మా లక్ష్యం



ప్రజాపక్షం/ధన్వాడ : ధన్వాడ మండల కేంద్రంలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతి విద్యానికేతన్ హై స్కూల్ ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆ విద్యార్థి నైతిక విలువలను గుర్తిస్తూ విజయదిశగా ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా విజయాలను సాధిస్తారని చెప్పారు. జబర్దస్త్ నవ్వుల వ్యక్తులు సూకర్లాల, అప్పారావు, వినోదిని ప్రత్యేకంగా ఆకర్షించింది వారి మాటలతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఆశ్చర్యపడి విచ్చేసిన గ్రామ ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు. విద్యార్థులు వారి నృత్యాలతో వివిధ కార్యక్రమాలు చేస్తూ అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు , గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## జడ్చర్ల ఎల్ఐసి కార్యాలయం ముందు ఉద్యోగుల ధర్నా



ప్రజాపక్షం/జడ్చర్ల : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా తమ డిమాండ్ల సాధన కోసం గురువారం జడ్చర్ల ఎల్ఐసి బ్రాంచ్ ఉద్యోగులు విధులను బహిష్కరించి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఉద్యోగుల నిరసనతో కార్యాలయంలో లావాదేవీలు పూర్తిగా నిలిచిపోయి, రోజువారి కార్యకలాపాలు పూర్తిగా స్తంభించాయి. ఈ సందర్భంగా ధర్నాకు నేతృత్వం వహించిన ఏఐఐఈఏ నాయకుడు సాయిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉద్యోగుల హక్కులను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సమ్మె కారణంగా కార్యాలయంలో ఎలాంటి లావాదేవీలు జరగకపోవడంతో పాలసీదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహ్మద్ రజాక్, మహ్మద్ సాబేర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## చారకొండలో విజయవంతమైన సమ్మె



ప్రజాపక్షం/కల్వకుర్తి : కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఏఐటియుసి మండలకార్యదర్శి మొగిల్లయ్య అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలోభాగంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సమ్మెకు సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు, ఏసోరాపు అశోక్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 44కార్మిక చట్టాలను రద్దుచేసి ఆస్థానంలో ప్రవేశ పెట్టిన నాలుగుకోడ్లు అమల్లోకి వస్తే కార్మికులు తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు పెంచాలని డిమాండ్‌చేశారు. వివిబిజిరామ్‌జీ నూతన జాతీయవిత్తన చట్టాన్ని విద్యుత్‌సవరణ బిల్లు 2025ని రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు మద్దినారాయణరెడ్డి, బాలయ్యగౌడ్, శంకరయ్య, కార్మికులు కీసర వెంకటయ్య, శంకరయ్య, సుందరయ్య, వెంకటయ్య, మొగులాన్, వీరేష్, రామస్వామి, గోరేటి రాములు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులు కాలరాస్తున్న బిజెపి విధానాలపై ఉద్యమించాలి

ప్రజాపక్షం/వీపనగండ్ల : వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బస్టాండ్ నుంచి చౌరస్తా వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ బాలగౌడ్ తదితరులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, విద్యుత్ చట్ట సవరణలు నిలిపివేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండు చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. వివిధ కార్మిక, మహిళా సంఘాల నాయకులు కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలగౌడ్, గొప్పలు దీన్నే గ్రామ సర్పంచు మహిళా సంఘం జిల్లా కోశాధికారి కవిత, ఉపాధ్యక్షురాలు రేణుక, మండల నాయకులు ఆశన్న, బాలకృష్ణ చారీ, రంగస్వామి, రాముడు, రైతు సంఘం నాయకులు ఖాజా హుస్సేన్, ఈశ్వర్, రవి ప్రసాద్, నవీన్, అంగన్వాడీ, యూనియన్ అధ్యక్షురాలు సుగుణభాయ్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుజాత, హాస్పిటల్స్ సిబ్బంది నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.




# రూ.50కోట్లతో ఆక్వాకల్చర్ సెంటర్

### అచ్చంపేట మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి వాకిటి



ప్రజాపక్షం/అచ్చంపేట : అచ్చంపేట ప్రాంతంలో రూ.50కోట్ల నిధులతో ఆక్వాకల్చర్ సెంటర్ నిర్మాణం చేయనున్నట్లు రాష్ట్రమత్స్య, క్రీడలు,యువజనశాఖమంత్రి వాకిటిశ్రీహరి అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అచ్చంపేట మండలం చందాపూర్ గ్రామంవద్ద ఉన్న జిల్లా చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం వద్ద ముదిరాజ్‌లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 75 సంవత్సరాలలో ముదిరాజ్‌ల సంఖ్య ఎక్కువగా ఉన్న ఎవరూ పట్టించుకోలేదని , ప్రస్తుత ప్రభుత్వం బాధ్యతతో ముదిరాజ్‌లకు పెద్దపీట వేశారన్నారు. ఇంతవరకు ముదిరాజ్‌లకు మంత్రిపదవి ఎవరూ ఇవ్వలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చారని గుర్తు చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో వంద ఎకరాల స్థలంలో ఆక్వాకల్చర్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నూతన టెక్నాలజీతో ఈ ఉత్పత్తి కేంద్రాన్ని అన్ని హంగులతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో వైఎస్సార్ పార్కుకు రూ.2కోట్లు , మినీ ఎన్‌టిఆర్ స్టేడియానికి , అచ్చంపేట పాల ఉత్పత్తికేంద్రానికి , మరో చిల్లింగ్ యంత్రాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి రానున్న బడ్జెట్‌లో రూ.2నుంచి 3వేలకోట్లు పెట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని చెరువులు, కుంటలలో చేపపిల్లలను వదిలేందుకు 88వేల కోట్ల చేపపిల్లలను ఇతరప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నామని వాటికి స్వస్తిపలికి ప్రభుత్వం రాష్ట్రంలోనే పెంపుడు విధానం ఏర్పాటుచేసిందని తెలిపారు. ఈసంవత్సరం మనరాష్ట్రంలో 88వేల కోట్ల చేపపిల్లలను పెంచనున్నట్లు తెలిపారు.

### పెండింగ్ ప్రాజెక్టుల్లో మత్స్యశాఖకు ప్రాధాన్యత కల్పించాలి : ఎమ్మెల్యే వంశీకృష్ణ

పెండింగ్ ప్రాజెక్టుల్లో మత్స్యశాఖకు ప్రాధాన్యత కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. ప్రస్తుతం తమ నియోజకవర్గానికి ప్రభుత్వం ఇస్తున్న నిధులకు ధన్యవాదాలు తెలిపారు. 12 ఏళ్లనుండి అభివృద్ధి జరగని అచ్చంపేట కుంటుపడిందని అందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా అచ్చంపేటను అభివృద్ధిచేసేందుకు దృష్టిసారించారని తెలిపారు. చంద్రసాగర్ చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించినతర్వాత మత్స్యశాఖ సొసైటికి ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా ముదిరాజ్‌లకు ఆర్థికవెసులుబాటు ఉండేవిధంగా మంత్రి ప్రత్యేక దృష్టిసారించలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఆర్‌డిఓ యాదగిరి, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు ఆంజనేయులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మున్సిపల్‌చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, చేపలసహకార సంఘం డైరెక్టర్ నర్సింహ్మా, నరేష్, శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు కాశన్నయాదవ్, నిరంజన్‌ముదిరాజ్, మాజీ ఎంపిపి పర్వతాలు, పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : ఎస్‌పి వినీత్




ప్రజాపక్షం/నారాయణపేట్ : స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 జిఆర్‌పిసి) అమల్లో ఉంది ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు నారాయణపేట జిల్లా ఎస్‌పి డాక్టర్ వినీత్ గురువారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి తెలిపారు. నారాయణపేట్, మక్తల్, కోస్గి మద్దూర్ మున్సిపాలిటీల కౌన్సిలర్లు ఓట్ల లెక్కింపు సందర్భంగా నాలుగు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం నిర్వహించనున్న ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకుని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 550 మంది పోలీసులతో నాల్గు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని నిరసన

ప్రజాపక్షం/ అమరచింత : కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను కార్మిక వర్గానికి మరణశాసనం లాంటిదని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం అమరచింతలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా అమరచింత మండల కేంద్రంలో ఎఐటియుసి, టియుసిఐ, సిఐటియు, ఐఎన్‌టియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు సి.రాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ఎస్. రమేష్, ఎఐటియుసి జిల్లా నాయకులు ఏ.భాస్కర్, ఐఎన్‌టియుసి జిల్లా నాయకులు ఎస్. ప్రభుదాసు, ఎఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు కే. రాజన్నలు మాట్లాడుతూ గ్రామాలలో పనిచేస్తున్న గ్రామ పంచాయితీ, అంగన్వాడీ, ఆశ వర్కర్స్ కు కనీస వేతన చట్టం అమలు చేయాలని వారికి రూ.26 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ ఇన్సూరెన్సు వర్తింపచేయాలనీ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు వర్కర్స్ కార్మికులను రెగ్యులేషన్ చేయాలని ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని, కార్మికులకు భద్రత సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావాలని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు మాస్లామని, భక్తరాజు, రాంచందర్, కురుమన్న, మొగిలి, నాగన్న, సిఐటియు నాయకులు హరికృష్ణ, శ్రీను, హేమలత, ఈశ్వరమ్మ, పావని, ఏఐటీయూసీ నాయకులు రవీందర్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్లకు కాదు.. కార్మికులకు న్యాయం చేయండి

### ఆవాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి జబ్బార్




ప్రజాపక్షం/పానుగల్ : పానుగల్ మండల కేంద్రంలో గురువారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు మండల కన్వీనర్ సూర్యవంశం రాము అధ్యక్షతన సమ్మె సమావేశం నిర్వహించారు. అనంతరం బస్టాండ్ చౌరస్తా దగ్గరికి ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆవాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి జబ్బార్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్య నాయక్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్, సిఐటియు సీనియర్ నాయకులు జి.వెంకటయ్యను పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సుదీర్ఘకాలంగా కార్మికులు ఆందోళన చేస్తున్నారు. అయిన పెట్టుబడిదారుల ప్రయోజనాలకు కార్పొరేట్ శక్తుల లాభాలు చేకూర్చడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకోవచ్చింది. దేశానికి స్వాతంత్ర్యం రాకముందే బ్రిటిష్ వారితో కొట్లాడి సాధించుకున్న చట్టాలపై బిజెపి ప్రభుత్వం దాడి చేస్తుంది. చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేందుకు ఈ లేబర్ కోడ్‌లు తీసుకువచ్చిందన్నారు. భూములను లాక్కోవడానికి రైతులు పోరాటం వల్ల ప్రభుత్వం వెనక్కి తీసుకోచ్చినప్పటికి ఇతర రూపాలలో రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుంది. విత్తన చట్టం 2025 ముసాయిదా విద్యుత్తు సవరణ బిల్లు వివిజి రాంజీ చట్టం ఇతర చట్టాలలో ముందుకు తెచ్చింది. ఇప్పటికీ వ్యవసాయరంగం సంక్షభంలోనే ఉందన్నారు. ప్రభుత్వం రైతాంగానికి మాత్రం రుణమాఫీ చేయడానికి చేతులు రావడం లేదు అందుకే ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. కార్మికులు, రైతులు, ఉపాధి కూలీల, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం వాళ్లకి అండగా ఉండి బిజెపి వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేమద్దుల సర్పంచు నిరంజన్, రైతు సంఘం నాయకులు భాస్కర్, మల్లేష్, నాయకులు భీమయ్య, కిన్నే వెంకటయ్య, అంగన్‌వాడి యూనియన్ నాయకులు శారద, రాధ, మాధవి, వరలక్ష్మి , పద్మ, సరిత, ఆశావర్కర్స్ యూనియన్ నాయకురాలు, మహేశ్వరి తదితరులుపాల్గొన్నారు.


## కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు



ప్రజాపక్షం/వనపర్తి : మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి తెలిపారు. వనపర్తి జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు వనపర్తి, అమరచింత, ఆత్మకూరు, కొత్తకోట, పెబ్బేర్ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా ఎన్నికల అథారిటీ అధికారి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ లెక్కింపు ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం 8 గంటలకు ప్రారంభమయి మధ్యాహ్నం వరకు అన్ని ఫలితాలు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించి కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఆర్‌డిఒ సుబ్రహ్మణ్యం, డిఎస్‌పి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తాహాసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది, కలెక్టర్ వెంట అన్నారు.

## నిబంధనలకు లోబడే ఓట్ల లెక్కింపు

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ : జిల్లాలో నిర్వహించనున్న రెండోసాధారణ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా , పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్‌సంతోష్ తెలిపారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటిల్లో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాల్లో అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఉయ్యాలవాడ నైస్‌పాఠశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్‌కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించారు. ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని, వార్డువారిగా ఓట్ల లెక్కింపు క్రమబద్ధంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు రోజున ఉదయం 6గంటలకల్లా సిబ్బంది తమ తమ కౌంటింగ్ కేంద్రాలకు హాజరుకావాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం, మూడెంచల భద్రతకల్పించడం, స్ట్రాంగ్‌రూమ్‌లవద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



## కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలించిన అదనపు కలెక్టర్

ప్రజాపక్షం/ మక్తల్ : మక్తల్ పట్టణంలోని మిని ఇండోర్ స్టేడియంలోని ఎన్నికల కౌంటింగ్ భవనంలో చేసిన ఏర్పాట్లను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. మిని ఇండోర్ భవనంలో శుక్రవారం జరిగే కౌంటింగ్ కోసం భారీ ఏర్పాట్లు చేయడంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలక్షన్ ఇంచార్జి రాజేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్, ఇంజనీర్ నాగ శివ అధికార్లకు కౌంటింగ్ ఏర్పాట్లకు తగిన సూచనలు ఇచ్చారు. మున్సిపాలిటీలో 16 వా ర్డులకు 15 వార్డుల్లో పోలింగ్ జరిగింది. ఎన్నికల నియామావళి ప్రకారం శుక్రవారం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభమై మొదటిగా పోస్టల్ బ్యాలెట్స్ ని లెక్కిస్తారని తర్వాత జనరల్ ఓట్లకు కౌంటర్ జరుగుతుంది. 1 నుంచి 8 వార్డులు వన్ బై వన్ వరుసగా కౌంటింగ్ ఉంటుందని ఆ తర్వాత 9 నుంచి 16 వార్డుల్లో కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. ఒక టేబుల్‌కు ఒక ఆర్వో, సూ పర్వైజర్లు ఇద్దరు, ఒక అసిస్టెంట్ తో కౌంటింగ్ జరుగుతుందని.. ఇంచుమించుగా మధ్యాహ్నం రెండు గంటల వరకు కౌంటింగ్ పూర్తి అవుతుందని తెలిపారు. మినీ స్టేడియం గ్రౌండ్లో శుక్రవారం జరగబోయే కౌంటింగ్ కేంద్రానికి రెండు వందల మీటర్ల దూరం వరకు పోలీసుల నిషేధాజ్ఞలు ఉంటాయన్నారు.




## ఉప్పల్‌లో బ్యాంక్ కెవైసిపై అవగాహన సదస్సు



ప్రజాపక్షం/అయిజ : అయిజ మండలం ఉప్పల్ గ్రామంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో కేవైసీ అప్డేట్ మరియు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ప్రతి వినియోగదారుడు కేవైసీ పూర్తి చేయాలని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉంటూ మోసాలను నివారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు, కౌన్సిలర్లు, గ్రామస్తులు పాల్గొని బ్యాంకింగ్ భద్రతపై అవగాహన పొందారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహణ



ప్రజాపక్షం/ఉట్కూర్ : ఉట్కూర్ మండలంలోని ఎడవెల్లి గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా కేవైసీ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా చాంద్ సుల్తానా గ్రామ ప్రజలకు కేవైసి అవసరం, దాని ప్రయోజనాలు మరియు మోసాలను నివారించడంలో దాని పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఆంజనేయులు, పంచాయితీ సెక్రెటరీ జగదీష్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్‌పి సబ్ ప్లాన్ నిధులతో సీసీ డ్రైనేజీ పనులు ప్రారంభం



ప్రజాపక్షం/ కృష్ణ : కృష్ణ మండల కేంద్రంలోని 8వ వార్డులో ఎస్‌పి సబ్ ప్లాన్ కింద రూ.8 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను గురువారం సర్పంచ్ పోలాపూర్ నాగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, ఉప సర్పంచ్ రేష్మ, 8వ వార్డు సభ్యులు నౌషాద్ భాను, ఇతర వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు పారదర్శకంగా చేపట్టాలి



ప్రజాపక్షం/ మద్దూర్ : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను గురువారం రోజు సందర్శించారు. మొత్తం 8 లకు గాను ఎక గదిలో 6 మరో గదిలో రెండు టేబుళ్లు ఏర్పాటు చేయగా ఒకే గదిలో ఏర్పాటు చేయల్సి ఉండేదని కలెక్టర్ అన్నారు. అయితే కళాశాలలో అంత పెద్ద గది లెదని ,అందుకే రెండు గదుల్లో ఏర్పాటు చేసినట్లు స్పెషల్ అదికారి సుధకర్ రెడ్డి తెలిపారు.రెండు గదుల్లో ఎర్పాటు చేసిన 8 ఒక్కో టేబుల్‌కు రెండేసి రౌండ్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టేందుకు అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. పక్కనే ఉన్నా స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్ పరిశిలించారు. కౌంటిం గ్ కేంద్రాలలో ఎవ్వరికి సెల్‌ఫోన్ అనుమతి లేదని కేంద్రం బయటే సెల్ ఫోన్లను డిపాజిట్ చేసి కేంద్రాల్లోకి అనుమతించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పోలీసులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు దూర ప్రాంతం నుంచి వచ్చేవారు ఎవరైనా ఉంటే స్థానికంగానే బస ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహెష్ గౌడ్ , మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ , అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## పకడ్బందీగా కౌంటింగ్ ప్రక్రియ



ప్రజాపక్షం/ గద్వాల రూరల్ : బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గద్వాల మున్సిపాలిటీకి సంబంధించిన కౌంటింగ్ కేంద్రంగా గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఎంపిక చేయడంతో అక్కడ గురువారం కౌంటింగ్ సూపర్వైజర్స్, అసిస్టెంట్లకు లెక్కింపు ప్రక్రియ పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ నెల 13న లెక్కింపు సందర్భంగా సిబ్బంది ఉదయం 6 గంటలకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకొని రిపోర్టు చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూము తెరిచాక బ్యాలెట్ బాక్స్‌లను కౌంటింగ్ హాల్స్‌లోకి తీసుకెళ్లి ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభించాలన్నారు. గ్రామపంచాయితీ ఎన్నికల్లో కౌంటింగ్ చేసిన అనుభవం ఉన్న సిబ్బందినే ప్రస్తుతం తీసుకున్నందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఎవరైనా అభ్యర్థులు రీకౌంటింగ్ కోరితే నిబంధనలను అనుసరించి రిటర్నింగ్ అధికారులు తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సీసీ కెమెరాల నిఘాలో జరుగుతుందని ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా జాగ్రత్తగా లెక్కింపు చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ కౌంటింగ్ హాల్స్‌లో ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, శిక్షకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం
Telugu National Daily
మహబూబ్‌నగర్
శుక్రవారం
13-02-2026
www.prajapaksham.in

“కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కార్మిక, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను నిరసిస్తూ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఎఐటియుసితో సహా జాతీయ కార్మిక సంఘాలు పాల్గొని నిరసన వ్యక్తం చేశాయి. కేంద్ర , రాష్ట్ర ఉద్యోగుల ఫెడరేషన్లు, అసోసియేషన్లు, రైతు సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించారు.”



## కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాల్సిందే

# నినదించిన కార్మిక లోకం


నల్లగొండ...


ఖమ్మం...


శ్రీరాంపూర్..


నిర్మల్...


సూర్యాపేట..కోదాడ..


నిజామాబాద్...


రంగారెడ్డి...


యాదాద్రి భువనగిరి...

**ప్రజాపక్షం/ఖమ్మం :** నాలుగు లేబర్ కోడ్‌లతో పాటు విద్యుత్, విత్తన సవరణ బిల్లులు, విబిజీ రాంజీ చట్టాలను రద్దు చేయాలని కార్మిక వర్గం నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. సమ్మెలో భాగంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తుల చేతిలో మోడీ బందీ అయ్యారని ఆరోపించారు. ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు యూసుఫ్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను మోదీ ప్రభుత్వం హరిస్తుందన్నా ఆరోపించారు. కార్యక్రమంలో ఎఐకెఎస్ నాయకులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, ఎఐటియుసి నాయకులు శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ :** కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, బికెఎంయు రాష్ట్ర అధ్యక్షుడు వెంకట రాములు డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు మహా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ భాష్మియా, ఎఐటియూసి నాయకులు దండు లక్ష్మణ్, ఎండి యాకూబ్, సతీష్, జన్ను ప్రకాష్, ఇనుముల శ్రీనివాస్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్, తెలంగాణ జర్నలిస్టుల వర్కింగ్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి దయాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

**భూపాలపల్లి :** నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్, వర్క్ షాప్, ఏరియా హాస్పిటల్ అన్ని విభాగాల్లో సమ్మె నిర్వహించారు. సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో నాయలు మోటపలుకుల రమేష్, జి.సుధాకర్‌రెడ్డి, ఆసిఫ్ పాషా, జి.శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు, కార్మిక చట్టాలను రద్దు చేయాలని తొర్రూరు డివిజన్ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించిన బస్టాండ్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ తీరుపై నినాదాలు చేస్తూ రాస్తారోకో చేపట్టారు. సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షుడు ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, మండల రైతు సంఘం నాయకులు కోటగిరి యాకాంతం, యువజన నాయకులు కోటగిరి కృష్ణ, తండా సురేశ్, బంగారి శ్రీను, వాసు, గద్దెల వెంకటయ్య, మహమ్మద్ షరీఫ్, పుల్లయ్య, లింగాచారి, శ్రీను, వేణు, బంగారు శ్రీనివాస్, శ్రీరామ్ పుల్లయ్య, గద్దల వెంకటయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ :** సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలోని గీతా భవన్ చౌరస్తా నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు నిరసన ప్రదర్శన అనంతరం పిఎఫ్ ఆఫీస్ రోడ్డులో సభ జరిగింది. ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన సభలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సమ్మయ్య, వివిధ యూనియన్ల నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసా కార్మిక సంఘం నాయకులు బి.అశోక్, రైతు సంఘం నాయకులు పొన్నగంటి కేదారి, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ కార్యదర్శి కాళిదాసు నాయకులు కొమురయ్య, రైల్వే అమాలి యూనియన్ కాసెట్టి లక్ష్మయ్య, దాసరి ప్రభాకర్, సివిల్ సప్లై అమాలి యూనియన్ రాజేందర్, సంపత్ యాదవ్,ఉల్లిగడ్డ అమాలి యూనియన్ రాజు పాల్గొన్నారు.

**జగిత్యాల :** కేంద్రం ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ముఖ్రం తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డిపేట :** కేంద్ర కార్మిక సంఘాల పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మెకు సిపిఐ మద్దతు ఇస్తుందని రాష్ట్ర నాయకులు గుంటి వేణు, రాజన్న సిరిసిల్ల జిల్లా మిడ్ డే మీల్స్ జిల్లా కార్యదర్శి మీసం లక్ష్మణ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ ఎంఇఒ కార్యాలయాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. చీకట్ల సత్తెవ్వ, నాగేశ్వరి, రాజేశ్వరి, కొమరవ్వ, లత, వెంకటేష్, మహేష్, రాజు, లావణ్య, భాగ్య,మంజుల, లక్ష్మి పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్ :** సార్వత్రిక సమ్మెలో భాగంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సమ్మెలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు డి.సుధాకర్, పిడుగు శంకర్, చల్లూరి నగేష్‌తో పాటు పెద్ద ఎత్తున వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**శ్రీరాంపూర్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులపై కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో నిరసనలు, ధర్నాలు నిర్వహించారు. అనంతరం శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద మహాధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, ఎస్కె బాజీ సైదా తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరిరూరల్ :** కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో భాగంగా భువనగిరిలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, సామల శోభన్ బాబు, సామల భాస్కర్, పిన్నం జగన్, గౌరవంతల శ్రీనివాస్, ఎర్ర బాబు, రవి, కుమార స్వామి, అరుణ్, జహంగీర్, మైసయ్య, కరీం, నాయక్, కరుణాకర్, వెంకటేష్, మల్లేశం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ:** కార్మికుల సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె సందర్భంగా బస్టాండ్ సెంటర్ నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముల్కలపల్లి రాములు, ఎఐఫ్‌టియు జిల్లా నాయకులు ఉదయగిరి మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘాల జిల్లా నాయకులు దొడ్డా వెంకటయ్య, వెంకటేశ్వరరావు, ఎస్‌కె లతీఫ్, మిట్టగణపుల ముత్యాలు, రవి, పోతురాజు సత్యనారాయణ, శ్రీనివాస్, ప్రసాద్, వెంకటేష్, తిరపయ్య, కొండలు, నాగయ్య, సైదాకుమార్, విద్యాచారి, సైదులు, గోప్రా నాయక్, జాని, మోసిన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ డిమాండ్ సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి యేడల వనేశ్, నాయకులు కర్నాల చంద్రం, బిక్షపతి, కనకరాజు, నర్సింలు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ :** నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎఐటియుసి, సిఐటియు, ఐఎన్‌టియుసి, బిఆర్‌టియు, ఐఎఫ్‌టియు సంయుక్త ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం నుంచి పెద్దగడియారం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం సభ చేపట్టారు. సభలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, ఐఎఫ్‌టియూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్, ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు నందం, ఎంప్లాయిస్ యూనియన్ నల్లగొండ డివిజన్ కార్యదర్శి ఎన్ఆర్.సి రాజు, మిషన్ భగీరథ జిల్లా కార్యదర్శి ఎండి జానీ పాల్గొన్నారు.

**పెద్దపల్లి :** జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్తూపం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలుతురు సదానందం తదితరులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్ :** కార్మిక సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేసి ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆశవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, సువర్ణ వరలక్ష్మి, ఐకెపివిఓఎల సంఘం జిల్లా అధ్యక్షురాలు కవిత, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు జస్వంత్, అంగన్‌వాడి యూనియన్ నాయకురాలు అలివేలమ్మ, వెంకటమ్మ, యాదమ్మ, కృష్ణవేణి, ఎఐటియుసి నాయకులు బొల్లెద్దులశ్రీనివాసులు, రాధాకృష్ణ, ఎస్‌కె ఖాజామైనుద్దీన్, గొర్లసత్యం, యాదయ్య, రాజు, శివకృష్ణ, వాడాలబాలపీరు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ :** కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర నాయకులు వివిస్ బోస్ డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను సిపిఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు కల్లూరి జయచంద్ర ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్మికులతో ర్యాలీ నిర్వహించారు.

**జనగామ :** నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జనగామ జిల్లా వ్యాప్తంగా ఎఐటియుసి, సిఐటియు, ఎల్ఐసి ఆధ్వర్యంలో ఐసిఈయు ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వయించి నిరసన తెలిపారు. ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు మోటే శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆదిసాయన్న, చొప్పరి సోమయ్య, నాయకులు చామకూర యాకూబ్, చెల్లోజు మల్లేష్, గొలకొండ నాగరాజు, గుండెలి రాజు, సొప్పరి సోమయ్య, రావుల సదానందం, బానోతు బిచ్చ, కాసాని మల్లయ్య, దయా నాగేష్, చామకూర తిరుమలేష్, సానిక బిక్షపతి, బుడిగ వీరస్వామి, తిప్పరబోయిన సిద్దులు, మెరుగు అంజనేయులు పాల్గొన్నారు.

**నిర్మల్ :** సమ్మెలో భాగంగా మున్సిపల్, సివిల్ సప్లయ్, భవన నిర్మాణ కార్మికులు భారీ నిరసన చేపట్టారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ మాట్లాడారు.

**నిజామాబాద్ అర్బన్ :** నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. ఎఐటియుసి కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లాలో ఎఐటియుసి ఆధ్వర్యంలో నిజామాబాద్, డిచ్‌పల్లి, ఇందల్వాయి, భీమ్‌గల్, బాల్కొండ, మోర్తాడ్, కోటగిరి, వర్ని, నవీపేట్, ఏర్గట్ల, సాలూరు, జక్రాన్‌పల్లి, ఆలూరు, సిరికొండ, ధర్పల్లి, మోపాల్, తదితర మండలాల్లో సమ్మె విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో టి.చక్రపాణి, అనిల్, ఫిరోజ్ అలీ, రాధాకుమార్, ఇమ్రాన్, బాజన్న, కైసర్, సాయిలత, ఉమా, వెంకటేశ్‌పాల్గొన్నారు.

**రంగారెడ్డి:** కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్‌రావు అన్నారు. సార్వత్రిక సమ్మె రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో నాయకులు జే ఆనంద్‌గౌడ్, కన్నెగారి విజయ ఆనంద్‌గౌడ్ ,కార్యాలయ కార్యదర్శి జి సత్యం, సదానందగౌడ్, సయ్యద్ కాజా, పాండు సలీం సాబీర్ హుస్సేన్ జ్యోతి వాణి పుష్ప ఊర్మిళ బుజ్జి శారద తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్..ఘట్‌కేసర్


జగిత్యాల...


జనగాం...


కరీంనగర్...


ఎల్లారెడ్డిపేట...


ఆసిఫాబాద్...


నాగర్‌కర్నూల్...


సిద్దిపేట...


పెద్దపల్లి...


భూపాలపల్లి...


మహబూబాబాద్..తొర్రూర్


వరంగల్...

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com